ప్రథమ ముద్రణము – 196[illegible]

మూల్యము: రు 2–25

నాగార్జున ప్రెస్,
నిడుబ్రోలు.

తొలినుడి

ఇది సాహిత్య చంద్రిక - ఒక చక్కని వ్యాస సంపుటి.

ఇది యొక సాహిత్య సత్య వ్రతుని కళాదర్శనము, సమగ్రభావ ప్రవచనము.

ఇందు మానవాత్మ మహానుభావతకు సంబంధించిన సాహిత్యము, సంగీతము, నాట్యము అను కళాస్వరూపముల తత్త్వానుశీలనము, కళాసౌందర్యము, నీతి, సంస్కృతి అను భావవ్యవస్థల వివేచనము, అందు కొన్నింటి యనుబంధముల గూర్చిన సమ్యగ్విచారము, అందందు భారతీయ సంప్రదాయము ఆంధ్ర సాహిత్యముల విశిష్ట ప్రసక్తియును గలవు. కేవలము భావగమ్యములు, అనుభవసామ్యములునగు నిట్టి విషయములగూర్చి వ్రాయుట అందరికిని సాధ్యమగుపనికాదు.

ఈలాటి విషయ పరిజ్ఞానము, వివేచనాచణత్వము కళా స్రష్టలకంటె గూడ కళాద్రష్టల కెక్కువ యవసరము. ఆ సామాగ్రి సమృద్ధిగా గలవారు మిత్రులు శ్రీ అంకయ్యగారు.

కర్తృనిష్ఠమైన చిత్తశుద్ధియు, భావసంయమన ప్రచోదితమైన సంస్కారము, విషయవైశద్యము, అపేలవము, సరళము, సుబోధము, సుందరమునైన రచనా పద్ధతితో సాగిన వచన శైలియు గలిగి యిందలి ఆరు రేకలును పదునారు కళలు విరిసినట్లు పరిఢవిల్లుచున్నది.

ఇది మన విద్యార్థులకొక చక్కని సంస్కారలేశ మీయగలదని విశ్వసింతును. వారికీ యుపకార మొనర్చిన అంకయ్యగారిని మనసార అభినందింతును.

వాల్తేరు
5—6—60

డాక్టరు యస్వీ. జోగారావు.
ఎం. ఏ. పి హెచ్. డి.
ఆంధ్రోపన్యాసకులు, ఆంధ్రవిశ్వవిద్యాలయము.

మలినుడి

భాషారూపమున వెల్లుబికిన, హృదయగతమగు భావ చంద్రికా సంచయమే - ఈ సాహిత్య చంద్రిక. ఇది వివరణ, విమర్శాత్మకములగు సాహిత్య రత్నాకరము.

భావవ్యక్తీకరణము పద్యమునకంటె, గద్యమున సులభసాధ్యమను విషయము సర్వజనాంగీకారమే కదా! కావున నేటి సాహిత్య జగత్తులో గద్యరూపమగు వ్యాసము ప్రధానపాత్ర వహించి, బహు ప్రశస్తి గాంచుచున్నది.

ఈ వ్యాస రచనకు మొట్ట మొదట సంకురార్పణము గావించినవాడు 'Montaigne' అను ఫ్రెంచీదేశ రచయిత. అతడు క్రీ. శ. 1571లో ఆత్మార్థమైన కొన్ని వ్యాసములను రచియించెను. వానిని Essai, అని పిలిచెను. ఆంగ్లేయులు వానినే Essays అనిరి. అప్పటి నుండియు, నీ వినూతన సాహిత్య ప్రక్రియా విశేషము, భాషాసౌభాగ్యములోను, భావసౌందర్యములోను, వస్తుసంపదయందును, రూపవిస్తృతి యందును వైవిధ్యమునుబొంది, వివిధ దేశములలో — సర్వ భాషలలో - రచయితల చేతులలో రమణీయముగా రాణించు చున్నది.

నేడు సాహిత్య లోకమున వ్యాసరచనా విన్యాసమున కున్న ప్రధాన పాత్రిని నిర్వహము, మఱొక సాహిత్య ప్రక్రియకు లేదనుట అతిశయోక్తి కానేరదు ఒక సమగ్ర విషయమును స్థాలీపులాక న్యాయముగా, స్వల్పకాలములో హృదయము నకు హత్తుకొనునట్లు, విచక్షణ, వివేచనా జ్ఞానమును - ఆనం

దానుభూతిని - ఆత్మాలోకనాశక్తిని - యుక్తి యుక్తముగా వివరించునది వ్యాస మొక్కటియేయని చెప్పనొప్పును.

మదీయ భావసమీక్షకులు, మిత్రులు, శ్రీ యస్వీ జోగారావుగారి తోలినుడితో నా సాహిత్య చంద్రిక సంపూర్ణ కళానిధి, సౌందర్యరాశియైనది. వారికి నా శతనతంబులు. సహృదయులు నా సత్సంకల్పమును సాదరముగా సమీక్షింతురుగాక!

రచయిత.

సూచిక

"సాహిత్య పత్రిక"

కళాసౌందర్యము - మహత్త్వము

దైవసంకల్పమగు సృష్టి - ఒక కళ. కావున విశ్వము కళామయము. ఈ కళలు త్రిగుణాత్మకములు: సత్య, శివ, సుందరములు. యుక్తియుక్తమగు పరిజ్ఞానమును గలిగించునది సత్యము. (The object of legal knowledge is truth) అనగా సహేతుకమైన పరిపూర్ణత్వము కలిగియుండును. నైతికబలమునుగలిగించు పరిపూర్ణత్వము శివము (Goodness) రసజ్ఞానమయమైనది సుందరము. (The object of aesthetic Knowledge is beauty) అనగా జ్ఞానేంద్రియములకు గోచరమగు పరిపూర్ణత్వమును గలిగియుండును.

సత్య, శివ, సుందరములు పరస్పర సంబంధములు. సంబంధ సామ్యములును. ఇవి పరస్పరాశ్రితములు. సూక్ష్మపరిశీలనకివి భిన్నములయినను, స్థూలపరిశీలనమున సౌందర్యమే ప్రధానముగా గన్పట్టును. ఈ త్రిగుణాత్మక స్వరూపుడే యీశ్వరుడు. సత్య, శివ, సుందరములను దర్శించుట యన నీశ్వరుని దర్శించి బ్రహ్మానందమును బొందినటులే యగును.

ఇట్టి త్రిగుణాత్మకమయమైన యీశ్వరుని సృష్టిలో మానవుని తొలుత నాకర్షించునది సౌందర్యము. సౌందర్యమయమైన యీ సృష్టిని ఒక్కింటి ఆడెను, పాడెను, చేసెను. అవేసిన లతో ప్రాక్తన మానవుఁడు పాడినపాటయే సంగీత, సాహిత్యములయినవి. ఆడినయాటయే నృత్తి, నృత్యములయినవి. చేసిన కృత్యములే శిల్ప చిత్రములయినవి. ఇవ్విధముగా ప్రాక్తనమానవునితో నారంభింపబడిన కళలే నేఁడు చతుష్షష్టి కళలని పిలువఁబడుచున్నవి. మానవుఁడు దైవసంకల్పమునకుఁ బ్రతిసంకల్పముతో సృష్టికిఁ బ్రతిసృష్టిని గావించుచున్నాఁడు. అనఁగా దైవకళలకుఁ బ్రతికళలను సృష్టించుచున్నాఁడు. సౌందర్యమే వీని లక్షణము. వీనిలోఁ గొన్ని యుపయోగకళలు (Useful arts) కొన్ని లలితకళలు (Fine arts) ఉపయోగకళలు జీవితోపయుక్తములయినను బ్రహ్మానంద తుల్యమగు నానందమీయఁజాలవు. లలితకళలు కేవలమానందము కొఱకే. ఇవి యాత్మానందమునకే గాని జీవిత సౌఖ్యమునకుఁ గాదు. సంగీతము, కవిత్వము శ్రవ్యకళలు. అనఁగా శ్రవణములే యీ కళల సౌందర్యమును నిర్ధారణ చేసి యాత్మానందమును గలిగించునవి. చిత్రలేఖనము, శిల్పము దృశ్యకళలు. వీని సౌందర్యమును నిర్ధారణము చేయునవి నేత్రములు. పాకకళలోని సౌందర్యము (రుచి) నాస్వాదించునది రసనేంద్రియము. సుగంధ, దుర్గంధములలోని సౌందర్యమును కనుగొనఁ గలుగునది ఘ్రాణేంద్రియము. మృదుత్వా మృదుత్వములను తెలిసికొనునది

త్వకమ్ము. ఇవ్విధముగా మానవుడు జ్ఞానేంద్రియముల ముఖమున కళాసౌందర్యము ననుభవించుచున్నాఁడు. జ్ఞానేంద్రియములు సక్రమముగాఁ దమ ధర్మమును నిర్వహించనపుడు కళాసౌందర్యమును గ్రహించి యాత్మానందమును బొందలేఁడు. చెవిటివాఁడు సంగీతమాధుర్యమును, గ్రుడ్డివాఁడు చిత్రసౌందర్యమును గ్రోలఁగలరా? పంచేంద్రియములుండియుఁ గళాసౌందర్యము ననుభవించలేని మానవులు కొందఱుగలరు. అట్టివారికి సహృదయత్వము లేదని చెప్పవచ్చును. సహృదయత్వమనగా 'నానావేదనోన్ముఖమైన యంతరంగము' కలిగి యుండుట.

దివ్యసౌందర్యము (Divine beauty) ప్రకృతి లేక సహజసౌందర్యము (Natural beauty కల్పిత సౌందర్యము (Artificial beauty అని సౌందర్యము త్రివిధము. ఆధ్యాత్మిక సంపన్నులు పరమాత్మను సాక్షాత్కరించఁజేసికొని తన్మయత్వముతో బ్రహ్మానందమును బొందెదరు; ఆ పరమాత్మయే దివ్యసౌందర్యము. మనకు నిత్యము గన్పట్టు చేతనాచేతన పదార్థముల సౌందర్యము సహజసౌందర్యము. [illegible] వినోదముకై, ఆత్మానందముకై మానవుఁడు సృష్టించుకొనిన కళాసౌందర్యము కల్పితసౌందర్యము. సురూపిణియై జన్మించుట సహజసౌందర్యము. కన్నులకు కాటుక, నొసట తిలకము, రెండుజడలు, జడలలోపూలు— ఇట్లు అలంకరించుకొనుట కల్పిత సౌందర్యము. కల్పిత సౌందర్యముకంటె సహజసౌందర్యము, దానికంటె దివ్య

సౌందర్య మున్నతోన్నతములు, నుత్కృష్టములును. ఈ తర
తమ భేదములను జక్కగా నవగాహనము జేసికొని సాహిత్య
ములోఁ జూపఁగలిగినది పింగళిసూరన గొప్పతనమే కన్పించు
చున్నాఁడు. సుగాత్రీ శాలీనుల కథ మనకందఱకుఁ దెలిసినదే
కదా! శాలీనునకు సహజసౌందర్యమునందెంత ప్రీతియో,
తెచ్చి పెట్టుకొనిన యందమందంత భీతియు, నెగ్గును.
అందుచే వివిధభూషణ మహిమకు వెక్కసపడి, గుణోపేత
భార్యను జేరదీయక పరాకుగానుండెను. సిద్ధుని తోటలోఁ
గలిసిరి. 'తన్మతికి సహజ సౌంపులేగాని భూషణాలింపుగావు' అని
సుగాత్రి తరువాత తెలిసికొని, వాని యిష్టప్రకారమే ప్రవ
ర్తించుచు దాంపత్యసుఖ మనుభవించినది.

ప్రతికళలోను భావసౌందర్యము (Beauty of idea)
రచనా సౌందర్యము (Beauty of expression) రూపసౌంద
ర్యము (Beauty of form) కూడ గలను. మచ్చున కీ
పద్యముఁ జూతుము.

"తమిఁ బూఁదీగెల సూనుగుయ్యెలలఁ బంతాలాడుచుం
దూగు నా
కోమలుం ద్రాయుగ నవ్వు గుబ్బెతల యంత్రములన్నెక్కి గాఁ
జాగి నుం
టి మొగంబై చనుదెంచు నీవిగనుఁగొంచు దివ్య
మునీంద్ర! నా
కమ్మనీ సెఁద్రోలుమోఁదఁ గయ్యమునకుం గాల్గాఁచులా
గొప్పనున్

దీనిలోని భావసౌందర్య మత్యద్భుతము. తమతమ పనులమీఁదఁ బ్రవేశించినట్టి నారద మణికంధరులు, రంభా నలకూబరులు, కలభాషిణి మొదలయిన వీరందఱు నీ పద్య భావముతో సంబంధము కలిగిన ముఖ్యపాత్రలే. కళాపూర్ణోదయ కథయంతయు నీ పద్యముపై నాధారపడియున్నది. అసలీ పద్యమును మణికంధరునిచే చెప్పించుట యొక్క విశేషము. నారదునితోఁ జెప్పుట, యంతకంటె గొప్ప విశేషము నారదుఁడు విని 'భళిరా! సత్కవివాదు' వని మణికంధరునిఁ బ్రశంసించుట అన్నిటికంటె గొప్ప విశేషము.

కోమరుంబ్రాయపు గబ్బిగుబ్బెతలను (ముఖ్యముగా కలభాషిణిని) జూచి 'నాక మృగీనేత్రలమీఁదఁ గయ్యమునకుం గాల్ద్రవ్వుచులా గొప్పెడున్' అని చెప్పుటచే మణికంధరుని భావము వేరు. (ఆమె పొందును గోరుట) దానిని గ్రహించి 'భళిరా! సత్కవివాదు'వని మణికంధరుని ప్రశంసించుటలో నారదుని భావము వేరు. (ముందు కథకవసరము గావున ప్రోత్సాహపరచుట) అంఘ్రుల్బెక్కఁగాఁ జాఁగిమింటి మొగంబై చనుదెంచు నీవి కనుగొని 'వారల లోలాచల నొచ్చలచ్చరణముల్ త్రైవిష్టపస్త్రీల యూదలదన్నం జనునన్నుమించె'నని కలభాషిణిని బ్రశంసించుటలో దివ్యమునీంద్రుని భావము వేరు. సౌందర్యగర్వముచే విఱ్ఱవీగు రంభను దవ్వునఁజూచి రంభా గర్వభంగమునకే యీ ప్రశంస. ఆ మాటలను విని కనలి మనస్సుకింత చేసికొనిన రంభ భావము వేరు. ఈ విధముగా నీ పద్య మనేక భావములతో ననేక పాత్రలతోఁగూడి

కథాప్రారంభమునకు, విస్తృతికి బీజప్రాయమయినది. ఇన్ని భావముల నొక్క పద్యములో నిముడ్చుట గొప్ప విశేషము. అదియే భావసౌందర్యము.

రచనాసౌందర్యము:- కొమరుం బ్రాయపు గబ్బిగుబ్బెత లాసక్తితో బూఁడీఁగెల యూయెలుయ్యెలలలో పంతాలాడుచూగిసక్కు చెవుల కింపుగూర్చు సరళము, లలితమైన పదజాలముతో, రసవత్తర భావార్థములను గూర్చు శబ్దములతో రచన సాగినది. పూఁడీఁగెల యూయెలుయ్యెలలు- పంతాలాడుట - కొమరుంబ్రాయము - గబ్బిగుబ్బెతలు - మింటిమొగంబు - శీవి - దివ్యమహాసింధుండు- మృగీనేత్రలు కయ్యమునకుఁ గాల్దాచుట - ఈ పదములెంత సరళముగా సరసముగానున్నవో చూడుండు. అసలీ పద్యములో నొక్క వ్యర్థపదముకూడఁ గనిపించదు. వ్యర్థరహితమైన భావముతో, రచనతో, రూపమును జిత్రించినపుడే సంపూర్ణసౌందర్యము బొడగట్టును.

ఇదే భావమును మిచెలాంజిలో (Michelangelo) అను పాశ్చాత్యకవి ("Beauty is the purgation of superfluities") అను సూక్తిలో వెలువరించినాడు. నిష్ప్రయోజనము నిరర్థకములయిన రచనతో నిండియుండిన సౌందర్యము శూన్యము. తగినంతయే కాటుక దిద్దిన కన్నుల కందము గాని, యున్నదికదాయని కంటినిండ పులిమిన అంద విహీనమేకదా! కళాకారు డనుచితభావాలతో, నిరర్థకమైన రచన సాగించిన కురూపమేగాని సురూపముకాదు.

రూపసౌందర్యము:- ఒకయుద్యానవనము. అందులోఁ బూఁదీగెల తూగుటుయ్యాలలు - ఆ యుయ్యాలలో నంద నైన కన్యలు (గబ్బిగుబ్బెతలు) పోటీలతో - ఎంతో యెత్తున తూగుచున్నట్లు మన నేత్రములకు స్పష్టముగా గన్పించు చున్నారు. సహృదయుఁడయిన పరిశీలకుఁడీ త్రివిధ సౌందర్య ములను సమగ్రముగా సానుభూతితో నవగాహనము చేసి కొనినపుడే హృదయము స్పందించి, యాత్మానందమును బొందఁగలుగు చున్నాఁడు.

ఆత్మాశ్రయ, పరాశ్రయముల సంధానము సౌంద ర్యము. మనోగతములయిన కళాకారుని భావములే కళలోఁ గన్పట్టునవి. కళలోని భావసౌందర్యమును దెలిసికొనుటయన తత్కళాకారుని ఉత్కృష్టభావములను దెలిసికొనుటయే యగును. కళాకారుడు తన హృదయ జనితమైన యుత్కృష్ట భావ సంచయముచేఁ బరసాధన సంపత్తుల (కలము,కుంచె,ఉలి మొదలగు) సహాయముతో రచనసాగించి రూపమునుదిద్దును. కళాపరిశీలకుఁడు రూపమును జూచి, రచన నధిగమించి, కళా కారుని భావముల నందుకొనగల్గును. అప్పుడే యాత్మా నందము.

సౌందర్యము మరెక్కడనో లేదు. పరిశీలకుని ఆత్మ యందే యున్నది. (Beauty exists not in the world but in the beautiful soul) ఈ భావము ఫిచెటే (Fichete,) చెప్పినది. ఆత్మసౌందర్యముగల వ్యక్తికిఁ బ్రతివస్తువు సుంద రముగనే కన్పట్టును. దీనినే వర్డ్సువర్తుకూడ నిట్లు తేటపరచి

నాఁడు. The beauty that never was on sea or land, meaning that it was supplied by the observer: నిజముగా సముద్రములో నందము లేదు. లేకపోయినను పరిశీలకుని సుందరాత్మ కది సుందరముగా గన్పట్టుచున్నది. ఒకే వస్తువు కొందఱికి సుందరముగ గోచరించి, యానందమును, మఱికొందరికి నసంతృప్తిని గలిగించుచుండుఁ గలదు. ఆత్మసౌందర్యములేని వ్యక్తికి, జ్ఞానేంద్రియములు సరిగా పనిచేయని వ్యక్తులకు నసంతృప్తిని గలిగించవచ్చును. ఒక్కొక్కప్పుడు పరిశీలకులు లాక్షణికులు గీచిన వలయము లోపలనే తమ దృష్టినిఁ బ్రసరింపఁజేయుటచేఁ గళాకారుని భావ సౌందర్యమును సమగ్రముగాఁ గాంచలేక పోవచ్చును. ఆత్మసౌందర్యముగల పరిశీలకులకు లాక్షణికుల సహాయమనవసరము.

Beauty attracts people as the sun attracts the planet - Adam Muller. సూర్యుఁడితర గ్రహముల నాకర్షించునట్లు సౌందర్యము మానవాళి నాకర్షించును. స్త్రీ పురుషులు భూషణాదులతో నలంకరించుకొనుట, యన్యోన్యమాకర్షించుకొనుట కొఱకేగదా! ఇట్టి సౌందర్యదిదృక్ష, పశుపక్ష్యాదులలోను గన్పట్టును. నాగస్వరమును విని నాగులు తన్మయత్వముతో నాడుట, ఆ స్వర సౌందర్యమును గాంచియే గిజిగాడు చక్కగా గూడు నల్లుకొనుట సౌందర్య దిదృక్షచేతనే గదా!

• మానవ కల్పితమైన కళలోఁ గన్పట్టు సౌందర్యమును మానవుఁడు క్రొత్తగా సృష్టించుచున్నాఁడా! లేదు. ఆ సౌందర్యము సహజ సౌందర్యమున కనుకరణమే. (Art consists in imitating the beauty of nature-Batteux) కళాసౌందర్యము స్వల్పకాలములో ననంత జ్ఞానము నమితానందము నీయఁజాలును. ఒక చిత్రమునుగాని శిల్పమునుగాని గాంచినపుడా కొద్ది కాలములో నెంతజ్ఞానము, నెన్నియూహాలు కలుగుట లేదు.

సౌందర్యముయొక్క విలువ పరిశీలకుని యాసక్తి, ఆత్మ సౌందర్యముల మీఁద నాధారపడి యున్నది. కొందఱికిఁ గురూపిగా గనుపించిన వ్యక్తికోసమే మఱికొందఱు ఆత్మార్పణము చేసిన ఘట్టములను మన మెన్నింటిని జూచుటలేదు. కోకిల గానము కాకికి రుచించునా? కాకిపిల్ల కాకికి వెగటా? లోకమున సౌందర్యములేనిది మానవుఁడొక్క నిమిషముకూడ జీవింపజాలఁడు. జీవితమునకు సంతృప్తి, యాత్మానందము నిచ్చు సౌందర్యము లేనిది మానవుఁ డెంతకాలము జీవింప గలఁడు? పశుపక్ష్యాదులు నంతే సౌందర్యమనఁగా నిచ్చట కేవలము దృశ్య సౌందర్యము కాదు. సర్వేంద్రియములకు సంబంధించు సర్వకళా సౌందర్యము.

కళాకారుని, పరిశీలకుని ఆత్మ లన్యోన్యము సంభాషించు కొనునట్లు చేయుటయే సౌందర్యముయొక్క యుద్దేశము. కళాకారుఁ డేస్థితిలో నున్నాఁడో, పరిశీలకుని కూడ నాస్థితికి దెచ్చునది నిజమైన కళాసౌందర్యము. తన ఏదుప్

లతో ప్రేక్షకుల నేడ్పించుట, నవ్వులతో నవ్వించుట, సంతో షముతో సంతోషపఱచుట, నటకుని యుద్దేశ్యము. అదియే సరియైన కళా సౌందర్యము. నటుడు చేయుచున్నపుడు ప్రేక్షకులు నవ్వుట, నవ్వినపుడు ఏడ్చుట, కళాసౌందర్యమునకు నిదర్శ నము కాదు. ఏయే భావములను, ననుభూతులను కళాకారుఁడు పొందునో, ఆయా భావముల ననుభూతులనుఁ బ్రేక్షకుఁడు పొందవలెను.

ప్రకృతిలోని రహస్యములను వెలికి దెచ్చి చూపునది సౌందర్యము (The beautiful is a manifestation of secret laws of nature-Emerson) ఆ సౌందర్య ము నాధారముగాఁగొని మానవుఁడు ప్రపంచమును బరిశీలించి యాత్మానందమును బొందుటయే కాక దైవసంకల్పమునకు భాష్యకారుఁడగు చున్నాఁడు. మానవ జీవితోద్దేశ్యము పర మాత్మను దర్శించి బ్రహ్మానందమును బొందుటయేగదా! అట్టిది కళాసౌందర్యముచే సాధ్యము. బౌద్ధయుగమున జనిం చిన కుడ్యగత శిల్పములు. చిత్రములు పరమాత్మను సాక్షా త్కరింపఁజేసి కొనుటకు సృష్టించినవేగదా!

ఎమర్సన్ ఉద్దేశములో సౌందర్యమనేక విధములు: నడవడిలో-నాజూకులో-మాటలో - పాటలో - ఆలోచనలో- ఆత్మలో-నీటిలో, నియమములలో-ఇట్లు కనుపించుచుండు ప్రతి విషయములో సౌందర్యమున్నది. (కళలో సౌసాదృశ్యములేని సౌందర్యము ఎరలేని గాలము వంటిది. (Beauty without grace is the book with out the bait-Emerson)

ఎఱ లేనిగాలము మత్స్యములను నాకర్షించునా? లేదు. సరసత్వము లేని సౌందర్యమునునంతే. విభావానుభావ సాత్త్విక వ్యభిచారీభావ సంయోగ ఫలితముగా పర్యవసించు రసస్వరూపము, ఒక సుందర కళాఖండమును గాంచిన వెంటనే వెల్లుబికి ప్రవహించెనేని అదిసంపూర్ణ సౌందర్యరాశియని చెప్పవలెను.

సౌందర్యమునకు విలువదెచ్చునది కేవలము బాహ్య సౌందర్యమే కాదు. దానియంతః సౌందర్యమునుగూడ. చిత్రములో నణగి మూలగియున్న భావసౌందర్యమునుగూడ గణింపవలెను. సంగీతము శ్రావ్యముగ నున్నదనుటే కాదు. ఆ సంగీతములోని భావసౌందర్యమునుగూడ గుర్తింపవలెను. ప్రపంచప్రసిద్ధిగాంచిన వక్తలు Burke, be Bouello- వీరిలో సౌందర్యము మచ్చునకైన కన్పట్టదు. ఒకరిది ఎద్దుమొగము మరొకరిది గ్రద్దమొగము. అందుచే వీరిని సౌందర్యహీనులనెదమా? లేదు వీరిలో గనిపించునట్టి మేధాశక్తిని, అతి సూక్ష్మగ్రాహణా శక్తిని సంభాషణా చాతుర్యమునుగూడ విలువకట్టవలయును. వీరెంత వికారముగా నున్నను, వీరిని జూచిన, నిలువవలెనని స్త్రీ పురుషులెందరోయుండక యుండ వచ్చును. "with the physiognomy of on ox, he had the perspicacity of an eagle" చూచితిరా ఈ సూక్తి (Cardinal de-Rets) కార్డినల్ డిరెట్సు అను నతడు ప్రసిద్ధిగాంచిన (De-Bouillon) డిబూల్లన్‌ను గురించి చెప్పినది. కొందఱు బాహ్యసౌందర్యమునకే ముగ్ధులయ్యెదరు. మఱి

కొందఱు కురూపులయినను ఆ కురూపుల లోని అంతఃసౌంద ర్యమునే ప్రేమించి తనివి చెందక వారికి దాసానుదాసులు కూడ నయ్యెదరు.

జీవితములోఁ గొంగ్రొత్త భావముల రేకెత్తించుట కళాకారుని యుద్దేశము, అదియే నిజమైన కళ. అదియే జీవి తాని కొక సౌందర్యము. ఆ సౌందర్యమే నూతనోత్సాహము గలిగించునది. ఆడిన ఆటను, పాడిన పాటను, గీచిన గీతను మఱల ననుకరించుట జీవితాభి వృద్ధికి నిరోధకము. అది పురో గమించని శకటము వంటిది. నవ నవోన్మేషమై, శతధా పురో గమించు కళాసౌందర్యము జీవితమున కొక జ్యోతివంటిది. అదియే జ్ఞానమయము. అది లేనినాడంధకారమయ ప్రపంచమే.

(జీవనోపాధికై సృష్టించు కళలలో సౌందర్యము మృగ్యము. భర్తచే హృదయ పూర్వకముగా ప్రేమింపఁ బడు లలనామణికి, అలంకరణములతో నేమి పని? అట్టి లలనామణి వంటిదే నిజమైనకళ. ఆ కళలోనే సంపూర్ణ సౌందర్య ముట్టిపడుచుండును. కృత్రిమ కళాసౌందర్యము వేశ్య వంటిది. (Real art, like that wife of an affectionate husband, needs no ornaments. But Counterfeit art, like a Prostitute, must always be decked out. Leo Tolstoy) దంపతుల యనురాగాహ్లాదములకు బరి

ణామము సుపుత్రప్రాప్తి యైనట్లు, కళాకారుని భావావేశము నకు ఫలితము కళాసౌందర్యము. వేశ్యకు ఫలితము ధనమే.

కావున మానవుఁడు నిజమైన కళను సృష్టించి నిజమైన సౌందర్యము నారాధించుట యన వాని పురోగమనమునే సూచించును. వాని జీవితము వినూత్నజ్యోతులతో విరాజిల్లును. జ్ఞానము ప్రసన్నమగును. అప్పుడే మానవాభ్యుదయము - దేశసౌభాగ్యము.

"కవిత్వము - సంగీతము"

కవిత్వ సంగీతములు లలిత కళలలో నుత్కృష్టమైనవి. ఈ రెండిటి ప్రయోజనమాత్మానందము, ఆత్మానందము హృదయార్ద్రితఁ జెందినపుడే కలుగును.

ప్రాక్తన మానవుఁడు తాననుభవించిన సుఖదుఃఖముల నభివ్యక్తీకరించుట కెపుడభిలషించునో, ఎపుడు వ్యక్త పరచునో, అపుడే కవిత్వముత్పన్నమైనది.

ఆనందముతో వాని స్వాంతముర్రూతలూగినపుడు, దానిని వ్యక్తీకరించుచు నొకపాట పాడును. ఆ పాట ననుగుణముగ పాదన్యాసము జరుపును. ఆ పాదన్యాసమున ననుగుణముగ కరన్యాసము చేయును. అట్టి నృత్త, నృత్య, గాన విక్షేప విద్యలతోఁ గూడినదే సంగీతము.

కావున కవిత్వ సంగీతములు రెండును కవల పిల్లలవలె ఏకకాల సంభూతములు. కవిత్వము తాళలయాన్వితమగు గీత సాహచర్యమును వదలినపుడు గద్యముగ మారును. అట్లే సంగీతము కవిత్వ సాహచర్యమును విడిచినపుడు యంత్రగాత్రాలాపనగ మారును. నాట్యము, కవిత్వ సంగీతముల మైత్రిని వదలినపుడు 'కథాకళి' మున్నగు మూగ నాట్యములుగ మారును,

నిశితము, నిర్భరమగు మనోభావము లెప్పుడును నిరాటంకముగ తాళలయాత్మకమగు భాష (Rlythmical language) లో సుప్రవహించుచుండును. అట్టి నిశిత నిర్భరమగు మనోభావములను వాల్మీకి యనుభవించుటచేతనే కిరాతుని శపించినపుడు శాపము ఛందోరూపమున వెల్వడినది.

"మానిషాద ప్రతిష్ఠాం త్వమగమశ్శాశ్వతీః సమాః
యత్క్రౌంచమిథునాదేకమవధీః కామమోహితమ్॥

ఈ శ్లోకమే మన కవిత్వమునకు శ్రీకారము. కిరాతుని క్రూరత్వము హృదయమును ద్రవింపఁజేసినది. వాని హృదమును నింపి నిర్భరత్వమును బొందించిన నిశితభావ మీ కోపము. ఆ మహానుభావుడా కోపము నాపలేక పోయినాఁడు. శోక భరితుడై శపించినాఁడు. ఆశాపమే ఛందో రూపమున శ్లోకమైనది.

అనాలోచితముగ ననాయాసముగ నిర్భర భావపరిపాకముచే జనించు కవిత్వము, స్మరణ కారణముచే నాలోచనా పూర్వకముగ గల్పించు కవిత్వము కంటె వేనిధములను త్తమము. అట్టి కవిత్వమునం దెక్కువ గీతి మాధుర్యము గోచరించును. కావుననే కార్లైలు 'గీతి మాధుర్యమును గలిగించు భావ సంపదను గవిత్వ' మనెను. ('Poetry we will call musical thought' - carlyle) ఎడ్గర్ ఎల్లాన్ పో 'తాళలయాత్మకముగ సృష్టింపఁబడు సౌందర్యమే కవిత' యనినాఁడు. ('It is the rlythmic creation of

beauty.'- Edgur Allan poe.) సౌందర్యమనఁగా రచనా సౌందర్యము. 'రమణీయార్థముల (beautiful ideas) తోఁ రాణించు శబ్దసౌందర్యము కవిత్వ'మని యర్థము. ఈ భావమునే మన లాక్షణికులు 'రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్య' మని వ్యక్త పఱచినారు. శబ్ద సౌందర్యము మృదుమధుర మంజుల గానయోగ్య మగునుగదా!

(మొదట నీ కవిత్వ మాసువుగా నుండెడిది కాని లక్షణము మాత్ర ముండెడిది కాదు. లిపి పుట్టిన తరువాతనే కవితా లక్షణ ముత్పన్నమైనదని చరిత్రకారుల యూహ. నిశితభావ పరిపుష్టితోఁ బరువిడు మహనీయుల కవితాకన్య అనాథయై గాలిలో రూపుమాసి పోవుచుండుటచే, నామె కొక శాశ్వతరూప సౌందర్యమును జతిరించుటకై సల్పిన ప్రయత్నమే లిపి. కాల శకటము పైన జ్ఞానావస్థనుండి విజ్ఞానావస్థకుఁ జేరుచున్న మానవుఁడు క్రమముగాఁ బ్రతికళకు లక్ష్య లక్షణములను సాధించినాఁడు.)

ఏ కళయు సంగీతమంత శీఘ్రముగ, నిరవధికముగ హృదయమును ద్రవింపఁజేయలేదు. సంగీత శ్రవణమున హృదయగ్రంథి విచ్ఛేదనమై, ద్రవించి, యానందముతో విస్మృతిఁ జెందును. అపుడీహామును మఱచి, యలౌకికమైన బ్రహ్మానందమును బొందును. సంగీతము వలన నెంత శీఘ్రముగ తన్మయ భావము కలుగునో, అంత శీఘ్రముగ హృదయాబ్జము సముత్కులిత మగును. కవిత్వమున నట్లుకాదు. కవిత్వమున రసమయ జ్ఞానమును మఱచిపోలేఁడు. రసజ్ఞు

త్తులో లీనమై, నిరుత్తరుండై, నిరుపమానమైన శాశ్వత బ్రహ్మానందమునుబొంద నుద్యుక్తుండగును. సంగీతము విన్నంత సేపు మాత్రమే రసజగత్తులో తన్మయ భావము కలుగును. అది మానినంతనే ఆ రసజ్ఞానము మటుమాయమగును.

కవిత్వము ప్రతిసృష్టిని ప్రదర్శించును. సంగీతమున కాశక్తిలేదు. కవిత్వములేని సంగీతము వలన దైవసాక్షాత్కారము కలుగుట దుర్లభము. కాని సంగీతములేని కవిత్వము వలన దైవదర్శనము కలుగవచ్చును. ఇంకం గవిత్వ సంగీతములు రెండునున్న బ్రహ్మసాక్షాత్కారమతి సునాయాసము. త్యాగయ్య సంగీతము వలన శ్రోతలకు రామసాక్షాత్కారము, క్షేత్రయ్య పదముల వలన శ్రీకృష్ణ పరమాత్ముని సందర్శనము, జయదేవుని గీతములవలన గోవిందుని క్రమ దర్శనము, పురందరదాసుని పాటల వలన దైవానుభూతి కలిగినదన్న, అట్టి భాగ్యము శబ్ద సహకారమును బట్టియే జరుగుచున్నది. కాని కేవలము సంగీతమువలన కాదు. శబ్ద సహకార భాగ్యము వలననే కవితా లక్షణము సార్థకమగుచున్నది. కవితయందలి తాళలయాన్వితమే (సంగీతము) ఛందస్సు.

కవిత్వ సంగీతములు శ్రవ్యకళలు. అనంగా నీ కళల సౌందర్యమును దర్శింపం గల్గునవి శ్రవణములు. వాని రూప సౌందర్యమును చిత్రించుకొని, కథాఘట్టమును గాంచం గల్గునది హృదయము. వాని యుత్తమ, నీచ స్థితిగతులను నిర్ణయించి చెప్పునది బుద్ధి. బుద్ధి వికాసములేని మానవుండు దర్శనమునకోనె తృప్తపడును. బుద్ధి వికాసముగల వ్యక్తి,

కళను బరిశీలించి, కళాసత్యమును సహృదయుల కందించును. అతనినే మనము కళావిమర్శకుఁ డందుము. కళాకారుని భావములను, దత్కళద్వార గ్రహింపవలయు ననిన, పరిశీలకునకుఁ గొంత కళామయ జ్ఞానమవసరము. కవితా విమర్శకునకుండ వలసినంత నిశిత జ్ఞానము సంగీత విమర్శకున కవసరము లేదు. కవిత్వమును, సంగీతమును వలె విమర్శించుట దుస్సాధము. అర్థ, శబ్ద, పాత్ర, రసౌచిత్యముల నెఱిఁగి, కవితా ప్రపంచములోఁ గాలుపెట్టిన వాఁడే, కవిత్వమును విమర్శింపఁ గల్గును. బధిరుఁడు కానిచో సంగీత మాధుర్యా మాధుర్యములను గనుగొన వచ్చును.

గీతమును మృదు మధురముగా నాలాపించుట, సంగీత ధర్మము. అవ్యక్త మధురగీతి నంతర్వాహినిగా వ్యక్తపఱచుట కవితాధర్మము. ఈ రెండింటి కన్యోన్య మైత్రిని గలిగించునది తాళ లయాత్మకమగు శబ్దమాధుర్యము. శబ్దమాధుర్యముగల వసుచరిత్రలోఁ జక్కగాఁ బాడుటకు యుక్తములైన పద్యము లెన్నో యున్నవి. ఈ క్రింది పద్యమును జూడుఁడు. కమాచీ రాగము—రూపక తాళములోఁ బాటగాఁ బాడవచ్చును.

మెఱుఁగొప్పు నెఱిగొప్పు నెఱగప్పు తఱిగప్పు
జలదమాలిక చొప్పు దెలుప లేదో
బలువాలు గలనేలు కెలివాలుఁగను డాలు
కలువపూఁబెర మేలు దెలుప లేదో

నలువైన కలలీనఁ గలలేనగవుసోన
కలశాబ్ధి తెరమీన నిలుప లేదొ
కనకంపు ననసొంపుకడ నుంపురుచి పెంపు
పసిఁడి తీఁగల గుంపు మెసఁగ లేదొ
ప్రాణసఖులార నెయ్యంపు టలుకఁ బూని
యోల యీబాల యీవేళ నీ విశాల
యవని కాభ్యంతరంబున కరిగె ననఁగ
ననుఁగు సాష్ఠలి మఱియు నెయ్యమునఁ జేరి.

ఇట్లే గోన బుద్ధారెడ్డిగారి రంగనాథ రామాయణమును, గౌరన హరిశ్చంద్రోపాఖ్యానమును 'తోలుబొమ్మ' లాటవారు పసువులతో మేళవమున కానందము కలుగునట్లు పాడుట కాంచియే యుందుము. అప్పకవి, జయదేవుని గీతగోవిందమును సంగీత కావ్యముగఁ బరిగణించుటను బట్టి కూడఁ గవిత్వ సంగీతములకున్న సన్నిహితమైన పరస్పర మైత్రి ద్యోతకమగుచున్నది.

కవిత్వమునకుఁ బ్రాణము ఛందస్సు. శబ్దసృష్టి ఛందోమూలముగ శ్రుతిలయాత్మకమును. లలితకళ లన్నింటికి శ్రుతిలయలు (Harmony and Rhythm) ప్రధానమైనను కవిత్వ సంగీతములందు, ముఖ్యముగా సంగీతమందివి ప్రస్ఫుటముగా గోచరించును. కవిత్వమున గణము తప్పిన శ్రుతిలయలు తప్పును. గీతి మాధుర్యము చచ్చిపోవును. అనుప్రాసాది శబ్దాలంకారములుగల గద్యమునందు ధారాళమూర్తకముగ గీతిమాధుర్యమును గలిగించును.

భాగవతమున రాసక్రీడ వర్ణనావసరమునఁ గన్పట్టు గద్యమునఁ గీతిమాధుర్యము కలుగుట శబ్దసౌందర్యము చేతనే గదా! కాని ఛందోమూలమునఁ గలిగిన కవిత యందలి గీతి మాధుర్యము, గద్యలోఁ గన్పట్టు గీతి మాధుర్యముకంటె శ్రేష్ఠతరము, సుందర తరము.

శైవకవులు తమ మతవ్యాప్తికై కవిత్వము సూత్రగాఁ గొనుటలో ముఖ్యోద్దేశము, ఆ కవితలోని గీతి మాధుర్యము ప్రజల నాకర్షించుటయే.

మార్గ కవిత్వము, మార్గసంగీతముల వలె, దేశికవిత, దేశీయ సంగీతములు విలసిల్లినవి. సంస్కృత భాషలో, సంస్కృత ఛందోబద్ధమై విలసిల్లునది మార్గ కవిత్వము. శ్లోకములు, శార్దూలాదులిట్టివి. భరతముని ప్రోక్తమగు సంగీతము మార్గ సంగీతము. దేశ భాషలో, దేశీయ ఛందస్సులో, బ్రజల కవగతమగు పద్ధతిలో వ్రాయఁబడినది దేశికవిత. ద్విపదలు, త్రిపదలు, షట్పదులు, అష్టపదులు, రగడలు, అక్కరలు మున్నగునవి యీ జాతికిఁ జెందినవి. దేశీయమగు మాత్రా ఛందస్సులో జాతీయాచార వ్యవహారములను బ్రతిబింబించు చక్కని జాతీయములతో, గానయోగ్యమై, రస భరితమై మెప్పింపఁజేయునది దేశీయ సంగీతము. దీనినే పద కవిత్వమనవచ్చును. మేల్కొలుపు పదములు, ప్రభాత పదములు వెన్నెల పదములు, జోల పాటలు, లాలి పాటలు, ఏల పాటలు మొదలగునవి ఈ జాతికిఁ జెందినవి. తెలుఁగు భాషకున్న

శబ్దసౌభాగ్యము మఱేభాషలోను లేదు. అందువలననే తెనుఁగు పాటలలో తేనె సోనలవోలె తియ్యదనముబుకు చుండును.

కవిత్వసంగీతములు రెండును జరకళలు(Dynamic arts) తక్కినవి స్థిరకళలు. చరకళ లనుభవించుటకు, వానితోఁబాటు మన మనోవ్యాపారములు వాని ననుగమింప వలయును. స్థిర కళలకు భౌతిక ద్రవ్యాపేక్ష (Help of material objects) యధికము. చరకళలకుఁ ద్రవ్యాపేక్ష స్వల్పము. భౌతిక ద్రవ్యాపేక్షలేని కళ యున్నతోన్నత మైనదని పండితుల భావము. చిత్రలేఖనము, విగ్రహశిల్పముల కున్న ద్రవ్యాపేక్ష (రంగులు, కుంచె, ఱాయి, లోహము, ఉలి, సుత్తి, మొ॥) కవిత్వ సంగీతములకు లేదు. సంగీతమునకు భౌతిక ద్రవ్యాపేక్ష సూక్ష్మతరము మానవగాత్రమే యిందు ప్రధాన ద్రవ్యాపేక్ష (సాధనము). కవిత్వమున కసలు లేనే లేదు. మానసిక వ్యాపారమే ప్రధానము, అనఁగాఁ గవితా సృష్టికిఁ బునాదియగు భావవ్యాపార మాధారభూతము. మనో వ్యాపారములు రూప రహితమైనవి. కావున భౌతిక సంపత్తిలేని మనోభావ సంపత్తిచే సృజింపఁబడు కవిత్వము శ్రేష్టతర మయినదని చెప్పుదురు.

కవికి నిశిత భావవ్యాపార మెంతముఖ్యమో, గాయకునకు మృదుమధుర మంజుల గాత్ర మంత ప్రధానము. గాత్ర సౌభాగ్యములేని గాయకుఁడు లక్షణము తెలిసియు సహృదయుల రంజింపఁ జేయుట, ఎంత దుర్లభమో, భావ సౌభా

గ్యములేని కవి, కవిత్వము వ్రాసిన నంతియే జరుగును. కవికి సహజముగా గీతి మాధుర్యము తెలిసియుండ వచ్చును. కాని గాయకునకుఁ గవిత్వమరయుట దుర్లభము. కవికి సంగీతము తెలిసి యుండినచో బంగారమునకుఁ బుటము వోలె, వాని కవిత్వము మిక్కిలి రాణించును.

పార లౌకికమైన ఆధ్యాత్మిక తత్వవిచారము శబ్ద సాహచర్యములేని సంగీతమున లభించుట దుర్లభము. దానిని కవిత్వమున ననుస్యూతముగా నిరతిశయముగాఁ బడయ వచ్చును. పరమాత్మనుగాంచి బ్రహ్మానందమును బొంద వచ్చును. కవిత్వ ప్రధానమగు సంగీతమున నిట్టి పరమాత్మ సాక్షాత్కారము మిక్కిలి సులభము.

కవిత్వమున పాత్రలు సజీవములు. చరాచరములకు జీవముపోసి వానికి శబ్ద సౌభాగ్యముతో రూప సౌందర్యమును జిత్రించువాఁడు కవి. సంగీతమున పాత్ర ప్రయోజనముగాని రూపచిత్రణముగాని యుండదు. హృద యమును ద్రవింపఁజేయు గీతిమాధుర్యమే యందు ప్రధా నము. సంగీతముచేఁ జంద్రకాంత శిలలు కఱిగి నీరగుట, వృక్ష ములు వర్ధిల్లుట, మున్నగు అనేక నూతన విషయములు బూర్వగ్రంథములలో, వార్తాపత్రికలలోఁ దఱచుగాఁ జూడఁ గల్గుచున్నాము. అంతే సంగీతమునకున్న గొప్పతనము. కవి త్వము జడమునకు జీవముపోసి, నడిపించి, మురిపింపఁగలదు.

కవిత్వసంగీతములు రెండును వాగర్థముల వంటివి. ఒక దానినొకటి వదలి యుండ నేరవు. ఛందోమూలమున కవిత్వము

నకు శ్రుతిలయలు లభించును. శ్రుతిలయ లుండిన గీతి మాధుర్య ముండును. కాఁబట్టి యివి రెండును బరస్పరాశ్రయములు.

సంగీతములోని హృదయద్రవీకరణశక్తి, చిత్రలేఖనమందలి రూపసౌందర్యము, విగ్రహశిల్పమునందలి శిల్పసౌభాగ్యము, కవిత్వమునఁ బ్రతిబింబించును. అంతియేకాదు. కవిత్వము సర్వకళా సౌభాగ్యమునకు నిలయము. కావున సర్వకళలలోఁ గవిత్వ ముత్తమోత్తమము.

కవితారాధకులు ఋషితుల్యులు. కావుననే "నాఋషిః కురుతే కావ్యమ్" అనినారు పెద్దలు. వారు సృష్టికిఁ బ్రతిసృష్టిని జేయఁగల సమర్థులు. వారివాక్కులమృత తుల్యములు. వారాగ్రహించిన శాపవాక్కులు. ఈ రెండును సర్వకాల, దేశ, పాత్ర ప్రయోజనమై, శ్రేయోదాయకమై పరఁగు కళలు. సంగీతమునకు సృజనాత్మకమగు ధర్మములేదు. కాని ఏ కాలములోనైన, ఏ దేశములోనైన సర్వప్రజలు విని, యానందించి, యవగాహనము చేసికొనఁగలిగినది సంగీతమును మాత్రమే. (**Music is the universal language of mankind - Longfellow**) కాని కవిత్వ మర్థమగుట దుర్లభము. దానికిఁ గొంత పరిశ్రమ, ప్రయత్నము లవసరము.

సంఘమునకు నవచైతన్యము కలిగించి, ఉత్సాహ ముతో ముందుకు నడిపించుట కీరెండు కళలు ముఖ్యసాధన ములు. కవిత్వ సంగీతములు వెల్లివిరిసినపుడే సంఘములో సంస్కృతీ, నాగరికతలు జనించి, దేశమభ్యున్నతిఁ జెందును. కావున ప్రతి మనుజుఁడు కవిత్వ సంగీతముల నారాధించుట పరమాశయముగ గుర్తింపవలెను.

"సాహిత్యములో సత్యభామ"

వాస్తవమునకు సత్యభామ యెట్లుండునో తెలియదు. కాని సాహిత్య సమీక్షకులకు, సత్యభామలో నేటి నాగరిక స్త్రీ స్వభావములు, ధైర్యసాహసములు, రసికత్వము, చిలిపితనములు సుస్పష్టముగా గోచరించును. దేశ, కాల, రాజకీయ పరిస్థితులలోఁ గవితాకన్య చలము బలము గలిగి, వివిధ రూపములతో వర్తిల్లుట సహజముగదా! అందుచేతనే భాగవతమున నొక విధముగను, హరివంశాదులలో మఱొక విధముగను, ప్రబంధాదులలో నింకొక విధముగను, సత్యభామ చిత్రింపఁబడినది. ఎందరెన్ని విధములుగాఁ జిత్రించినను సత్యభామలోని సహజస్వభావము నాధారము చేసికొనియేగదా! కవులు చిత్రవిచిత్రముగఁ జిత్రించినది. కృష్ణునకుఁ బదునాఱువేల యెనమండ్రుగురు సతీమణులుండఁగ నిట్లు చిత్రించుటకు, మన కవులకు నొక్క సత్యభామయే దొరకినదా

ఆమెలో ననసదృశమైన సహజ సౌందర్యము, అలౌకికమైన యనురాగ మాధుర్యము, అనంతమైన హృదయ ద్రవీకరణశక్తి యుండబట్టియే అపారావతారుఁడగు శ్రీకృష్ణభగవానుఁను విధేయుఁడై యామె పాదపద్మములకుఁ బ్రణమిల్లుట. ప్రణమిల్లుటయేకాదు. సత్యభామచేతను వామపాద తాడనముతోఁ 'ధన్యోఽస్మి' 'ధన్యోఽస్మి' యని నాఁడు; నంది తిమ్మనార్యుని [illegible] నేటి నాగరిక

యువకు లెంతమంది ప్రణయకలహములోఁ బ్రియురాలి కర, పాద తాడనములచేఁ గృతార్థులగుట మనకు కన్ను లారఁ గాంచుటలేదు. అంతయును గాలమహాత్మ్యము. కవి వాక్కు సార్వకాలికముగదా?

కృష్ణదేవరాయల కాలమునాటి సాంఘిక వాతావరణమే, సత్యభామ వామపాదతాడనముచేఁ గృష్ణుఁడు ధన్యుఁడగుటకు మూలకారణము. ఈ విషయము పురాణ గ్రంథమగు సంస్కృత హరివంశమున గోచరింపదు. అందు శ్రీకృష్ణుఁడు రుక్మిణీ సమేతుఁడై యుండఁగా, 'కలహభోజనుఁడే తెంచి పారిజాత కుసుమమునీయ, నద్దానిఁ దనకడ నున్న రుక్మిణి కిచ్చితిననియు, నందుచేఁ దనతప్పు మన్నింపవలయుననియు' సత్యభామనుగోరును. ఇందు కొంటె కృష్ణుఁడు సత్యభామ పాదములకు మ్రొక్కినట్లును ఆమె పతిశిరము నెడమకాలితోఁ బ్రక్కకుఁ ద్రోచినట్లును గవి చిత్రించినాఁడు. అంతియెకాదు, అంతటి యపరాధమును క్షమించి, యౌదార్యి కోరినకోర్కె నెఱవేర్చినాఁడు. ఇందు వారి రసికహృదయ మవగతమగును. నాయికా నాయకుల యన్యోన్యాను రాగాతిశయము, సహృదయ మనః ఫలకముల జిత్రితమై కావ్యము రసపుష్టిఁ జెందినది. శృంగార వీరములకు నెలవైన రాయలయుగమున నిట్టి సత్యభామ వెలయుట విచిత్రముకాదు.

శ్రీకృష్ణదేవరాయలు తన ప్రియురాలు చిన్నాదేవి, తన యెడ ప్రణయాపరాధము గావింప నప్పటినుండి యమ్మ

గువమోము జూడనొల్లక కోపావిష్టుఁడై యుండఁగా, నా సతీ పతులపై సఖ్యము గూర్చుటకై తిమ్మనార్యుఁడీ కృతిని గావించెననియు, నంతనమ్మహీజాని, కోపమును విడనాడి ప్రియసతి చెంతఁ జేరెననియు నొక కింవదంతి కలదు. ఇది మన కప్రస్తుత చర్చనీయాంశము. ఏమయినప్పటికిఁ దిమ్మనార్యుని పసిడి గంటమున సత్యకు నెనలేని 'రూపమున్నగని కూరిమియు' గౌరవములు గలిగినవి.

శ్రీకృష్ణపరమాత్మను జగములన్నియు లోకువై యుండ సత్యకు శ్రీకృష్ణభగవానుఁడు లోకువ. పట్టమహిషియగు సత్యభామ యున్నదిగదా! ఆమెపై నింతగారాబమున్నదా? తోను. నలుగురిలోనైన నవ్వులకైన సత్యభామ మాట జవదాటి యెఱుఁగఁడు. (శ్రీమద్భాగవతమున) శ్రీకృష్ణుఁడు లోక కంటకుఁడైన నరకాసురుని వధించుటకుఁ బోవు సమయమున

"దేవా! నీవు దైత్యసంఘముల నుగ్గాడించి చెండాడఁగ నీ ప్రావీణ్యంబులు చూడఁగోరెదఁ గదా! ప్రాణేశ! మన్నించిన న్నా విన్నాణము సూపి నీకు రణమం దేఁజూచి మోదించి నీ దేవీవర్గములోన నెక్కుదు ననన్ దివ్యప్రతాపోన్నతుల్.
(భాగవతము)

అని చాకచక్యముగాఁ బొగడినది. సామాన్యముగాఁ నేఁగూడ వచ్చెద ననిన నంగీకరింపక పోవచ్చును. అందుచే సత్యభామ మగనిగన్న చాతుర్యవాక్యములోఁ 'దేవా! నీ వా రాక్షస సంతతిని జెండాడు సమయమునఁ గనపఱచు,

నీ ప్రావీణ్య పౌరుషాతిశయములఁ జూడఁ గుతూహలముగా నున్నది. భవదీయ దేదీప్య ప్రతాపోన్నతులఁ చూచి, వచ్చి నీరాణులందఱితోఁ జక్కఁగాఁ జెప్పెద నని పరోక్షముగఁ బొగడినది. పొగడ్తలకు లొంగనివా రెవ్వరు? అంత ప్రాణవల్లభుఁడు శ్రీకృష్ణుఁడు.

"కమల కల్హార కుసుమ సంఘములుగావు
చటుల దివ్యాస్త్రాల ఖడ్గాది సాధనములు
కన్య! నీవేల? రణరంగ గమనమేల?
వస్త్ర వేగము నిలువుము వలదు వలదు. (భాగవతము)

అని ఆటంక పఱచును కాని సత్య అంతటితో నాగినదా?

"దానవులైన నేమి? మఱి దైత్య సమూహములైన నేమి? నీ మానిత బాహుశస్త్రముల మాటున నుండఁగ నేమి శంక? నీ తో నరుదెంతు" నంచు దిటకరిగి పొగడినది. (భగవానుఁడు స్తోత్రప్రియుఁడు గదా? సత్యను నవలక్షణము సేయ) నోర్వలేని శ్రీకృష్ణుఁడు 'సరే' యని సత్యభామను కరకమలముల గ్రుచ్చి యెత్తి తోడ్కొని గరుడారూఢుఁడై గగన మార్గమునఁ జనెను. మహాభయంకరమైన రణరంగమునను సందును రాక్షసరంగమునకు సత్యభామ పోనుద్యుక్తురాలగుట కేవలము శ్రీకృష్ణుని ప్రతాపోన్నతులను ప్రావీణ్యమును గాంచుటకుఁ గాదు. అది కేవలము మాయాకృష్ణు నొప్పించుట కాడిన మాటలు. అసలు రహస్యమేమన శ్రీకృష్ణునిఁ జూడక, వాని వాగమృతమును గొనక, వాని సరసమును గ్రోలక, క్షణమ్ము

సేపుకూడ సత్య తాళజాలదు. ఆమె తలంపు నెఱింగినవాఁడు కనుకనే పై పద్యమున 'వత్తు వేగమ నిలువుము' అనెను. ఇందు వారి యన్యోన్య ప్రేమాతిశయము పేర్కొనఁ దగినది.

భాగవతోక్తులు సత్యాకృష్ణుల నలౌకికమైన శృంగార వ్యక్తులనుగా సృష్టించినారు వీరినే దక్షిణాంధ్ర కవులు పచ్చి శృంగారముతోఁ బూజించినారు. ముక్కుతిమ్మ నార్యుఁడు పాకముచెడని పద్ధతిలోఁ బసిడిలేఖిని సాగించి నాఁడు. వీరిద్దఱి ప్రేమసత్యమును గ్రహించినవాఁడు కను కనే దక్షిణాంధ్రకవియగు కామేశ్వరకవి తన సత్యభామా సాంత్వనములో వారి విరహవేదనను జక్కగా వర్ణించెను. అది చదువుటకు వినుటకు వెగటుగానున్నను, పచ్చిశృంగార మున్నను, ప్రేమ తత్త్వమును గుర్తించిన వాఁడా కవియే. రవి కానని సత్యమును గవి కనునుగదా! సత్యభామా కృష్ణుల కన్యోన్యము అనిర్వచనీయమైన గాఢానురాగ మున్నదని గ్రహించి తిమ్మనార్యుఁడా సత్యమును లోకమునకు వెల్లడి చేయుటకై సత్యభామచేఁ గృష్ణుని తన్నించినాఁడు. ఇట్టి కావ్యసంఘటనముల కానాటి రాజకీయ, సాంఘిక వాతా వరణము కొంత దోహదమైనను గొంత సత్యములేక పోలేదు. నిప్పు లేనిది పొగ రాదుకదా!

నరకాసురుని వధించుటకుఁ బోయిన సత్యాకృష్ణులు, నరకాసురుని వధించి వానిచేఁ జెఱఁబెట్టఁబడిన పదునాఱువేల కన్నియలను 'ధవళాంబ రాభరణ మాల్యాను లేపనంబు లొసంగి, యందలంబులనిడి, వారలను నరకాసుర భాండా

గారంబునంగల నానా విధంబులయిన మహాధనంబులను, రథంబులను, దురంగములను ధవళంబులై వేగవంతంబులై యైరావతకుల సంభవములైన చతుర్దంతదంతావళంబులను ద్వారకానగరంబునకుం బనిచి, దేవేంద్రుని పురంబునకుంజని యదితిదేవి మందిరంబుసొచ్చి, యాపెద్దమ్మకు మ్రొక్కుసూపి, మణికిరణ పటల పరిభావిత భానుమండలంబులైన కుండలంబు లొసంగి, శచీ మహేంద్రులచే సత్యభామతోడం బూజితుండై పిదప సత్యభామ కోరిన నందన వనంబుసొచ్చి పారిజాతమును హరి కేలంబెకలించి భుజగేంద్రారాతిపైఁ బెట్టి బయలుదేరుచుండ నింద్రుఁడీ విషయము దెలిసికొని, పద్మలోచను నొద్దారించి యద్ధంబువచ్చిన నమరేంద్రాదుల నిర్జించి, తన పురంబునకుంజని సత్యభామతోఁ గ్రీడించు మహోద్యానంబున సంస్థాపించి'నట్లు భాగవతమునఁగలదు.

శ్రీకృష్ణుఁడు పారిజాతమునకై పరమేశ్వరునిగూర్చి తపమొనర్చి వరముపొందినట్లు మూలమున నుండఁగాఁ గృష్ణుఁడు సత్యా సహితుఁడైపోయి, యమరేంద్రాదుల నోడించి తెచ్చినట్లు తిమ్మనార్యుఁడు మార్చినాఁడు. సత్యభామ ధీరోద్ధతిని కృష్ణునకు సత్యపై గల యనురాగాతిశయ ప్రకాశనమే ముఖ్యప్రయోజనముగాఁ దలఁచి ముక్కుతిమ్మన్న యిట్లు మార్చియుండును.

కృష్ణుఁడు పారిజాతమును 'హస్తమున నుత్పాటించి లీలాగతిన్' గరుడ స్కంధముమీఁద నిలిపి, పయనమగుచుండగా నచ్చటి నందపాలురు,

"అట్టి సురతరువు నెఱుఁగక
చుట్టపు మేలమునఁ గొంచు సురిగెడు మదినీ
కట్టు జనియించె మరలం
బట్టుము బలభేది విన్న మేలేనికున్"

(పారిజాతాపహరణము)

కృష్ణుని సమ్మతించెదరు. అపుడు సత్యభామ చూచినది. ఇంతలోఁ గృష్ణుఁడేమో మాటలాడఁ బోయినాఁడు. 'మీరూరకొనుఁడు. నేను మాట్లాడుదు'నని కృష్ణుని నాపినది. వెంటనే పైట సవరించుకొని దట్టికట్టినది. విడిపోయిన వెండ్రుకలను గట్టిగా ముడివేసినది. ఇక చూడుఁడా వీరవనిత యొక్క సాహసపుపలుకులు. అవి పలుకులు కావు ములుకులు.

వినుఁడు సురేశ్వరు వనపాలకులు! వార్ధిఁ
బొడమిన యీ దివ్యభూరుహము న
కిందార్చిని యెవ్వఁడే యింద్రుఁడు నెవ్వఁడు
తోడియిందిరను గౌస్తుభము నెవ్వఁ
డధిపుఁడై ధరియించె నతఁడె చేకొనుఁ గాక
తెక తేర యిదియేమి యొకరిసొమ్మొ
యిట నాడు విభునిచే నీ వదాన్యనగంబు
నొడియించుకొని యేగుచున్నదానఁ

ములుగు లేటికిఁ దా వీరపత్ని యేని
మా శచీదేవి తన ప్రాణేశుఁ డైన

మఘవు నిటఁబంపి సత్యభామా విధేయు
వలన మరలంగఁ గొనుటె పో వాసితనము॥
(పారిజాతాపహరణము)

ఇందు సత్యకు మగనిపైఁగల స్వాతంత్ర్యమేకాక, ఇట్టి ధైర్య సాహసములు, శీవి, గర్వాతిశయములు తక్కంగల పదునాఱు వేల యేడుగురిలో నెవ్వరియందును గానము. శ్రీకృష్ణుఁడు 'సత్యభామావిధేయు'డని వాని యెదుట నెంత యాత్మవిశ్వాసముతోఁ బలికినదో పరికింపుఁడు.

భాగవతమునకూడ నిట్లె నరకాసురవధ సమయమున ఖగేంద్ర స్కంధపీఠంబుపై సరోరుహాక్షునిప్రక్క సంగర కథాలాపముల వినుచు, సత్యభామ 'కలహంబునకు నరకాసురుఁడు గమకింపఁ దమకింపక విలోకించి సంభ్రమంబున

"వేణిం జొల్లెము వెట్టి సంఘటిత నీవీబంధయై, భూషణ
శ్రేణిందాల్చి, ముఖేందు మండల మరీచీ జాలముల్ పర్వగాఁ
బాణింపయ్యెదఁ జక్కఁగాఁ దుఱిమి, శుంభద్వీర సంరంభయై
యేణీలోచన లేచినిల్చెఁ దనప్రాణేశాగ్ర భాగంబునన"
(భాగవతము)

శత్రు సంహారమునకుఁ బతికంటె ముందు సతి లేచినది. కేశపాశమును సవరించుకొని, చీర గట్టిగా దట్టి కట్టి, పాణింపైట సవరించుకొని వీరసంభ్రమాతిశయముతో విల్లుదాల్చి విజృంభించినది. భారత నారీమణులకు వీరత్వ ముగ్గుపాలతో

వచ్చుచుండు గాంభీర్యములు. సత్యను సమీక్షించినచో ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రాంబ మున్నగు వీరవనితలు వెంటనే స్మృతిపథమున పరుగిడెదరు. సత్యభామయొక్క ధైర్య స్థైర్యములకు మెచ్చుకొని సమ్మోదమున సరస సల్లాపములతో నా మోహనాంగుడు

"లేమా! దనుజుల గెలువఁగ
లేమా? నీ వేలకడగి లేచితి విటురా
లే, మాను, మాన వేనిన్
లే, మా విల్లందికొనుము లీలం గేలన్"
(భాగవతము)

అని పలికి తన ధనుస్సు నీయగా సత్యభామ,

"వీర శృంగార భయరౌద్ర విస్మయములు
గలసి భామినియయ్యెనో కాక యనఁగ
నిషువుఁ దొడుగుట, దివుచుట, యేయుటెల్ల
నెఱుఁగరాకుండ ననిసేసె నిందువదన"
(భాగవతము)

ఆహా! యుద్ధ విద్యలో సత్యకెంత నేర్పున్నది వేయు బాణమునకుఁ, దీయు బాణమునకుఁ దెంపే లేదట. చూపరులకు వీర శృంగార భయరౌద్ర విస్మయములతో మూర్తీభవించిన భామినివలె గన్పట్టినదట. ఇందువదన గదా! అందుచే శృంగారమునుండుఁ దొలగిపోలేదు.

నాచన సోమన ఉత్తర హరివంశమున నరకాసుర సంగర మధ్యంబున కృష్ణుఁడు మూర్ఛిల్లి, సేదదేరి, సత్యను జూచి, చంద్రవదన!

"శార్ఙ్గమిదిగో నీవు సమరంబె కోరుదు
నవసరంబు వచ్చెననుచు నిచ్చె"

అపుడు వీరలక్ష్మివోలె సత్యభామ సమరమున నసురులఁ బెగ టార్చి ప్రకటిత వైభవ లక్ష్మివోలె గన్పట్టె సత్యభామ చేసిన సంగరంబునకు సంతోషించి,

"చెలువ చెక్కుల నెలకొన్న చెమటఁ దుడిచి
తరుణి నుదుటఁబైకొన్న కుంతలము లొత్తి
రమణి కుచమధ్యమునకు హారములు దోఁచి
పొలఁతి పయ్యెద కొంగుపైఁ బొంకు పఱచి"

(ఉత్తర హరివంశము)

హరి యక్కామిని చేతివిల్లుగొని యేయఁ జొచ్చినాఁడట్టి పైఁబద్యము వలన యుద్ధరంగమునకూడ సత్యభామా కృష్ణుల ప్రేమాతిశయము, వారి శృంగార లీలలు మనకు స్పష్టము లగుచున్నవి. దీనిని బట్టి సత్యభామలో మోహనాకారుఁ డయిన శ్రీకృష్ణుని నాకర్షింపఁగలట్టి, యేదో, యనిర్వాచనీయమైన, విశేషమైన శక్తియుక్తులుండి తీరవలయును. లేనిచో పట్టమహిషి రుక్మిణి యున్నదికదా! ఆమెతో నింత చనువుగా సరసము లాడుచున్నట్లు మనకుఁ దోఁపదు. ఆమెకుఁ గొప్ప సుగుణ రూపమున్నగని కూరిమియుఁగలవు. కాని సత్యభామవలె

మాయగా గోపాలుని యాకర్షింపఁ గలిగినదా? ఆ కొంటె కృష్ణుని కొంగున కట్టుకొని, యమరపురి కరిగి పారిజాతమును తెప్పించుకొని, తన పెరటిలో నాటించుకొనఁ గల్గినదా? పోనీ, తక్కిన పదునాఱువేల యేడుగురిలో నెవ్వరికైన యింత శక్తి యున్నదా? లేదు. అట్టి చాతుర్యము, అట్టి మహాభాగ్యము పొందఁగలిగినది సత్యభామ యొక్కతె కనుపట్టును. సత్యభామ యంతటిలోఁ జక్కని చుక్క, ఎలజవ్వని, వాక్చాతుర్యము నున్నది, మృదుమధురమైన వ్యంగ్య సంభాషణా నైపుణ్యము గలది, వీరవనిత, జగములో మంచిపేరు ప్రతిష్ఠలున్నవి. కొంటె కృష్ణుని మెప్పించఁగల చిలిపితనము, రసికత్వములో నతిశేషుని మించునది. ఇఁక జగన్మోహనాకారుఁడగు శ్రీకృష్ణుఁ డెందు కామెకు దాసుఁడు కాఁడు? మనమొక గృహిణితోనే సతమతమగుచుండఁ గృష్ణునకు పదునాఱువేల యెనమండుగురు సతులట.

"ఏవేళల నే సరోజముఖి యేయే లీలలం గోరుఁ దా
నావేళల నా సరోజముఖి నాయా లీలలం దేల్చియే
దేవుం డాచినదానస్థై వెలుఁగుచు సౌఖ్యాబ్ధినోలాడు భో
గాయత్తుండయి స్వస్వరూపముల మాయా కల్పనాచాతురిన్"

(పారిజాతాపహరణము)

ఆహా! యెంత రసికహృదయుఁడు, ఎంత శక్తిమంతుఁడు. ఇంత మందిలోను భార్యలు మగని చెప్పుచేతలలో నుంచుకొను విషయమై రుక్మిణీ సత్యలకే కొరకొరలు, రవరవలు జనించినవట. రవరవలు హెచ్చినంతట మార్గమున రుక్మిణి యదువుల రాజ

న్యుని యదుపులో నుంచుకొనఁగలిగినదా? లేదు. ఆశక్తి సత్యకే దక్కినది. రుక్మిణిలో పెద్ద ముత్తైదువ పోకడల్ను, శాంతి సహనములు పొడగట్టును. సత్యభామలోఁ గొంటె తనము, గర్వము గన్పట్టును ఎలజవ్వనికదా! కొంటెతనమ్ము, గర్వము సహజముగా నుండిన నుండవచ్చును.

నారదుఁడు తెచ్చిన పారిజాత కుసుమమును పద్మాక్షుఁడు పట్టమహిషియైన రుక్మిణీదేవికీయ, సవతీ మాత్సర్య మంత మందిలో నొక్కరికైన కల్గిన దా? ఒక్క సత్యభామకు తప్ప.

"అందఱిలోనఁ జెల్వ మహిమాన్వితరుక్మిణిగానఁ బూవు నో
విందుఁడు దానికిచ్చెఁ దగ వేయని లక్షణయోర్చె, సైఁచెగా
ళింది, శమించె భద్ర, యనర్పలెన్మని యూరడిలెన్ సుదంతలోఁ
గుందుటమాని జాంబవతి, కోపమడంచెను మిత్రవిందయున్"
(పారిజాతాపహరణము)

తక్కిన తరుణీమణులు కోపమాత్సర్యముల గని రేమోగనుఁడు. సత్యభామ నొక్క పూవుకోసమై మాత్సర్యము బూని కల్పవృక్షమునే తెప్పించుకొని తన పెరటిలో నాటించుకొని తన పంతము నెగ్గించుకొనినది. అంతవఱకె యామె కోపమాత్సర్యములు. స్వేచ్ఛా స్వాతంత్ర్యాభిలాషిణి కనుక, పట్టినపట్టు వదలక తన పంతము నెఱవేర్చుకొనినది. తరువాత నెంతో శాంతము, వినయవిధేయతలు జూపినది. ఇంటింటికిఁ దిరిగి, ఫలపుష్పాదుల నిచ్చి, కోటి పద్మముఖుల నంగనల సేరంట మునకుఁ బిలువలేదా? ఇంతకు పట్టుదలయే ప్రధాన హేతువు.

"కలలోననైన నవ్వులకైన నామాట
జవదాఁట వెఱచునో చంద్రవదన!
యేపదార్థంబు నాయెదుటఁ బెట్టకమున్న
యెవ్వారికొసఁగఁడో యిగురుఁబోఁడి
చెలులు నాతో నేమి చెప్పదురోయని
లంచంబు లిచ్చునో చంచలాక్షి
తోడి చేడియలు నాతోడి వంతులకు రా
సయిరింపఁ జాలఁడో సన్నుతాంగి

యరమరలులేని కూరిమి నవఁగి పెనఁగి
కొదలు దీఱని కోర్కులఁగూడి మాడి
కపట మెఱుఁగని మమతలఁ గలసిమెలసి
యున్న విభుఁడిట్లు సేయునే యోలతాంగి"

(పారిజాతాపహరణము)

అని చెలికత్తెతోఁ గృష్ణునకుఁ దనపైనున్న గాఢానురక్తి, ఆయనపైఁ దనకున్న విశ్వాసము వెల్లడించి, యట్టి కృష్ణుఁడు, పారిజాత వృక్షమును రుక్మిణికిచ్చెనని చెలికత్తెచెప్ప సత్య నమ్మలేకపోయినది. అమర లోకము నుండి దివ్యమునీంద్రుఁడు పారిజాతమునుదెచ్చి శ్రీకృష్ణున కిచ్చినపుడు చెంతనే పెద్ద భార్యయైన రుక్మిణీదేవి యున్నను, నెక్కడనోయున్న సత్యభామ మొదట తలఁపునకు వచ్చినది. అపుడు

"ఇది భోజాత్మజ కిచ్చినం గినుకతో నేమంచు నూహించునో
మది సాత్రాజితి, దానికే నిపుడు ప్రేమం బంపినన్ దీనినె

ల్లిదముఁ జేసిన జాడఁదోఁచునో కో, యా లెమ్మిందు నేనునిక్కఁ జె
ల్లదువో యేరికిఁ బంపఁగా ననుచు లీలన్ రుక్మిణీకాంతకున్''
(పారిజాతాపహరణము)

కలహాభోజనుని కనుసన్నలతో నిచ్చినాఁడు. అంతమందిలో సాత్రాజితి చిత్తమునకు వచ్చినది. కాని మఱెవ్వరును రాలేదు. కలహాభోజనుని కనుసన్న లేకపోయిన తీసికొనిపోయి సత్యకు నిచ్చునేమో. రుక్మిణి చూచు చుండఁగా నిచ్చిన పూవును దీసికొనిపోయి సత్యకు నిచ్చుట ధర్మముకాదుగదా? రుక్మిణి బాధచెందదా! అందుచే నామాయాకృష్ణుఁడు తన ప్రణయసుందరిని పెరటిలోఁ గల్పవృక్షతిరుపాఁకు నే, అనర్ఘముగాఁ దెచ్చి నాటుటకై రుక్మిణి కీ దివ్యకుసుమము నిచ్చియుండవచ్చును. ...

సత్యకుఁగల యాత్మాభిమానము మఱెవ్వరికి లేదు. మహాపౌరుషము, రోషమునుగల మహిమాన్విత. మాటకోసమే మాడిచచ్చును.

''ఎంతకు లేఁడు నారదమునీంద్రుఁడు శౌరి వినఁగ రుక్మిణీ
కాంత వినంగ నేనువినఁగాఁ బలికెంబతిఁ గూర్చ్రు దానినా
వంతుకువచ్చు సత్యగరునంబిఁకఁ జెల్లఁదటంచు మానినీ''
(పారిజాతాపహరణము)

అని చెలికత్తె పరుగుపరుగునవచ్చి సత్యను బురికొల్పినది. 'ఆ పుష్పమును ధరించిన రుక్మిణీదేవి గాఢు సానఁబట్టిన వజ్ర

రాంకుని ప్రసూనమువోలె, సింహాసన మెక్కి త్రిజగంబుల నేలు గతి నొప్పుచున్న'దని సత్యకు ఘూపము వేసినది. అంత సత్యభామ కనులెఱ్ఱజేసి దెబ్బతిన్న త్రాచువలె, నేయిపోయ భగ్గునమండు భయంకరాగ్నిజ్వాల వోలె లేచి, 'ఆపువ్వును గొప్పగా వర్ణించి, యతులమహానుభావ మని నారదుఁడు శ్రీకృష్ణునకిచ్చిన నిచ్చుగాక, అతఁడు, తనకు ప్రియమైన వారికి దానినిచ్చుగాక, కాని యీ జగడాల నారదుఁడు నా ప్రసంగ మెందుకు నెత్తవలయు'నని గద్గదస్వరముతో వాపోయినది. మరొకరినైనచో మట్టితినిపించి యుండెడిది. దివ్యమునీంద్రుడు కనుక ధైర్యము చేయలేక పోయినది.

''సవతు లిందఱిలో నల సత్యభామకన్
సన్నలఁ ద్రిమ్మరున్ హరివశంవదుఁడై యన వింటు'' అను నారదుని వాక్కులనుబట్టి శ్రీకృష్ణుఁడు సత్యభామా విధేయుఁడని తెల్లమగుచున్నది. కృష్ణునిపై సత్యకెట్టి చనవుగలదో నాచన సోమనార్యుని ఉత్తర హరివంశమున నొకచో గనవచ్చును.

రుక్మిణీ సత్యభామ లిరుగెలంకులఁ గొలుచు చుండగ గణికానీకము భజింపుచుండ సత్యాముఖంబు చూచి నెత్త మాడుదమనుచుఁ జక్రధరుఁడు గడంగి,

''ఓ కోమలి నీవు నెత్తము
నీతో నాడు నెడ రుక్మిణి గనుఁగొను ని

నాౘతి మఱియాడ నీవుం
జూ లింతియ సంతమనుగుచోఁ దెల్పుటకున్''
(ఉత్తర హరివంశము)

అనికోరఁగా సత్యభామ

''వాదులాని తోడ వాట్లని తోడను
బూతు తోడఁ దిండిపోతు తోడ
నటమటీని తోడ నడియరి తోడను
వెలకు నెత్తమాడ వెరవు గాదు''

అని ఎంతఁ జనవుగా మాటలాడినదో కనుఁడు. రుక్మిణీదేవి యొక్క పలుకైన పలుక లేదు. అంత కృష్ణుఁడు సత్యభామ పలికిన సూటుపోటు మాటలకు చిత్తము చిగురించి, మొగము త్రిప్పి, చెలికత్తెతో జాంబవతిని పిలువుమని యాజ్ఞాపించును. జాంబవతిని పిలువుమని యాజ్ఞాపించినందుకు సత్యభామ మాత్సర్యముతో రోషముప్పొంగి

చిత్తంబూరక కలఁచెదు
నెత్తము నాతోడ నాడ నేరుపు గలదే
పొత్తు గలసి నీవును స్త్రీ
తత్తబళలు రండు గెలిచెదం బరువడితోన్''

అని యెంత పౌరుషముతో నెంత యాత్మాభిమానముతో మాట్లాడినదో చూడుఁడు. పాచిక లాడుటలో నెంతో నేర్పు లేనిది, కృష్ణునిపై వాని పరివారముపై నట్టి 'సవాల్లు'

చేయునా? అసలు మీకు పాచికలాడుట చేతనగునా? నేర్పిం డిన రండి! గెలిచెద'నని ధీమాతోఁ బలికినది. నీతత్తబళ్ళ లనఁగా జాంబవతీ మున్నగు తక్కిన నీ సతీ మణులతోఁగూడ నని భావము స్ఫురించును.

సత్యభామలోని సహజవిమర్శనాశక్తి, గాంభీర్యము నంత మందిలో నెవ్వరియందును గానము. శ్రీకృష్ణుఁడు సత్యకుఁ బ్రాణమట. నారదుఁడు, కలహభోజనుఁడు కనుక నతనిపై దోషములేదట. కృష్ణుఁడు పూపుసీయ దానిని రుక్మిణి స్వీక రించెను. కావున నామెయందును దప్పులేదట. మఱెవ్వరిది తప్పు. తన ప్రాణమైన భూర్తగోపాలునిదే దోషమట. మఱొకరెవ్వరైన నిట్లు కృష్ణుని నిందించి మనగలరా? అది సత్యకే తగినది.

పరికింపరు తమ జాడలు
తరుణుల తగులములు నమ్మఁదగ దంద్రుమదిన్
శరదంబుద చలచిత్తులు
పురుషులెపో వారి నమ్మఁబోలునె చెలియా?
(పారిజాతాపహరణము)

ఈ పద్యములోని భావము పరికించిచూడ నేటినాగరిక స్త్రీ స్వభావ మిందుఁ గన్పట్టును. 'మగవారు తమ ప్రవర్తనముల మంచిచెడ్డలను బరికింపరు. కాని యువతుల యనురాగాసక్తుల నమ్మఁగూడదని, వారిని నిందించెదరు. నిజమాలోచింపఁ బురుషులె మిగుల చపలచిత్తులు. కావున వారి సేవింపఁదగు

నను నమ్మరాదు, నమ్మరా' దని యేవిధముగాఁ బురుషుల
విమర్శించినదో కనుఁడు నేటి యువతీ యువకులు కూడ పరస్ప-
రము విమర్శించుకొనుట, యొక యాచారము కాలేదా?
కృష్ణునిపై సత్యకెంతో నధికారము లేనిది యీవిధముగా
విమర్శింపఁజాలదు.

పారిజాత కుసుమమును దెచ్చి తన కివ్వలేదని సత్య-
భామ యలుఁకబూని కోపగృహమునఁ జీకటింటిలో [illegible]
బిగించుకొని, ముడుచుకొని పరున్నది. గోవిందుఁడు రుక్మి-
ణికిఁ బూవు నిచ్చినాఁడే కాని, సత్యను వలచుకొన్న గుండె-
లలోఁ బిడుగు పడినట్లగుచున్నది. సత్యకడకు రాకుండ నుండ-
లేక పోయినాఁడు. ఆమె భవనమునకు బయలుదేరినాఁడు.
భవనములో నెక్కడను సద్దు లేదు. తేలు కుట్టిన దొంగవలె
సద్దుచేయక సత్యకడకు వచ్చినాఁడు. చెలికత్తె సురటి పట్టు-
కొని వీచుచున్నది. అప్పుడే పారిజాతమును నంటివచ్చినాఁడు
కదా! ఆ పరిమళము భవనమంతయు వ్యాపించినది. ఆ దివ్య
సుగంధము మఱికొంచెము కోపకారణ మైనది సత్యకు.
కన్నీళ్లు కాలవలై కారిపోవుచున్నవి. వేడినిట్టూర్పు లెక్కు-
వయినవి. ప్రియురాలి కోపము మాన్పుటకు నెన్నో మాయ
మాటలాడినాఁడు. ప్రాధేయపడినాఁడు. కాని లాభము లేక
పోయినది. తుదకుఁ 'దప్పుక్షమింపు' మని యా సత్యకాళ్ల
మీఁదఁ బడినాఁడు. అప్పుడు

"జలజాతాసన వాసవాది సురపూజాభాజనం బై తన
ర్చు లతాంతాయుధు కన్నతండ్రి శిరముచ్చో వామపాదంబునం

దొలఁగం ద్రోచె లతాంగి, యట్లయగు నాథుల్నేరముల్సేయఁబే
రలుకం జెందినయట్టికాంత లుచితవ్యాపారముల్నేర్తురే"॥
(పారిజాతాపహరణము)

ఆహా! సత్య కెంత గర్వము. మానవ మాత్రుల దృష్టిలో సత్యభామ గర్వియె. కాని యారసికుని దృష్టిలో సత్యభామ ప్రణయ సుందరి. ఆ రసికుని కామె కాలి తన్ను పూలచెండు దెబ్బవంటిది. ఆ దెబ్బతో నా కుహనా గోపాలుని మెయి గగుర్పొడిచినది. యుద్దీపిత మన్మథ రాజ్యాభిషిక్తుఁడైనాఁడు. 'తన జన్మ పావనమైన' దనుకొని నాఁడు.

అంతటితో నాఁగలేదు. 'చిగురు వంటి నీ పాదము, ముళ్ళల వంటి నా పులకాగ్రముల దాఁకి నెంత బాధఁ జెందితివో' యని సత్య వామపాద తాడనమునకుఁ గాదుకాని యామె పాదపల్లవమున కేమైన నొప్పి కలిగినదేమో' నని కృష్ణుఁడు బాధఁజెందినాఁడు. ఈమాటలకు సత్య లొంగునా? అనఁగలిగినమాటలన్నియు ననినది. జంకుగొంకులేక వెక్కసమంతయు వెళ్ళఁబోసినది. కృష్ణుఁడు కుక్కిన పేనువలె కిక్కురు మనలేదు. సత్యభామ యింతగా దూషించు చున్నను, కొంటె కృష్ణున కా దూషణములన్నియు భూషణములవలె శ్రవణానందము గొల్పినవి. ఆమెను నిండుఁ గౌఁగిట జేర్చి బుజ్జగించి మునువెక్కుల బాఱు కన్నీరు కరంబునం దుడిచి, పారిజాతమును,

"వామలోచన! నీ కేళివనములోనఁ
జలువ వెదచల్లు చెంగల్వకొలని కెలన
సరస కర్పూరకదళికా తరుల నడుమఁ
బెరటిచెట్టుగ నాటింతుఁ బెంపుగనుము"

అని యనునయించు నంతవఱకు సత్య తన గరువ మును గోపమును మానలేదు. సత్యభామ సరసాలాపములతో సాదరముగా బుజ్జగింపఁబడిన తరువాత తన దగ్గఱకు వచ్చిన నారదునకు సగౌరవముగా నాతిథ్యమిచ్చి సత్కరించి, 'ధన్యవు' అని వానిచే దీవెనలను గూడఁబొందినది. అంతకు ముందే కదా! ఆ దివ్యమునీంద్రుని పైఁ గోపావేశములను గురిపించినది సత్యకోపము తృణాగ్నివంటిది కాఁబోలు. పట్టి యమాయకు రాలు. 'నీయంతటివారు లే' రనిన నంతలో చెందము కొండంతదైన యాగ్రహితఁ బెంచును, అట్టి యమాయకురాలు కాదు సుమా! ఒకరిని మించిన వివేచనా శక్తులున్నవి. కల్లకపట మెఱుఁగని సత్యసంతుష్టురాలు. గోడచాటున గుసగుసలు, నస నసలు నారీమణులకు నైజమైనను సాత్రాజితికి మాత్రము వెగటు గొల్పును. అనవలసిన నాలుగు మాటలు ప్రత్యక్ష ముగా ననును గాని యెందు దాపరికము నుంచదు.

చెవులకు వెక్కసముగ వచ్చు శృంగారమును వర్ణించు దక్షిణాంధ్రయుగమున వెలసిన 'సత్యభామా సాంత్వనము'లో సత్యాకృష్ణులు లౌకికమానవ మూర్తులుగా శృంగార దేవ తలుగాఁ జిత్రింపఁబడిరి. ఆదే యుగమున వెలసిన చేమకూర

వేంకటకవి తన 'విజయ విలాసములో' సత్యభామ బూర్తిగాఁ జిలిపి పిల్లగాఁ గొంటెకృష్ణునిగాఁ జిత్రించినాఁడు.

యతివేషములోనున్న యర్జునుఁడు తనకు శుశ్రూష చేయుచున్న సుభద్రకు 'తా నర్జునుఁడ నని, గాంధర్వ వివాహ మాడు'మని తన యనురాగమును దెల్పి, యడ్డగించును. సుభద్ర కన్య కదా! భయపడి, మాయమాటలు చెప్పి తప్పించుకొనివచ్చి యింటికడ నొంటరిగాఁ బండుకొని, విజయుని దలఁచుకొని విరహతాపము జెందును. ఈ విషయము సత్యకు ముందుగాఁ దెలియును. ఆమె విరహచిహ్నములు గని, వదినెలెల్లు గేలిచేసిరో తిలకింపుఁడు.

'ఏమి తలచుకొనినావో పాపము నీశరీర మంతయుఁ బులకరించిపోయిన' దని మిత్రవింద మేళములాడినది. 'ఇది వఱకువలె మనసిచ్చి మాటాడుట లేదు. నీదృష్టి యెక్కడనో యున్నది. పోనిమ్ములె' అని కాళింది పరిహాసము చేసినది. 'ఈమధ్య చెలికత్తెలు పెండ్లికథలు చెప్ప చెవియొగ్గి వినుచున్నావు. నీ మనస్సులో నేదో యున్నదిలే'యని భద్ర గేలి చేసినది. 'నీమొగములో వలపువాసన లీనుచున్న'వని సుదంత వేళాకోళము చేసినది. సుభద్ర విరహమునుజూచి జాంబవతి నవ్వినది. లక్షణ సరసమాడినది. 'ఎందుకా ముద్దరాలి నావిధముగా గేలిచేసి బాధపెట్టెద' రని రుక్మిణి వారిని వారించినది. రుక్మిణి యెంత పెద్ద మానిషియో చూడుఁడు.

(ఇంతమంది యిన్ని విధములుగాఁ బరిహాసమాడ చిట్టిమఱదలు మోహంపు జిన్నెలెఱిఁగి సత్యభామ కన్నుగీటినదట.

ఆహా! సత్యభామ యెంత చిలిపిది. ఎవరికేదో చిన్నట్లు వారు మెచ్చికమాటలాడ విని యా యెలజవ్వాని సుభద్ర సిగ్గుతో నూరక యుండగా

"క్రాఁగి యున్నది మిగుల నంగంబుమూడఁ
గలవరించుచునున్నది, కలదొ యేమొ
సోఁకు డల్లసన్యాసికె చూప నలయు
భామ'నని పల్కె నా సత్యభామ నగుచు"

(విజయవిలాసము)

ఈవిధముగా ముద్దులమఱదలిని వేళాకోళముచేసి నోడించి నది. ఆమె కలుపుగోలుతనము, చిలిపితనము, రసికహృదయము, వాక్చాతుర్యము నెఱుంగుటకు నీ వాక్యమొక్కటి చాలదా? పదివేల మాటలేల? అంతటితో నాగలేదు.

"ఈ లీల నుండ మనమిఁక
మేలము లాడంగనేమి మిడిమేలమొ యం
చాలో సత్య సుభద్ర హి
తాళుల కిసుమంత యారహస్యముఁ దెల్పెన్"

(విజయ విలాసము)

పైకి బెగ్గమానిసివోలె యెంత మృదుమధురమైన వ్యంగ్య భాషణము లాడినది. క్రాఁగుటయన మన్మథతాపము. కలవరించుటయన రాత్రింబవ లర్జునుని తలచుకొనుట. ఈవిధముగా నుండుట గాలియట. ఈగాలి (సోఁకుడు) ని పారద్రోలుట కల్ల సన్యాసియే (అర్జునుఁడు) సమర్థుఁడట. అందుచే నతనికే

చూపవలయు నట. ఈసోకుడుతో సుభద్ర బాధచెందుచు నుండ నేలము లాడుట సమంజసముకా' దని తక్కినవారిని నివారించుచుఁ దానొకప్రక్క రహస్యమును సుభద్ర హితాళుల చెవులలో నూదినది. సరసత్వమన్న సత్యకెంత మక్కువో స్పష్టమగుచున్నది.

సత్యభామ యింటి కేతెంచి నారదమహర్షి యాడిన మాటలంబట్టి సత్య యెంత దిట్టయో విశదమగును.

"అని కైనం బతినిన్నుఁబాసి చనెనో పాళింబు ప్రాణంబుగా
నినుమన్నింపఁడో నీమనోరథములన్నెయ్యంబుతోఁ జేయఁడో
చనవుల్నీవలె నెవ్వరేఁగనిరో నీసౌభాగ్య మింతంతయే
నినుఁబోలంగల రబ్జగంధు లన వింటే యెందు సాత్రాజితీ"

(పారిజాతాపహరణము)

ఈ మునివాక్యలంబట్టి కృష్ణుఁడు సత్యభామా విధేయుఁడనియు నట్టి జగదేకమోహనాకారుని లోబఱచుకొనిన సత్యభామ యొక్క యసదృశమైన సౌందర్యము, రసికహృదయము, నూహించుట కవులకే చెల్లినదికాని సామాన్యుల కతీతమని విదితమగు చున్నది.



"భారతీయ నాట్యకళ - వికాసము"

లలిత కళలలో నాట్యకళ ప్రథమ గణ్యము. ప్రకృతి సౌందర్యమును జూచి పరవళ్ళు ద్రొక్కు ప్రాక్తనమానవుని హృదయమున, నావిర్భవించిన భావచైతన్యమును వ్యక్తీకరించుటకు, తాళ లయాన్వితముగాఁ దాను సల్పిన శరీరావయవ విక్షేపమే నృత్తమైనది. అంతమాత్రమున సంతుష్టిఁ జెందని వానిహృదయము, నోటితో నాలాపించుచు, భావానుగుణముగ నభినయము చేయ మొదలిడెను. అట్లు కదము ద్రొక్కుచు, పదము పాడుచు, నభినయించు వాని కృషియే నాట్యమైనది.

భావప్రదర్శనముచే రసోత్తేజమును గలిగించుట నాట్యకళకుఁ బ్రధాన లక్షణము. ఆసక్తిగల ప్రేక్షకుని హృదయమును రంజింపఁజేయని, కళ-కళకాదు. అది కళకు, కళంకమే యగును. ప్రదర్శకుఁడు బూర్తిగాఁ గళలో నిమగ్నమై, కళాసత్యమును బ్రేక్షకులకుఁ జూపి నపుడే ప్రదర్శకుఁడు ధన్యుఁడగును. కళకు జీవము కల్గును. ప్రేక్షకుఁ డానందము బొందును.

నాట్య, నాటక కళలలోభావము వ్యక్తము కానిచో రస ముద్భూతము కాదు. రసోత్పత్తిలేనిచో ప్రేక్షకు లానందింప లేరు. కావున నటకు లౌచిత్యానౌచిత్యముల నెఱిగి

చతుర్విధాభినయముల సాహచర్యముచే సరసత్వమును గలిగించుటకుఁ బూనుకొనెదరు.

భారతీయకళలు వాస్తవికత్వము కంటె నాదర్శత్వమున కెక్కువ ప్రాధాన్యమిచ్చెను. వాస్తవికత్వ మనఁగా లోకధర్మము. ఆదర్శత్వ మనఁగా ధర్మోపదేశము. విషాద వియోగములకు నెలవైన లోకధర్మమును దిరిగి కళలో ననుభవించుటలో జీవితమున కుత్తేజమే మున్నది? అందుచే నాదర్శవంతమైన ధర్మోపదేశమును బొంది, లౌకిక కష్టములను మఱచి, యానందించి, జీవితమును సుఖవంత ముగా మార్చుకొనుటకు నిర్దేశింపబడినవి భారతీయ కళలు. ఆ ధర్మోపదేశము ప్రత్యక్ష శబ్దార్థములతోఁ గాక భావాత్మకమైన ధ్వని ప్రధానమై యుండును. క్షేత్రయ్య పదములు, జయదేవుని గీతములు ధ్వని ప్రధానమైనవి. అవయవ విక్షేపముచే, గోపికలు గోపాలునిపై జూపిన భక్తి, శృంగార భావములు ప్రేక్షకుల మనసున హత్తుకొనునట్లు నటించుట నర్తకుల కర్తవ్యము. శ్రీకృష్ణపరమాత్మను దెలిసికొనుట యుందలి ధ్వని.

భారతీయ నాట్యకళ, ప్రాచీనకాలమునుండియు, మత, ఆధ్యాత్మిక తత్వనిబంధనముల సంబద్ధమై పెట్టుకొని వర్ధిల్లినది. అట్లే నాట్యకళ నాధారము చేసికొని, మన మతములు కూడ విలసిల్లినవి. బ్రహ్మసాక్షాత్కారముచే బ్రహ్మానందమును గలిగించి, మోక్షసాధనమునకు మూలమైనది భారతీయ నాట్యకళ. మోక్షసాధనమునకు మూలమాయుండుటచేతనే భార

తీయ లీకళను గొప్పగాఁ బోషించిరి. దేహాత్మల కైక్యముము నిర్దేశించి, సత్సాయుజ్యమును సంపాదించుకొనుటకుఁ దోడ్పడునది నాట్యకళ. అట్టి నాట్యకళ నీజగమునకు మొట్ట మొదటఁ బ్రదర్శించి, చూపినది పరమయోగి, జగన్నాటక సూత్రధారియగు పరమేశ్వరుఁ డని కొందఱిభావము. భారతీయ తత్త్వశాస్త్రము, మతసిద్ధాంతములు తెలియని వారికి, భారతీయ నాట్యకళ యవగాహనమగుట దుర్లభము. అనంతమైన భావసంపద – అపారమైన శిల్పచాతుర్యము, నిగూఢమగు ధర్మోపదేశ మిందు నిండి యుండును. తననుండి విడిపోయి వివిధరూపములు ధాల్చిన, భిన్నవిభిన్నమైన జీవాత్మలను దిరిగి తనపరమాత్మలో నైక్యపఱచుకొనుటకు, శ్రీకృష్ణపరమాత్ముఁడు బృందావన నృత్యము చేసెను. ఆ పరమాత్మను సందర్శించుటకు శ్రీకృష్ణుని జుట్టుచేరి గోపికలు రాసక్రీడ యొనర్చిరి. అట్టి గోపీగోపాలుర నృత్యమే నాట్యకళకుఁ బ్రారంభ మనియు, దానిని భరతమహర్షి భూలోకమునకుఁ దెచ్చెననియు, నాధ్యాత్మిక తత్త్వవాదుల మతము. ఈ పరమ సత్యము క్రొత్త వారికి దురవగాహనమే గదా!

దేవతల ఆదరాభిమానముల చూఱఁగొనుటకై నాట్యశాస్త్రమును వ్రాసి, భరతమహర్షి యొకానొక తరుణమునఁ బార్వతీపరమేశ్వరుల యెదుటఁ బ్రదర్శించెను. సర్వజ్ఞుఁడగు పరమేశ్వరుఁడు భరతుని కళాకౌశల్యమునకు ముదమునంది, తన ప్రమథగణములో మిక్కిలి ప్రసిద్ధ నర్తకుఁడైన 'తండు'ని బిలచి తన జగన్నృత్యమును మహర్షికి నుపదేశింపు'

మని యాజ్ఞాపించెను. అప్పుడు 'తండు'నిచే నుపదేశింపఁబడి నది. కావున 'తాండవనృత్య' మనిరి. అదేసమయమున జగన్మాతయగు పార్వతీదేవి, తనకుఁ దెలిసిన నృత్యమును అనిరుద్ధుని భార్యయగు ఉషాదేవికిఁ దెల్పెను. ఆనృత్యమునే 'లాస్య' మనిరి. ఉషాదేవి ద్వారకానగర స్త్రీలకు నేర్పెను. అట్లు క్రమముగా 'లాస్య' నృత్యము దేశమంతయు వ్యాపించె నని పురాణగాథలు వాకొను చున్నవి.

పురాణముల కంటె నతిప్రాచీనములైన ఋగ్వేదాదు లలో నాట్యకళఁ బ్రస్తావింపఁబడినది. జైమినీయ బ్రాహ్మ ణములో (11, 42-44) నృత్య, సంగీత, వాద్యములను, సుగంధములను, అప్సరసలను గుఱించి యొకచక్కని వర్ణన కలదు. దీనిని బట్టి వేదయుగములో స్త్రీలు వినోదమునకై నాట్యమును నేర్చుకొనెడు వారని స్పష్టమగుచున్నది. కాని మహాభారత కాలమునాటికి, నాట్యకళ కొక ప్రత్యేకత వచ్చి నది. విరాటుని కొలువులో అర్జునుఁడు, బృహన్నల వేష మున నచ్చటి యంతఃపురస్త్రీలకు సంగీతనాట్యములు నేర్పి నను బట్టి, యీకాలమున నాట్యకళ, కొందఱికి వృత్తిగా నున్నట్లు దోచుచున్నది.

'మొహంజదారో' పట్టణ త్రవ్వకములలో బయల్వెడ లిన, యొక కంచు విగ్రహమును బట్టి, క్రీ. పూ. రెండు మూడు శతాబ్దములనాటికే భారత దేశములో నాట్యకళ మహోన్నతస్థితిలో నున్నట్లు తెలియు చున్నది. అది దిగం బరమైన యొక నర్తకి స్వరూపమును దెల్పు విగ్రహము. ఆ

విగ్రహమును బరిశీలించిన పెద్దలు, ఈ కాలమున నాట్యకళ, మతసాహచర్యముతో వర్ధిల్లిన దని వ్యక్తపఱచిరి. జాతక కథలలో సంగీత నాట్యములగుఱించి చాలనిదర్శనములు గలవు రాజులు పూర్తిగ మద్యమును సేవించి, నాట్యకర్త్రులతో సరససల్లాపము లాడుచు, వినోదముగా వనవిహారములు సల్పు చున్నట్లనేక కథలలో వర్ణింపఁబడినది. క్రీ. పూ. వాఁడగు పాణిని తన వ్యాకరణ శాస్త్రములో 'నృత్' ధాతువును గుఱించి వివరించుచు, శిలాలిన (Silalin) 'కృశాశ్విన్' అను వారల సూత్రములను జేర్కొనెను. ఇందుచే నాట్యకళ, దేశములో నప్పటికిఁ గొన్ని శతాబ్దములకుఁ బూర్వమే గొప్ప ప్రసిద్ధిలో నుండి యుండవలెను. వీనిచో నాట్యగ్రంథములు వెలువడవు. లక్ష్యమును బట్టియేగదా! లక్షణ మేర్పడ్డ మగును.

కౌటిల్యుని కాలమున రాజులే స్వయముగా నాట్య కర్త్రులకు జీవనోపాధిని కల్పించి పోషించు చున్నట్లు తెలి యును. నర్తకీ—అభిసారికలకు భేదమున్నట్లు కౌటిల్యుఁడు వివరింపలేదు. అనఁగా వేశ్యలే సంగీత, సాహిత్య, నృత్య, వాద్యములు నభ్యసించి, పాలక పాలితులను సంతోష పఱచెడివారు. మాన్యులు నాట్యకళ నొక పవిత్ర శాస్త్రముగా భావించి, పోషించిరి.

(క్రీ. శ. మొదటి శతాబ్దములో భరతుఁడు నాట్య శాస్త్రమును సంస్కృతమున రచించినట్లు చరిత్రకారు లూహించు చున్నారు.) అందు సంగీతసాహిత్యం, నాట్యం

నాటకములు, రససిద్ధాంతము, రంగస్థలములను గుఱించి సవివరముగాఁ జెప్పఁబడినది. అప్పటికి భారత దేశమంతయు నాట్యకళ గొప్పప్రసిద్ధిలో నుండి ప్రజలచేఁ బ్రస్తుతింపఁబడి యుండెను. లేనిచో నదే, శతాబ్దములో దక్షిణ భారతమున తమిళభాషలో 'శిలప్పదికారము' వెలువడి యుండదు. 'శిలప్పదికారము'లో నాట్యశాస్త్రములో వలె సంగీత, నాట్య నాటకలక్షణము లన్నియు నుదహరింపఁబడియున్నవి. ఈ కాలమున రాజులు, నర్తకిరాండ్రి నెంత గౌరవమర్యాదలతోఁ బోషించిరో, వారి కెట్టి పారితోషికముల నిచ్చిరో, నాట్యకళ కెంత ప్రాధాన్యమున్నదో, 'శిలప్పదికారము'లో నొక గాథ తెల్పును.

'మాధవి' యను బాలిక సప్తవర్షములు ఘోరతపస్సు వోలె, దీక్షతో నృత్యమునునేర్చి, గొప్ప ప్రావీణ్యమును సంపాదించి, పాలకునెదుటఁ బ్రదర్శించెను. ఆనృత్యములో బంగారుతీగె వలె మెఱయు నామెను, ఆమె నృత్యనైపుణ్యమును గాంచి రాజువేనోళ్ళఁబొగడి 1008 బంగారు నాణెములను గూర్చిన, పచ్చని పూలదండ నామెకుఁ బారితోషికముగా నొసంగెను. మాధవి యాదండను తన దాసికి నిచ్చి, 'దీని నెవరు గొనెదరో వారు తనకు భర్తయగు'నని చెప్పి దాసిని నొక రాజవీథిలో నుంచెను. ఆ మాలను 'కోవలన్' అను నొక సంపన్నగృహస్థుఁడు 1008 బంగారునాణెముల నిచ్చి కొని, మాధవి సౌందర్య- ప్రణయానురాగాదరములకుఁ బాత్రుఁడై, నాట్యకళకు దాసుఁడై, తన భార్యాబంధువులను గూడ మఱచి యామెతోఁ దనివిఁ జెందెను.

దీనినిబట్టి యాకాలమున నాట్యకళ కెంత ప్రోత్సాహ ముండెడిదో వ్యక్తమగు చున్నది.

వాత్స్యాయనుఁడు తన కామసూత్రములో చతుష్షష్టి కళలను పేర్కొనెను. సామాన్యముగా నీ కాలములో రాకుమారితలు సర్వకళలను సాధనము చేసెడివారు. సహస్ర సతీ సమేతుఁడయినను, రాజు, సర్వకళాసంపాదకియగు నొక్క భార్యకు 'దాసోహమ్మననలసినదే'నని వాత్స్యాయనుఁడు వచియించెను. అందుచే నీ కాలమున కళాకారుల కెట్టి విలువ యున్నదో వ్యక్తమగుచున్నది.

కవికులగురువగు కాళిదాసు తన మాళవికాగ్ని మిత్రములో నాట్యకళకు, నాట్యాచార్యులకు గొప్పకీర్తిని దెచ్చెను. మాళవిక తన నృత్య నైపుణ్యముచే రాజును వశ పఱచుకొనుటను బట్టి స్త్రీత్వకుఁ బూర్వమే అతిసమ్మానితు లయిన నాట్యాచార్యులు, నర్తకు లున్నట్లు స్పష్టమగు చున్నది. మాళవిక రాజు ఎదుటకు వచ్చి, ముందుగా భావ గీతములనాలాపించి, తరువాత నా గీతార్థమును తన నృత్య ములో దెల్పెను. క్రమముగా నీనాట్యకళను దేవదాసీ లుపా సించిరి. దేవతోత్సవ సమయములఁ బ్రదర్శించి, ప్రజల మన్ననలను బడయు చుండిరి. విజయనగరరాజులు శృంగార లోలురై దేవదాసీలకు ప్రత్యేకముగా మడులు, మాన్యముల నిచ్చి పోషించి నట్లు చరిత్రలు ఋజువు చేయుచున్నవి. దేవ దాసీలను బోషించు నిమిత్తమై యా కాలమున వివాహము చేసికొనిన వారిపై సుంకములను విధించి నట్లు శాసనా

భారములు గలవు. విజయనగరరాజ్ఞులు సంగీతనృత్యములపై నత్యాసక్తి, అభిరుచులు గలిగి యున్నట్లు పోర్చుగీసు చరిత్ర కారుఁడగు పయిస్ (Paes) వ్రాతలనుబట్టి తెలియుచున్నవి.

నాట్యనాటకములకుఁ బ్రాచీనకాలమునుండియు సన్నిహితసంబంధము గలదు. పూర్వనాటకములఁ బరిశీలించినచో సంభాషణయేగాక అందుఁగల సంగీతనృత్యముల మీఁదను రూపకప్రయోజన మాధారపడి యున్నట్లు మనకు స్పష్టమగును.

తాళ లయాన్వితమైన చతుర్విధాభినయములు రెండింటికి నవసరములే. ప్రేక్షకుల హృదయమున రస, భావముల రేకెత్తించుట రెండింటియొక్క ముఖ్య ధర్మములు. ప్రేక్షకు లానందానుభూతితో తన్మయత్వమగుట వాని యంత్య ప్రయోజనము.

మన కుపలభ్యములయిన నాట్యగ్రంథములలో భరతుని నాట్యశాస్త్రము మొదటిది. నందికేశ్వరుని అభినయ దర్పణము రెండవది. నాట్యకళను గుఱించి రెండును నాధికారికములే. ఈ రెండింటిలోను ప్రేక్షకున కుండవలసిన ధర్మములు నిర్దేశింపఁబడినవి. పామరుఁడు కళాసౌందర్యమును గాంచఁగలఁడే కాని కళాసత్యమును గుర్తింప లేఁడు. అందుచేఁ బ్రేక్షకునకుఁ గూడఁ గొంత కళామయజ్ఞాన మవసర మని యభివ్యక్త పఱచిరి.

భారత దేశమున నాదికాలము నుండియు, పట్టాభిషేక ములు, సాంఘికోత్సవములు, దైవోత్సవములు, జన్మదినోత్సవములు, గృహప్రవేశోత్సవములు మున్నగు శుభసమయము లందు నాట్య నాటక ప్రదర్శనములు జరుపుట యొక యాచారము. ఆ ప్రదర్శనములకుగాను దేవదాసీలు ప్రత్యేకముగా రాజులచేఁ బోషింపఁబడు చుండెడివారు. ఇట్టి యాచారము నమరపురిలో నప్సరసలు జరుపుచున్నట్లు పురాణము లుద్ఘోషించు చున్నవి.

రంగస్థలమున నుండవలసిన కొలతలను గూడ నాట్య శాస్త్రము వివరించినది. రాజాంతఃపురములలోనె గాక సామాన్య ప్రజానీకమునకై బహిరంగనాట్యనాటకశాలలు కూడ క్రీస్తుకుపూర్వ ముండెడి వని స్పష్టమగుచున్నది. ప్రాచీనకాలమున నిర్మింపఁబడిన యొక 'నా ట్య శా ల' రాంఘుర్ కొండలలో 'సితాబెంగ' గుహాయందు బయల్వెడలి నట్లు కొందఱు చెప్పుచున్నారు. ఇందొక రాయిని ధనురాకారముగాఁ దొలచి, అందొక వేదికయు, ప్రక్కన వాద్యగాండ్రకు ప్రత్యేక నిర్మాణస్థలము, ప్రేక్షకుల కాసనములు, చక్కగా నిర్మింపఁబడినవి. దీనికి సమీపమున 'జోగిమర' గుహయొకటి కలదు. ఇది కేవలము నాట్యమును బ్రదర్శించు స్త్రీలకు విశ్రాంతి భవనముగా నుద్దేశింపఁబడి నిర్మింపఁబడినది. 'దేవదత్తు' డను నతఁడు 'సుతనుక' అను నర్తకిని బ్రేమించి, యామె జ్ఞాపకార్థ మీ గుహను నిర్మించి నట్లచట నొక శాసనము దెల్పుచున్నది.

భారతదేశములోఁ బ్రస్తుతము భరతనాట్యము, కథాకలి, కథక్, మణిపురి నృత్యములు గొప్ప ప్రసిద్ధిలో నున్నవి. ఇవిగాక గుజరాత్‌లో గార్బానృత్యము, సంతాలుల సంతాల నృత్యము, తెలుఁగునాఁటి కూచిపూడిభాగవతము మిక్కిలి ప్రసిద్ధిలోనికి వచ్చుచున్నవి.

ఇవి యాయా ప్రాంతీయవాతావరణములో విలసిల్లిన జానపద నృత్యములయినను పూర్వమునుండియు నాట్యశాస్త్రము ననుసరించి జీవమును పొందినవే యగుచున్నవి. భరతనాట్యమును శాస్త్రీయముగ నాదరించి యనుసరించినవారు తమిళదేశస్థులు. తమిళదేశములో భరతనాట్యమునకు శాశ్వతత్వముఁ జేకూర్చినది నట్టువనార్లు (ఆచార్యులు). వీరు నాట్యకళాపోషకులు. నాట్యశాస్త్రమును గూలంకషముగా నప్పఁజెప్పగల సమర్థులు. ఒక శతాబ్దము క్రిందట తంజావూరు సోదరులగు పొన్నయ్య, వడివేలు పిల్లాయ్ అను వారలు నాట్యకళ నుద్ధరించినవారిలోఁ సుప్రసిద్ధులు. వీరు గొప్ప సంస్కృతపండితులు. నాట్యకళారాధకులే గాక వీరు కళాసంస్కర్తలు. వీరి శిష్యప్రశిష్యు లెందఱో నేటికి నీకళ నారాధించుచున్నారు. ఆంధ్రదేశములో నటరాజ రామకృష్ణునివలె తమిళనాడులో మీనాక్షిసుందరం పిల్లాయ్, ఉదయశంకర్ ప్రస్తుతనాట్యకళా ప్రదర్శకులలో సుప్రసిద్ధులు.

మొదట భరతనాట్యము స్త్రీల కుద్దేశింపఁబడినది. కాని నేఁడు స్త్రీ పురుషు లందఱు దీని నారాధించి, ఆస్వాదించు

చున్నారు. మొదట పురుషుల వేషదారి చూపినది 'రాంగోపాల్' అను కళోపాసకుడు. అతడు భరతనాట్యము నవగాహనము చేసికొని యాకళాసౌందర్యమును గ్రి[illegible] రూపమున నానందించెను. నేటి నాగరిక యువకులు సంగీత నాట్యముల నెఱింగిన నెఱజాణలనె వివాహమాడుటయు, నట్లే సంగీతనాట్యముల నెఱింగిన నందగాండ్రను స్త్రీలు వలచుటయు నొక యాచారమైనది.

కథాకలి నృత్యము నేటి కేరళరాష్ట్రములో నాచార ధర్మముల ప్రాతిపదికపై నుత్పత్తిల్లినది. దీనికి మొదట రంగస్థల ప్రాధాన్యమును గల్పించినది 'కొట్టారక్కర' రాజు. కాలికట్టు ప్రాంతములో 'కృష్ణానట్టమ్' అను ప్రాంతీయ జానపద నృత్య మమలులో నున్నది. దీనికిఁబోటిగా 'రామనట్టమ్' అను మఱొక విధమైన నృత్యము వెలసినది. ఇది నేడు కథాకలి నృత్యములో లీనమైనదని చెప్పుదురు. కథాకలి నృత్యము కేవలము మూకాభినయముతోఁ గూడినది. ఇందు సంగీతమునకుఁ బ్రాధాన్యము లేదు. కాని శబ్దార్థసూచకముగఁ జేయు నభినయమునకుఁ బ్రాధాన్యముగలదు. కథాకలినృత్యము వీర భయానకరస ప్రధానమైనది. ఇందు స్త్రీ లభినయము చేయుట దుర్లభము. స్త్రీ పాత్రలను బురుషులే, అభినయించెదరు. కాని నేడు స్త్రీ పురుషులందఱును గథాకలి నృత్యమును జేయుచున్నారు.

భరతనాట్యము నృత్యప్రధానముకాగ, కథాకలి, నృత్య నాటక ప్రధానమైనది. భరతనాట్యమున 'లాస్య'

నృత్యము, కథాకలిలో తాండవనృత్యమును ప్రసిద్ధములు.

'లాస్య' నృత్యము స్త్రీలకు, తాండవ నృత్యము పురుషులకు నుద్దేశింపఁబడినవి. కాని నేడు లాస్య నృత్యమును పురుషులు చేసినట్లె, తాండవ నృత్యమును స్త్రీలు చేయుచున్నారు. కథాకలినృత్యమును, మలబారు మహాకవి, ప్రసిద్ధ నటకుఁడగు వల్లతోల్, జక్కగా నుద్ధరించెను. ఇతఁడు 'కేరళ కళామండల' మను నొక సంస్థను స్థాపించి, కథాకలి నృత్యము నర్వాచీనపద్ధతిలో సంస్కరించి, ప్రాచ్య, పాశ్చాత్య దేశస్థులను గూడ మెప్పించెను.

'లాస్య' తాండవనృత్యముల సమ్మేళనమే కథక్ నృత్యము. ఇందు పాదవిన్యాసమునకుఁ బ్రాధాన్య మెక్కువ. తాళ లయబద్ధముగా నృత్యము చేయుచు రసోత్పత్తిని గలిగించుట యిందలి ప్రధానలక్షణము. కథక్ నృత్యమును ప్రసిద్ధికిఁ దెచ్చిన వారిలో 'కల్క' 'బింద' అను వారలు ముఖ్యులు. వీరి తరువాత కథక్ నృత్యమును నున్నతస్థితికిఁ దెచ్చిన ముఖ్యులలో అచ్చాన్‌మహారాజు, షాంబుమహారాజు పేర్కొనఁ దగినవారలు.

బెంగాలురాష్ట్రములో మణిపురినృత్యము మహాకవుల మన్ననలనుగూడఁ బొందినది. దీనిని రవీంద్రనాథఠాగూరు సంస్కరించి, అధునాతన పద్ధతిలో నడిపించెను. మణిపురి నృత్యము, ముఖ్యముగా రాధాకృష్ణుల లీలల నభివర్ణించును. బెంగాలులో వైష్ణవముగమున ప్రజ్వరిల్లిన చైతన్యుని మత ప్రభావమె యిందుకు ముఖ్యకారణము. కృష్ణుని రాసక్రీడ

మణిపురి నృత్యములోఁ బ్రధానపాత్ర వహించినదని చెప్ప వచ్చును. రాసనృత్యములో వైష్ణవ భావగీతములను గాని, జయదేవుని గీతములను గాని పాడుదురు. వాద్యనృత్య సమ్మేళనమేగాక, ఇందు ముఖ్యముగా 'పల్లవి' ప్రధానమై యుండును. మణిపురములో గాయకులు జేసిన మనోజ్ఞ విశిష్టమైన ప్రసిద్ధ నృత్యము 'లాయిహరోబా'. ఇది రాసనృత్యము కంటెఁ బురాతనమైనది. నిసర్గసిద్ధమైన భావాభినయములతో నిండి విలసిల్లినదై ప్రజల మనోరంజకమగు నృత్యములలో నిది యొకటి.

ఇట్టి భారతీయ నాట్యకళ [illegible] గాక, బర్మా, కంబోడియా, జావా, మొదలగు విదేశములు యందును నతి ప్రాచీనకాలమునందే స్థానము [illegible], యూరోపియ వాతావరణములోఁ [illegible]. జీవ, కాల, సాంఘిక వాతావరణముల [illegible] గా మార్పు [illegible], పూర్తిగా [illegible] నాట్య [illegible], [illegible] నాట్యకళకు మూలము అట్టి [illegible] ప్రత్యేక లోను భారతీయనాట్య [illegible] ప్రత్యేకస్థానము కలుగలేదు. సరికదా, ఉన్న [illegible] కొంతకాలము, జీవచ్ఛవముల వలె కృశించి పోయినవి. నేడు [illegible] ప్రభుత్వమువారు లలిత కళలను ప్రోత్సహించుచున్నది, ప్రతి సంవత్సరము కళాకారులకు, కళాపోషకులకు బహుమానములు, బిరుదములు నొసంగుట యేగాక, ప్రత్యేక కళాశాలలను స్థాపించి, లలితకళలకుఁ బునర్జీవము కలుగఁ జేయుచున్నారు.

ఇంక నవనవోన్మేషమైన భావతరంగడోలికలలో, భారతీయ లలితకళలు ఉజ్జ్వలములగుచు, ఉషఃకాలపు బాలభానోదయ కాంతివలె, ఈ ప్రపంచమున కాదర్శాచరణీయములు కాఁగలవని యూహింపవచ్చును.

(Indian dance by A. K. Majumdar- ఆధారముతో)

"కళ - నీతి"

కళయనఁగా నేమి? కళకు నీతి ప్రధానమా? లేక కళ కళకొఱకా? కళాప్రయోజన మేమిటి? ఇవి నేనిలో చర్చనీయాంశములు.

మానవుఁడు తన జీవితమును సుఖవంతముగను సుందరతరముగను జేసికొనుటకై చేసిన కృషియే కళ. సౌందర్యము నభివ్యక్తీకరించుట దీని ప్రాధాన్యధర్మము. లలితకళలు కేవల మానందదాయకములే కాని జీవితావశ్యకములుఁ గాదు. ఒక సుందరవస్తువు ననుభవించుట యుపయోగకళ. అనుభవింపకనే యానందించుట లలితకళయగును.

ఆత్మానుభూతికిఁ బ్రతిరూపము కళ. నిండుపున్నమి నాఁడు ప్రాగ్దిశాంతరాళమున నుదయించు నెలబాలుని యందచందములను జూచి యానందింపని మానవుఁ డుండఁ బోఁడు. వసంతమున సహకారపల్లవముల సాపేక్షకముగా నాస్వాదించి కమ్మని కలకంఠారావములతో నాలాపించు కోకిలమ్మగానమును విని యానందించి, యనుకరింపని రసికుఁ డుండఁబోఁడు. కావున మానవునకు సౌందర్యము నందున్న సహజాసక్తియే వాని యానందానుభూతికి హేతువగుచున్నది. చూచిన దానిని యనుభవించి, అనుభవించిన దానిని యానందించి, దానిని సమగ్రముగ భావసౌందర్యముతో నంతరంగభిత్తికపైఁ జిత్రించి, తిరిగి దానిని సాధనసంపత్తితో సృష్టించునప్పుడు కళయగును. అంతరంగకళ హృదయసంబంధి.

కాని బుద్ధి సంబంధి కాదు. అతిమేధావు లుండవచ్చును. అనిర్వచనీయ, అద్వితీయ విజ్ఞానఘనులు కావచ్చును. అంత మాత్రమున వారందఱు కళోపాసకులు కారు. కొందఱుండిన నుండవచ్చును. కళాసౌందర్యము నాస్వాదించి, యానందించి, తత్కళాకారుని భావసౌందర్యముతో సాహచర్యము నుబొందుట బుద్ధి విశేషమున జరుగు కృతి కాదు. సహృదయ, సాదర, సాభినివేశముల వలన జరుగు సంస్కృతి యని చెప్పవలెను. సామాన్యమానవుఁడు కళాసౌందర్యమును గాంచి అంతటితో తృప్తి చెందును. కళారాధకుఁడా సౌందర్యమును గాంచి తన్మయత్వము చెందుటయే గాక భావావేశముతో నొక ప్రతిబింబమును సృష్టించుటకుఁ బ్రయత్నించును. అదియే కళ.

కళాధర్మములను నిలబెట్టుట కళోపాసకుని విధ్యుక్త ధర్మము. సత్య, శివ, సుందరముల నేకత్వముగాఁ బోషించుట వాని యుద్దేశము. సామాన్య మానవునకు గోచరించునది బాహ్యసౌందర్యము మాత్రమే. కళోపాసకులు సత్య, శివ, సుందరములు – మూఁడింటిని గాంచి బ్రహ్మసాక్షాత్కారమునకుఁ దుల్యమగు బ్రహ్మానందమును బొందెదరు. ఈ భావమునే Quintilian అను పాశ్చాత్యకవి 'The learned understand the theory of art, the unlearned its pleasure' అను వాక్యములో వచించి యున్నాఁడు. కేవలము బాహ్యసౌందర్యమే ప్రధానముగల కళ, జీవము లేని శరీరము వంటిది. సత్య, శివ, సుందరములు – మూఁడును లీనమై యుండునపు డది సమగ్రమగు జీవకళతో నుట్టిపడు

చుండును. అందును ముఖ్యముగా సహానత్వ ముండిన కళ
కొక వింతవన్నె తెచ్చును. పాడిన పాటను తిరిగి పాడిన
వింతకు బదులు చింతగల్గును. అచ్చుయంత్రమున దీసిన
బొమ్మను వోలె, అందఱొకే విధముగాఁ జిత్రించిన చో
విచిత్రమేమున్నది. భావసౌందర్యములోను, రచనాసౌంద
ర్యములోను, రూపసౌందర్యములోను, ఒకక్రొత్త చైతన్యము
ఒకక్రొత్త జీవకళ, ఒకక్రొత్త సందేశము చిప్పిలుచున్నప్పుడే
నిజమైన కళాభివృద్ధి జరిగినట్లగును. కళలో ప్రతివిషయము
నను వైవిధ్యము గోచరించిననే గాని, సమాజసంస్కృతిలో
వైవిధ్యము గోచరింపదు. సంస్కృతిలో వైవిధ్యము
లేనియెడల సమాజము పురోగమింపక స్తంభించిపోవును. చిత్ర
మును జూచి చిత్రమును వ్రాయవచ్చును, వ్రాసిన కావ్య
మును వ్రాయవచ్చును. పాడినపాటను పాడవచ్చును
అందుచేఁ గళాకారుఁడు ధన్యుఁడు కాఁడు. తత్కృతియు కళ
కాదు. 'ఆత్మవేదనోన్ముఖమైన యంతరంగమున ప్రసరించు'
నస్పష్ట భావములకు విస్పష్టమైన రూపమును స్వీయముగా
వివిధభంగుల జిత్రించువాఁడే నిజమైన కళాకారుఁడగును.
తత్కృషియే నిజమైన కళయగును. అట్టి కళకు శాశ్వతత్వ
ముండును.

కళాకారుఁడు తనకళలోఁ బ్రకృతిలోని ధర్మతత్త్వము
నను పానముగా మేళవించి మానవకోటి కందించును. అప్పు
డానందము, చిత్తశాంతి, విజ్ఞానములతో సమాజము త్తేజ

మందును. ఆనందము హృదయవికాసమునకుఁ జిత్తశాంతి, విజ్ఞానములు బుద్ధివికాసమునకుఁ దోహదపడునవి

సమాజమును ధర్మపథ గామిగాఁ జేయవలయునన్న ఆనందము, చిత్తశాంతి, విజ్ఞానము లిచ్చు కళ లవసరము. ఈ మిషచేఁ గళాసౌందర్యమునకు భంగము కలిగిన, నది కళ కాదు. నీతి లేక ధర్మప్రతిపాదనము కళలో వ్యంగ్యముగ నుండవల యునే కాని వాచ్యముగ నుండరాదు. మహాకవు లెప్పుడును దమ రచనలలో నీతిని వ్యంగ్యముగ వాకొందురు. కాని ప్రత్యక్షపద్ధతిలో వచింపరు. ఒక వేళ నట్టి నీతి వచింపక పోయినను గళాభంజకము కాదు. కాని 'యుత్తమకళ' యని పించు కొనదు.

వ్యంగ్యముగఁ గాని వాచ్యముగఁ గాని నీతిబోధ కళకుఁ గళంకమనియు, కళాసౌందర్యమే ప్రధానమనియు, కళకు హృదయ వికాసమే ముఖ్యమనియు వాదించు నతివాదులు పాశ్చాత్యులలోఁ గొందఱు కలరు. వీరిది కేవలము రససిద్ధాం తము (**Aesthetic school**). 'కళ-కళకొఱకే సృజింపవల యును (**Art for arts sake-Victor cousin**). కాని, లోక నీతి కొఱకు కాదు. శిల్పనీతి ప్రధానమై యుండవలయును. అప్పుడే కళకుఁ బరిపూర్ణత్వము, శోభ వచ్చినట్లగు'నని స్పిన్‌గారన్, రూసో, విక్టర్ కజిన్ మున్నగు వారి వాదన. వీరిని జూచి ప్రాచ్యులు కొందఱు 'కళ-కళకొఱకే' యంచు తాళము వేయసాగిరి. వీరి సిద్ధాంతమును జాలమంది యంగీక రింపరు. ఇందుచే సమాజ ముత్తేజ, విజ్ఞానములలోఁ బరాగ

మింపక జడపదార్థము వోలె నిశ్చలమై పోవును. కళను శిల్ప నీతియే (సౌంగత్యమే) ప్రధాన మయినప్పుడు ఒకరికి రుచించిన సౌందర్యము మఱొకరికి రుచింపదు కదా? అప్పుడు దాని ప్రయోజనమేమిటి? స్త్రీకి కేశములు పొడవుగా నుండవలె [illegible] వోలె మెలికలు తిరిగి [illegible] నల్లగా నుండిన అట్టి సౌందర్యమునుజూచి కొందరు సంతోషింతురు. మఱికొ కొందఱు పొట్టిగా [illegible] చెప్పెదరు. 'కాప్రిని' జూచి కౌగలించుకొను వారు కొందఱుందురు. దొంగకు దొంగతనమును గురించి చక్కగా వర్ణించిన నచ్చదే సంతోషము. ధర్మమును వర్ణించిన చీకాకు పడును. [illegible] నికి పరమాత్మ వర్ణనమే రుచించును, గాని నాయికానాయ కుల శృంగారలీలలు రుచింపవు యుద్ధవీరులు యుద్ధవర్ణనమే ప్రస్తుతించును, కాని కరుణగాథను గాదు. కాబట్టి 'కళకు సౌందర్యమే ప్రధాన' మనుట కేవల మనౌచిత్యము అసహజ మును. సుందరముగా నున్నదని శిశువు అగ్నిని పట్టుకొని నట్లగును. ఇందువలన సమాజమునకు హానియేకాని ప్రయోజనదాయ కముకాదు. ఇందు వలన సమాజమునకుఁ దనకళద్వారా సందే శము నిచ్చువాఁడు కళాకారుఁడు. ఆ సందేశము సర్వకాల దేశ పాత్ర ప్రయోజనప్రదమై యుండును. కాని కొందరు కళ్ళా మాన, నిరభిమానములతో నిండియుండదు. నిరాశకు జనులు ఆశను, అజ్ఞానమునకు [illegible] జ్ఞానమును, భయమునకు బదులు-అభయము నిచ్చునట్టి సందేశమునిచ్చును. కళ స్వైర నిర్మాణము కాదు. అది వ్యక్తియొక్క ప్రజ్ఞావిశేషము.

కావున తన ప్రజ్ఞావిశేషముచే జనించుకళ సమాజమునకు, హృదయ, బుద్ధి, వికాసము లేక కాలమున నుద్బోధించునదిగా నుండవలయును.

కొందఱు కేవలము 'Philosphy first and poetry next' అను వితండవాదము చేయువారును గలరు. అనగా వీరికి ధర్మప్రతిపాదనమే ప్రధానమై యుండవలయును. హృదయవికాసము కంటె చిత్తశాంతి, విజ్ఞానములు వీరికి ముఖ్యములు. 'No poem ever makes me respect, its au hor, which does not in some way conveys a truth of philosphy' Lowell. ధర్మతత్త్వమును సత్యమును ప్రతిపాదింపని కవిపైగాని, ఆ కవికృతమగు పద్యముపైగాని నాకెప్పు డిట్టి గౌరవభావము లేదని వీని యుద్దేశము. ఇట్టి తెలివికుం జెందినవారే కాలరిడ్జి, బ్రౌనింగు, మున్నగువారు.

టాల్‌స్టాయ్, అర్నాల్డు, మున్నగువారు శిల్పనీతి - లోకనీతికంటె భిన్నము కాదని స్పష్టపఱచినారు. (Artistic beauty is not different from moral beauty -Tolstoy) లోకనీతిని పోషించుటయన శిల్పనీతిని బోషించుటయే యగును. కావున మానవజీవిత పురోగమనమునకు రెండును ముఖ్యములె యని వీరి యుద్దేశము.

ప్రత్యక్షముగా సంఘనీతికి విరుద్ధములుగా గోచరించి నను కళలో, తత్త్వానాకాంక్ష గొద్దియో సత్యము నిమిడ్చియే యుండును. పరస్త్రీత్వంగా నీచములు వినుటకు వెగటుగా నున్నను, కృష్ణపరమాత్మ నుపాసించుట, అపరమాత్మను

సాక్షాత్కరింప జేసికొని, బ్రహ్మానందమును బొందుట యిట ప్రధాన కర్తవ్యము. పరదార నపహరించుట పాపమని, ప్రాణాంతక మని బోధించుటకే జానకీరాముల, వాలీసుగ్రీవుల కథలను మహాకవులు చేపట్టిరి. అన్నదమ్ముల యాస్తి నపహరించుట వినాశహేతు వని సందేశ మిచ్చుటకే భారతము బయలుదేరినది.


కావున మహాత్ములు వ్యర్థముగాఁ దమ ప్రజ్ఞను ధార పోయరు. 'విశ్వశ్రేయః కావ్య' మనినట్లు, సమాజ శ్రేయస్సునకే తమ శక్తి నుపయోగించెదరు. కళ వలనఁ గలుగు సంఘసంస్కారమును బట్టి యా కళాకారుల స్థానము నిర్ణయింపవచ్చును. ఈ సూక్తినే ఎమర్సన్ ఇట్లభివ్యక్తీకరించెను. 'Great poets are judged by the frame of mind they induce in us' ఎవనికైన కళాపరిశీలనము వలనఁ జిత్తసంస్కారగుణమునకు బాధలు, పరిస్థితి పగులుగాఁ దయా స్తైన్యచో వారి గ్రహణేంద్రియములలోఁ (senses) గాని, పరిశీలనాపుష్టి లోఁగాని ఏవిధమా లోపమువాటిల్లినను. మహా కళాకారు లెన్నటికిని సౌశీల్యమును బోధింపరు. నీతిదాయకము గాని కళ, రసానందభరితము కాదు. అందుచే నాభాసమే కాని రససిద్ధి కలుగదు. అట్టి కళాజీవితము బుద్బుదప్రాయము. వేల సంవత్సరములనాటి 'అజంతా' చిత్రములు, 'ఎల్లోరా' శిల్పఖండములు, నాగార్జునకొండ కడ బయల్పడిన విగ్రహములు, మధుర, మహాబలిపురము, కంచి, కాళహస్తి, మున్నగు పట్టణముల యందు మహారాజులు దేవాలయముల

యందుఁ బోషించిన శిల్పమును జూచి, నేటికిని దేశ విదేశ ప్రజలు తన్మయత్వముతోఁ బ్రస్తుతించుటకుఁ గారణమేమి? ఆ నాటి కళలలో నాటి సంఘసంస్కృతి యంతయు నిండి నిబిడీకృతమైయున్నందుననే. ఒకనాటి జాతియొక్క ఉత్కృష్ట, నికృష్ట దశలకు శాశ్వతత్వమును జేకూర్చునది యీకళలే. పూర్వ కాలములో భారతదేశపు సంస్కృతి యెంత మహోన్నత స్థితిలో నున్నదో, ఈ కళలు నిరూపించుచున్నవి. పాశ్చాత్యు లనేకులు వీనిని జూచి 'భారతీయ సంస్కృతి అతి పురాతన కాలముననే అతి మహోత్కృష్ట దశను బొందిన' దని వాకొనిచ్చిరి.

కళ యెంత ధర్మప్రతిపాదనము చేసిన నాటి జాతీయ జీవితమంత యుత్కృష్ట దశలో నుండును. నీతి ప్రతిపాదనములేని కళాభివృద్ధి జాతీయ జీవనమునకుఁ గళాహీనమగు కృష్ణపక్షము వంటిది. కావున కళారాధకులు నవనవోన్మేషమగు భావచైతన్యముతోఁ [illegible]ముతో, ధర్మప్రతిపాదనముతోఁ గళ [illegible] ఘటించిన, నాటి సమాజము చైతన్యసహితమై సర్వసంస్కృతి స్వరూపమై దేవనది వోలె పవిత్రమై సెలయేఱువలె [illegible] విస్తృతమై [illegible]. నీతి లేని కళాజీవితము [illegible] లేని భార్యతో సంసార జీవితము వంటిది. సమాజమునకు తేజము చైతన్యములను గలిగించి తారాపథమున నడిపింపవలయునన్న ఆపనికళాకారులే చేయవలయును.

"కార్యేషు దాసీ, కరణేషుమంత్రీ, రూపేచలక్ష్మీ
క్షమయా ధరిత్రీ
భోజ్యేషుమాతా, శయనేచ రంభా షట్కర్మయుక్తా ఖలు
ధర్మ పత్నీ"

అనినట్లు భర్తకు ధర్మపత్నివలె సమాజమునకుఁ గళ సేవచేయవలయును. సమాజ మిటు ఇహలోక సుఖ సౌందర్యములును, అటు పరలోక పరబ్రహ్మను గాంచి తరించుటకు మార్గము కళయేకదా! కళ-కళకొఱకేగాక, నీతిప్రధానమై యుండినపుడా మార్గము సిద్ధించును. అప్పుడే సర్వజన శ్రేయోదాయకమై, సర్వదేశసౌభాగ్యము, సార్వకాలికమునై విలసిల్లును.



'భారతీయ సంస్కృతీ సాహిత్యములు'

ప్రపంచములో నే జాతికి నే దేశమునకు లేని సంస్కృతీ సాహిత్యములను భారతదేశ మతి ప్రాచీనకాలముననే గడించి యున్నతోన్నతమైన స్థితిని బొంది ప్రాచ్యపాశ్చాత్య, పరిసర, దేశములకుఁ బరమాదర్శప్రాయమై, యనుసరణీయమై ప్రసిద్ధిని బొందినది. అట్టి యుత్కృష్టమైన సంస్కృతీ సాహిత్యములఁ జాటుట కతి ప్రాచీనములయిన వేదములు, వేదాంగములు, హారప్పా, మొహంజదారో పట్టణములయునికి, పురాణములు, రాజశాసనములు, బౌద్ధస్థూపములు, వి దే శ యా త్రి కు లు రచించిన గ్రంథములు, మున్నగునవి మన కాధారములు.

నేటికి నార్యసంస్కృతిని జాటుచు హైందవధర్మము లకు మార్గదర్శకములునై యొఱరారుచు, ప్రాచీనములు, పవి త్రములునైన వేదములు మనకుఁ బ్రమాణములు. అనేకసంప్రదాయములచేతను భిన్నవిభిన్నములయిన సంస్కృతులతోడ నస్తవ్యస్తమగుచున్న భారతజాతి నేడు కూడ వేదములను బూజ్యభావముతోఁ బ్రస్తుతించు చున్నది. 'తిలక్' మహాశయుఁడు జ్యోతిర్గణితముల నాధారముగాఁ గైకొని వేదములు క్రీ. పూ 6 వ. శ నాటి'వని విశదీక రించెను. పాశ్చాత్యకవి, ప్రొఫెసర్ వింటర్నిట్జ్ 'వేదములు క్రీ. పూ రెండు మూఁడు శతాబ్దములలో వెలువడిన'వని వ్యక్తపఱచెను. 'వేద మీశ్వరకృత సాహిత్య మనియు,

సృష్ట్యాది నిది యుదయించెననియు, మహర్షి దయానందుల, సాయణ భాష్యకారుల మతము. నేనకాలమునాటి మన సంస్కృతీ సాహిత్యములతో తుల్యముగు ప్రాచీన సంపాదనము పాశ్చాత్యులకు లేదు. గత శతాబ్దమునుండి పాశ్చాత్య విద్వాంసులు మన ప్రాచీనభారతీయ సంస్కృతీ సాహిత్యముల నవగాహనము జేసికొని నేనో ప్రపంచమునకుఁ జాటుచున్నారు. డాక్టరు హెచ్. హెచ్. విల్సన్, ఋగ్వేదము నాంగ్లమున ననువదించి గొప్పగా స్తుతించెను. 'రోజన' యను విద్వాంసుఁడు ఋగ్వేదములోని ప్రథమాష్టకమును 'లాటిన్' భాషలోని కనువదించెను. అనేకులు మనశాస్త్రముల నవగాహనము చేసికొని, యనుసరించిరి. నేఁడుపాశ్చాత్య దేశముల యందలి విశ్వవిద్యాలయములలో సంస్కృత శాఖ నేర్పాటుచేసి, సంస్కృత గ్రంథముల మననము చేయుచున్నారు.

వేదముల కాలమున జాతి, మత, భేదములుగాని, దేవాలయములుగాని, విగ్రహారాధనముగాని, ఉపాసనముగాని యుండెడిదికాదు. గృహపతి, ఒకవైపు యజ్ఞయాగాదుల నిర్వహించుకొనుచు మఱొక వైపు ధన ధాన్యములను సంపాదించి, భార్యాపుత్రులతో, బంధుమిత్రులతో సుఖానందము లనుభవించెడువాఁడు. వ్యవసాయమే ముఖ్యవృత్తి. యవలు, గోధుమలు ముఖ్యమైన పంటలు. ఆవు, ఎద్దు, గుఱ్ఱము, ఒకున్నగు సాధు జంతువులను, దమ కుపయోగించు జంతువులను మచ్చిక జేసికొని, పోషించు చుండెడివాఁడు.

ఋగ్వేదపు టొక సూక్తిలో క్షేత్రపతిని గురించి గొప్పగాఁ బ్రస్తుతింపఁబడియున్నది

ఇందువలన, నాకాలమున వ్యవసాయము ముఖ్యవృత్తిగాను, పవిత్రలక్ష్యముగాను, మిక్కిలి ప్రచారములోనున్నట్లు మనకు స్పష్టమగుచున్నది. నూలు తీయుట, నూలు, ఉన్ని దుస్తులను దయారుచేయుట కుటీరపరిశ్రమలుగా నుండెడివి. వారికి బాణము, బల్లెములు మున్నగునవి ముఖ్యాయుధములు. వేదకాలపు ప్రజలకు సముద్రమును, సముద్రయానమును గురించి మిక్కిలి యనుభవము గలదు. వర్తక వాణిజ్యములలో నతిప్రావీణ్యమును గడించి, యథాతథముగ వస్తు వినిమయము గావించుచుండెడి వారు. సుందరమగు రథములను జేయుట యందును, స్వర్ణాభరణ రచన యందును, లోహశస్త్రాస్త్ర నిర్మాణమునందును, వారు మిగుల నేర్పరులు. ఋషులు వర్ణవిభేదము లేక సామాన్యులతోడనైనను వివాహ సంబంధములు నెఱపుచు, సదాచారులగు గృహస్థుల వోలె భార్యాపుత్రులతో, ధనధాన్యములతో సుఖించుచుండెడివారు.

ఆ కాలపు స్త్రీలు, పురుషులతో సమాన ప్రతిపత్తిని బొంది, యజ్ఞయాగాదులలో భాగము వహించుచుండిరి. ప్రసిద్ధిజెందిన స్త్రీ ఋషులు, విదుషీమణులు, అనేక ప్రసిద్ధ గ్రంథములను వ్రాసి, పురుషులతో వాదోపవాదములు జరిపి, సమాన ప్రతిపత్తిని బొంది యుండిరి. విసవారే (Visavare), పోష (Posha), అపాలా (Apala) మొదలగువారు వేద

మంత్రములను సంకలనము జేసినట్లు గానే గృహిణులు చతురలై గృహోపకరణముల నుంచుకొనుచు గలిగి గృహమునకు సహాయము చేయుచుండెడివారు. రాజులు, ధనవంతులు బహు భార్యాత్వము నెరపుచుండెడివారు. వేదకాలపు ప్రజలు మానవజీవితమును నాలుగు భాగములుగ విభజించుకొనిరి. మొదటి 25 సంవత్సరముల వరకు బ్రహ్మచర్యము; ఈ కాలములో గురుకులమున వేదాధ్యయనము, బహువిధ శాస్త్రముల నధ్యయనముచేసి గాని, ఇంకా పలు కళలను నేర్చి గాని, భావిజీవితములో భార్యాపుత్రులను బోషించుటకు తగిన శక్తి సామర్థ్యములను సంపాదించెడరు. 25 నుండి 50 సం॥లో గృహస్థ ధర్మమును నిర్వహించెడరు. 50 నుండి 75 సం॥ వరకు వాన ప్రస్థము; ఈ కాలమున సంసారమును బిడ్డలకు నప్పగించి, భార్యతోగాని, ఒంటరిగాగాని వనమునకేగి, ఆశ్రమములలోగాని లేక మునీశ్వరుల చెంతగాని, వారి బోధనలను వినుచు, విశ్రాంతిని దీసికొనెడరు. 75 నుండి 100 సం॥లో వారు సన్న్యసత్వము పుచ్చుకొనెడరు. ఈ కాలమున నైహికసుఖములను వదలి అలౌకిక సుఖమునకై పాటుపడెడరు. చతుర్విధ పురుషార్థములగు ధర్మార్థ కామ మోక్షములను వేదకాలపు ప్రజలు క్రమపద్ధతిలో ననుష్ఠించెడివారు.

ఉపనిషత్తుల కాలమునాటికి ఆర్యులు పూర్తిగా నుత్తర హిందూస్థానము నాక్రమించి, దక్షిణాపథమునకు బయలు దేరిరి. బ్రాహ్మణ క్షత్రియులలో పరస్పరానైక్యము గలిగించి మనస్పర్ధ లేర్పడెను. క్షత్రియులు సువ్యవస్థితములగు రాజ్య

ముల స్థాపించిరి. ఆర్యులచే జయింపబడిన ద్రావిడు లుత్కృష్ట మైన సంస్కృతిని కలిగియున్నప్పటికి నార్యులు ద్రావిడుల కంటె గొప్పవార మని భావించు చుండెడివారు. దేశదిమ్మ రులు, గిరిజనులు, అనాగరికులు ద్రావిడులలో నున్నను, ఆ నాడు పాశ్చాత్యదేశములలో నున్నట్లు మనదేశములో బాని సత్వము లేదు.

ఆర్యులకు మొదటినుండి వ్యవసాయమే ముఖ్యవృత్తి. అది సర్వవృత్తులలో నుత్తమము, పవిత్రమైన దని వారి భావము. ఆర్యులు, అనార్యులను భేదముతోనే, వర్ణవిభేదము లుత్పన్నమైనవి. ఆర్యులు, వరుణ, సూర్య, అగ్ని, ఇంద్రా దులను ఆరాధించుచుండగ ద్రావిడు లారోజులలో భూమిని, సర్పమును, పాములను గొల్చెడివారు. ఆర్యులభాష దైవదత్త మని, ద్రావిడభాష మానవకృతమని వారిభావము. కాల క్రమానుగతములో నార్యులు ద్రావిడులు సంస్కృతీ సాహిత్య ములను నాచారవ్యవహారములను, నాహారపానీయములను, వేష భాషలను పరస్పర మనుకరించుచు, నాచరించుచు నేడు గుర్తింప లేనంత సన్నిహిత సంబంధము నెఱపు కొనిరి

స్మృతుల కంటె నెక్కువ చరిత్రాధార మైనంత వఱకు భారతఖండములో భారతీయ సంస్కృతిని దెల్పునది సింధూ లోయ నాగరికత. ఇది భూమిలో వెలువడిన పురాతన మాన వుల చరిత్ర. సింధులోయలోని 'మొహంజదారో,' పడమటి పంజాబులో 'హరప్పా' యను ప్రదేశములు త్రవ్వకములలో బయలు పడినవి. ఇవి క్రీ. పూ. [illegible] శతాబ్దముల

మధ్యకాలము నాటి వని చరిత్రకారులు ఋజువు పఱచి యున్నారు. ఈ రెండు పట్టణములకు మధ్య చాలాదూరము కలదు. వీనిని త్రవ్వించి, పరిశీలించిన సర్ జాన్ మార్షల్ 'లక్షలాది ప్రజల ప్రయత్నముచే నిర్మింపఁబడినట్టియు, శాశ్వతమైనట్టియు నాగరికత యీ పట్టణములలో ద్యోతక మగుచున్నది. ఆ నాటి పర్షియా, మెసపొటేమియా, ఈజిప్టు, దేశములతోఁ దుల్యమగు నాగరికతను భారతదేశ మేనాఁడో సృష్టించుకొని, యభివృద్ధి పఱచుకొనినది. కొన్ని కొన్ని విషయములలో మెసపొటేమియా, ఈజిప్టు దేశములను గూడ మించియున్న' దని వ్యక్తపఱచెను. మొహంజదారో పట్టణ మునఁ గన్పట్టు విశాల భవనములు, స్నానపుగదులు, సమావేశశాలలు ఈజిప్టు, మెసపొటేమియా, పశ్చిమాసియా దేశ ములలో నెచ్చటను గన్పట్టవు పై దేశములలో రాజులు ప్రజలను పీడించి, యంతఃపురముల నిర్మించుకొని, యందు మహావైభవము ననుభవించు చుండగా, ప్రజలు మట్టికొంప లలో నికృష్టజీవితమును గడపెడివారు. హరప్పా, మొహంజ దారో పట్టణములలో రెండంతస్తులు గల ప్రత్యేక భవన ములు కూడఁగలవు. గోడలను రాయి, మట్టి, కాల్చిన యిటుకలతో, నిర్మించిరి. భవనకుడ్యములకుఁ జిత్రములను వ్రాసిరి. స్నానపుగదులు, సమావేశశాలలు, ద్వారపాలకుని గది ప్రత్యేకముగా నుండును. సరస్సులు, పూలతోటలు, పండ్లతోటలు వారివినోద స్థలములు. ఇచ్చట ననేక శిల్ప ములు, బంగారు నాణెములు కూడ బయటపడినవి. రాజ

మార్గములు; ఆ మార్గముల కిరువైపుల మురుగుకాలువలు, అచ్చటచ్చట మురికిదొడ్లు, ప్రభుత్వపు బావులు, సత్రములు నుండినవి. స్త్రీలు, పురుషులు నాభరణముల ధరించెదరు. వీనిని బంగారము, వెండి, దంతములతోఁ దయారు చేసికొనెదరు. దంతముతో దువ్వెనలు, సూదులను, రాగి, ఇనుములతో కత్తులు, కొడవళ్ళు, గొడ్డళ్ళు, గాలములు మున్నగు వానిని తయారు చేసికొనెదరు. ఇచ్చట త్రవ్వకములలో నేనూరు బంగారపు, వెండిముద్రలు దొఱకినవి. వానిపై వివిధవిధములైన జంతువుల బొమ్మలు చక్కగాఁ జెక్కఁబడినవి. ఈ ముద్రల నెక్కువగా వర్తకవాణిజ్యము లందుపయోగించెదరు. హారప్పా పట్టణములోఁ గొన్ని విగ్రహములు బయటపడినవి. అవి గ్రీకుల విగ్రహములను దలపింపఁ జేయుచు, నాటి శిల్పకళానైపుణ్యమును జాటుచున్నవి. ఒకవైపు, తమ స్థానిక వ్యాపారము నభివృద్ధిపఱచుకొనుచు, మఱొకవైపు, సుమేరియా, మెసపొటేమియా, దేశములతో వాణిజ్యము, నెఱపుచుండెడివారు. ఆ ప్రజల మతాచారము, నాటి యుత్తరదేశ ప్రజల మతాచారమును బోలియుండును. నేటి—నాటి నాగరికతల కెంతో కాలవ్యత్యాసమున్నను, నాటి నాగరికత నేటి భారతీయులలో నంతర్లీనమై కన్పట్టును. యజ్ఞయాగాదుల యందలి కర్మకాండ, పరిశ్రమల యందలి పనితనము, వేషభాషల యందలి యింపు సొంపులు, భారతీయులకుఁ బుట్టుకతో వచ్చిన విద్యలు. నాటి భారతీయుల ప్రభావమే పశ్చిమాసియా వాసులకును సోకినది. ఈ సింధూ

లోయ నాగరికతకుఁ గారకులైన ప్రజలెవరో యింతవఱకుఁ
దెలియదు. కాని అట్టి సంస్కృతి దక్షిణ భారతీయులలోఁ
గన్పట్టను. మొహంజదారో, హరప్పా, పట్టణములు విల
సిల్లిన సహస్రవర్షముల కార్య్య లిపాన్తిమును జేరి, ప్రాచీన
భారతీయ సంస్కృతికి మూలపురుషులైన ద్రావిడులతో
సంబంధ బాంధవ్యముల నెఱపిరి. తరువాత కాలములో ఇరా
నులు, గ్రీకులు, పార్థినులు, బాక్ట్రియనులు, సింథియనులు,
హూణులు, టర్కీ వారు, యూదులు, జొరాస్ట్రియనులు
వచ్చి సర్వనదులు సాగరమున లీనమైనట్లు, భారతీయ
సంస్కృతిలో లీనమైపోయిరి. ఈ భావమునే పాశ్చాత్యులు
కూడ వ్యక్తపఱచిరి.

'India was infinitely absorbent like the ocean' — Dodwell

'సింధు' అను పదమే హిందు అయినది. ఈ 'హిందు'
పదము మన ప్రాచీన సాహిత్యమున (వేదాదులలో) మృగ్యము.
క్రీ. శ. 8 వ. శ. లో వెలువడిన యొక తాంత్రిక గ్రంథములో
మాత్ర మీ పదము గన్పట్టును. అదియైనను 'హిందూ
మతము' పేరిట కాదు. కేవలము ప్రజల కన్వయించి వాడఁ
బడినది. క్రీ. శ. 7 వ. శ. లో మన దేశమునకు వచ్చిన
చైనా యాత్రికుఁడు ఇట్సింగ్, తన గ్రంథములో ఉత్తర
రాష్ట్రులు, నివసించు మధ్యభారతమును సింధు (Hsin-tu)
యని పేర్కొనియున్నాఁడు. దీనినే ఆర్య దేశ (Noble land)
మనుట యుత్తమమనెను. అందుచే 'హిందు' అను పదము

మొదట దేశవాచకమై, ప్రజావాచకమై, తుదకు మతమునకు గూడ నపర్యాయమైనది.

ప్రాచీనకాలమున భారతీయుల మతమును 'ఆర్యధర్మ' మను చుండిరి. ఇది నిజమునకు నేటి మహమ్మదీయ, క్రైస్తవ మతముల వంటిది కాదు. కొంత భిన్నత్వము గోచరించును. తన బాధ్యతలను, దైనిక విధిని, నైతికముగా నిర్వహించుట మానవ ధర్మము. దీనినే 'ఆర్యధర్మ' (The duty of a noble man) మందురు. ఈ ధర్మమును వేదములు స్పష్టముగా నిర్వచించినవి. దైవస్తుతి, దైవప్రార్థనము, యజ్ఞయాగాదు లందలి కర్మకాండ, నీతిబోధలు, వేదాంతచర్చలు జీవనోపాధి మున్నగు సర్వవిషయములు సర్వమానవాళి కర్తవ్యపరమైనట్లు వేదములు ఘోషించినవి. 'సనాతనధర్మ' మనఁగాఁ బ్రాచీన మతమని యర్థము. అనఁగా వైదిక, బౌద్ధ, జైన మతములలో నేదైన కావచ్చును. కేవల మొకమతము నంటి పెట్టుకొని మూఢవిశ్వాసములతో, పూర్వాచారపరాయణులై ప్రవర్తించు ఛాందసులైన హిందువులకు నేడీ పదము వాడఁబడుచున్నది. బౌద్ధ, జైన, మతములు భారతదేశమున జనించినను, వానిని వ్యాప్తిలోనికిఁ దెచ్చినది భారతీయులైనను, నీ మతములకును 'హిందూమతము' నకును భిన్నత్వము గోచరించును.

'హిందూమత' మనఁగా నేమో నిర్వచించుట కష్టతరమైన విషయము. అది సర్వమానవాళికి సర్వవిషయముల సంబంధించిది, సందిగ్ధముగానుండు నట్టి మతము. పదమును

బట్టి చూడగా నిదిమతమా? దేశమా? ప్రజలా? ఏమైనది కచ్చి తముగాఁ జెప్పుట దుర్లభము. ఏమయి నప్పటికిని స్వజీవన పరజీవన శ్రేయస్సే హిందూమతము యొక్క ముఖ్యోద్దేశము. మహాత్మగాంధి హిందూమత మనఁగా నేమో? ఇట్లు వివరించి యున్నాఁడు.

"If I were asked to define the Hindu creed, I should simply say, search after truth through non-Violent means A man may not believe in god and still call himself a Hindu Hinduism is a relentless pursuit after truth. Hinduism is the religion of truth. Truth is god. Denial of god we have known. Denial of truth we have not Known. దైవ విశ్వాసము గలఁవాడు. లేనివాఁడును హిందూమత ములో నుండవచ్చును. 'హిందూమత' మనగా సత్యము. 'అహింస' యే పరమధర్మముగా నాచరించుచు నీ సత్యమును గనుగొనవలెను. సత్యమే దేవుఁడు. దేవుఁడు లేడనుట మనకంద ఱకుఁదెలిసిన విషయమే. కాని 'సత్యము' లేదనుట మన మెఱుగము. కాఁబట్టి హిందూమతమునకు 'సత్యంవద' 'ధర్మంచర' అనునవి ముఖ్యలక్షణములు. ఎందఱో విదేశీయులు, విభిన్న మతములతో, వివిధ సంస్కృతులతో, వివిధయుగములలో వచ్చి చేరు చున్నను, సర్వనదులను భరించు రత్నసాగరము వోలె హిందూమత సాగరము చలింపక గంభీరమై, గూఢమై సుస్పష్టాస్పష్టమై యింక నెందఱినో ఆకర్షించుచు నెగడు చున్నది.

పురాణయుగము నాటికి వర్ణవ్యవస్థలు స్థిరపడి, రాజులచే వర్ణాశ్రమ ధర్మములు రక్షింపఁబడు చుండెను. ఆది కాలమున పరమేశ్వరుఁ డాధ్యాత్మిక సంపత్తిగల బ్రాహ్మణులనే మొదట సృష్టించెననియు, నప్పుడు సత్యము, ధర్మము, ప్రధానమనియు, వారిలోఁ గొందఱు కామ భోగ ప్రియులై సాహసకార్యములంబూని స్వధర్మాచరణము మాని నందున క్షత్రియులైరనియు, మఱికొందఱు గోవులను పెంచుట, వ్యవసాయము, వాణిజ్యము మొదలగువృత్తుల నవలంబించుటచే వైశ్యులయిరనియు, కొందఱు శౌచపరిభ్రష్టులై హింసావలంబకులై, సర్వకర్మోప జీవులైనందున శూద్రులైరనియు, భృగు, భరద్వాజులకు జరిగిన సంవాదమును బట్టి తెలియు చున్నది ఈ భావమునే మహాభారతారణ్యపర్వములో యుధిష్ఠిరుని గూర్చి వైశంపాయనుఁడిట్లు చెప్పియున్నాఁడు.

"న కులేన న జాత్యా వా క్రియాభి ర్బ్రాహ్మణోభవేత్
చండాలోపి హి వృత్తస్థో బ్రాహ్మణ స్స యుధిష్ఠిరత॥
ఏక వర్ణమిదం పూర్వం విశ్వ మాసీద్యుధిష్ఠిర
కర్మ క్రియా విశేషేణ చాతుర్వర్ణ్యం ప్రతిష్ఠితం॥
సర్వేవై యోనిజా మర్త్యాస్సర్వేమూత్ర పురీషిణః
ఏకేంద్రి యేంద్రియార్థశ్చ తస్మా చ్ఛీల గుణై ర్ద్విజః॥

ఓ ధర్మరాజా! కులము చేతను, బుట్టుకచేతనుగాను కార్యముల చేతనే బ్రాహ్మణుఁడగును. సత్ప్రవర్తనము, సద్గుణములు కలవాఁడు చండాలుఁడైనను బ్రాహ్మణుఁడగును.

పూర్వ మీ ప్రపంచమంతయు నేక వర్ణముతో నిండియుండెను. కర్మ క్రియావిశేషములచేతఁ జాతుర్వర్ణ్యముగఁ బ్రతిష్ఠింపఁ బడినది. నరులందఱు యోనినుండి జన్మించినవారె. అందఱును మూత్ర పురీషములు గలవారే. ఏకవిధమైన యింద్రియములు, తత్ప్రయోజనములు గలవారె. కావున సదాచార సద్గుణవంతుఁడు ద్విజుఁడనబడును. ఇది పై శ్లోకములకు భావము. దీనిని బట్టి పూర్వ మొకే జాతి యుండెడి దనియు; కాని వారి మానసిక ప్రవృత్తి, దైనిక జీవనోపాధిని బట్టి కుల, మతము లేర్పడె ననుట స్పష్టము.

మహోన్నత మైన భారతీయ సంస్కృతిని దెల్పు సాహిత్యమంతయుఁ బూర్వము తాళపత్రములు, భూర్జపత్రములపై వ్రాయఁబడి కాలప్రవాహములోఁ గొంతయు, మూఢ విశ్వాసము గల మతప్రచారకులచేఁ గొంతయు నాశనమైనది. కొంతవఱకు వాని యనువాద గ్రంథములు చైనా, టిబెట్టు, భాషలలో మన కుపలభ్యము లగును. చైనా, గ్రీకు, అరబ్బీ, దేశములలో వలె పూర్వము మనదేశములోఁ జరిత్రకారులు లేకపోవుట మన దురదృష్టము. అందుచే భారతీయ రాజకీయార్థిక, సాంఘిక సాంస్కృతిక, మత, నైతిక, సారస్వతాభివృద్ధి యేయేకాలమున నెట్లు విలసిల్లినదో నిర్ణయించుట దుర్లభమగు చున్నది. క్రీ. శ. 12 వ శ. లో మాత్ర మొక్క చారిత్రిక గ్రంథము వెలువడినది. దాని పేరు 'రాజతరంగిణి'. కాశ్మీరచరిత్రము నాధారముగాఁ గొని 'కల్హణుఁడు' దానిని రచియించెను. మనకు సామాన్యముగా శాసనములు, నాణె

హోమము జరుగుచుండగా నొకవైపు రష్యా పండితులీ భారతమును దమ భాషలోని కనువదించుకొనిరి.

మొదట నీ వంశస్థాపకుఁడు. భరతుఁడు. ఈతని వంశ చరిత్రను దెల్పునదియే మహాభారతము. వీరు పాలించిన దేశమును భరతవర్ష మందురు. దీనినే పూర్వ మార్యావర్త మనిరి. పూర్వ మార్యులు మధ్యప్రదేశమును బూర్తిగా నాక్రమించి వింధ్యపర్వతముల వఱకు వ్యాపించి యుండిరి. కాని రామాయణ గాథ వలన నార్యులు వింధ్యపర్వతములను దాటి దక్షిణ హిందూస్థానమును గూడ జేరినట్లు స్పష్ట మగుచున్నది. భారతమును క్రీ. పూ 14 వ. శ. లో రచించినట్లు చరిత్రకారు లూహించుచున్నారు. ప్రపంచములో నింత బృహద్గ్రంథ మే భాషలో గాని యే దేశములోఁ గాని యింత ప్రాచీనకాలమున వెలువడి యుండలేదు. ఈ మహా గ్రంథములో భావ, రూప, రచనా సౌందర్య విశేషములు విస్తరింపఁబడినవి. నైతికాధ్యాత్మిక సిద్ధాంతములను బోధించు శ్రీకృష్ణభగవానుని గీతావళి కూడ నిందుఁ గలదు. న్యాయము, ధర్మము, సత్యము; ఈ మూఁడు గుణము లిందు సర్వత్ర కనవచ్చును. బంధుమిత్రాదులు, కులమతములు, శాశ్వతములు కావు. 'ఎన్నటి కైనను ధర్మమే జయించును. ధర్మమే శాశ్వతముగా నిలుచును' అను నీతి నుపదేశించును.

భారతకాలమున వర్ణాశ్రమ ధర్మములు చక్కఁగా నడచినవి. క్షత్రియు లీ ధర్మములను దమ విధ్యుక్త ధర్మము

లుగాఁ బరిగణించి ప్రజల కెట్టి కష్టనష్టములు జరుగ కుండ చూచు చుండిరి.

"కులము గలవాఁడు శౌర్యము
గలవాఁడును నధిక సేనగలవాఁడును భూ
తలమున రాజను నామము
విలసిల్లగఁ దాల్చు మూఁడు విధముల పేర్మిన్॥
(భా. ఆది)

వేదకాలమున నేకజాతిగ వర్ధిల్లిన మానవజాతి క్రమముగా రాజకీయార్థికస్వార్థములతో రాజ్యముల సంపాదించినది. ధైర్య స్థైర్యములతోఁ బ్రజలను పాలించుట క్షత్రియధర్మమైనది.

యజనము దానకర్మమును నధ్యయనంబును దస్యుహింసయుం
బ్రజకనురాగమొందఁ బరిపాలన సేతయు సంగరంబున
న్విజిత విభీతిమై నురవడించుటయున్ నృపధర్మముల్ గురు
ప్రజతిలకాయమాన! సమరంబు సుధర్మువు వీనిలోపలన్.
(భా. శాం.)

యజ్ఞయాగాదులను జరుపుట, అట్టితరుణమున బ్రాహ్మణులకు, పురోహితులకు, అనాధులకు దానధర్మములు చేయుట, శాస్త్రముల నభ్యసించుట, శత్రువులను, చోరులను సంహరించి ప్రజలను రక్షించి, ప్రజానురాగము చూఱఁగొనుట ప్రభుధర్మ మని నిర్దేశించి యున్నారు.

విప్రధర్మమిట్లు చెప్పఁ బడినది.

"క్రతువు సేత సేయించుట శ్రుతులు గాఢ
నియతిఁ జదువుట చదివించుటయును ధనము
లీగి కొనుట షట్కర్మంబు లింతవట్టు
స్వకృత్యంబు లండ్రు ధరామరులకున్"

(భా. శాం)

వినయవిధేయతలతో లోకప్రవర్తమున కుపకారము చేయుట, సేద్యమును, బేహారమును జేయుట, పశువులఁబెంచుట, అధ్యయనము, యజనము, దానములు చేయుట, ఆతిథ్యమిచ్చుట వణిజుల విధేయములుగా నిరూపింపబడినవి.

"ఈ మూఁడు వర్ణములకును
దామంచిగఁ బనులు సేత ధర్మువు కురుధా
త్రీమహీశేశ్వర శూద్రున
కామెయి జీవనము వాని కజుఁడు విధించెన్"

(భా. శాం)

ధనధాన్యంబుల గూర్చుట
జనపతి యనుమతము లేక చనదతనికి దా
న నిరూఢి శ్రద్ధఁ గలిగిన
జనునది సుపవిత్ర యగుట జగతీనాథా.

(భా. శాం)

ఇది శూద్రధర్మము. ఇందు జాతులను తద్వృత్తులను బ్రహ్మదేవుడు నిర్ణయించినట్లు చెప్పుట, కేవలము కవి బ్రహ్మల యూహామాత్రమే. వాస్తవమున కజు డెవ్వరికి నెట్టి వృత్తులను గల్పింపలేదు. బ్రహ్మ సంకల్పమున సర్వ మానవాళియు నేక కుటుంబీకులె.

'నచర్మణో, నరక్తస్య నమాంసస్య నచాస్తినః
నజాతి రాత్మనో జాతి వ్యవహారః ప్రకల్పితః'

(శుక్లయజుర్వేదము)

'జాతి యనునది చర్మమునకు లేదు. రక్తమునకు లేదు. మాంసమునకు లేదు. ఎముకలకు లేదు. ఆత్మకు లేదు. జాతి యనునది వ్యవహారనిమిత్తము కల్పింపబడినది' అని పై శ్లోకమునకు భావము.

భృగుమహర్షి 'కర్మభిః వర్ణతాం గతః' అనినట్లు, ఎవరు చేయు కర్మను బట్టి, వారి కావర్ణ నామము, తరువాత కాలమున గలిగినది ఇదే విధముగా బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ, యతి ధర్మములు, అమాత్య, దూత, సేవక, గురు, శిష్య, ధర్మములు, గోసేవ, గో భూ హిరణ్యాది దానధర్మములు, వైవాహిక ధర్మములు మున్నగు అనేక సాంఘిక సాంస్కృతిక, రాజకీయ విషయములు వరుసగా వివరింపబడియున్నవి.

"కులమును శీలము విద్యయుఁ
గలవానిం బిలిచి ప్రీతిఁ గన్నియ నీగా
వలయు నుదక ప్రధానా
కలితంబుగ బ్రాహ్మ కర్మ గతి యిది యధిపా!
(భా. ఆను)

ఇదివైవాహిక ధర్మము. బ్రాహ్మ, దైవ, ఆర్ష, ప్రాజాపత్య, రాక్షస, ఆసుర, గాంధర్వ, పైశాచికములను అష్టవిధ వివాహములందు మొదటి నాలుగు బ్రాహ్మణులకు, గాంధర్వ, రాక్షసములు క్షత్రియులకు, ఆసురము వైశ్య శూద్రులకు ప్రశస్తములు. పైశాచిక వివాహమందఱికి నింద్యము. భారతకాలమున బహుభార్యాత్వము, బహుభర్తృత్వమును గూడ దోషరహితములె. అత్యవసర సమయములందు, ప్రత్యేకవిధుల ననుసరించి, వర్ణసంకరపు వివాహములు జరుగుటయును గలదు. దేవయాని యయాతి మహారాజుల పరిణయమందఱికిఁ దెలిసినదే కదా!

సత్యనిరూపణము చేయు భగవద్గీత వంటి యాధ్యాత్మిక తత్వశాస్త్ర మేభాషలో నింతవఱకు వెలువడ లేదనుట యతిశయోక్తి కానేరదు. మానవుని బుద్ధి, సందేహ సందిగ్ధావస్థలతోఁ దల్లడిల్లుచుండగాఁ దన విధ్యుక్త ధర్మవిచ్ఛిన్నతచే మనస్సు వ్యాకులము చెందియుండగా, నట్టి వానియజ్ఞాన, సందేహ, వ్యాకులతలను రూపుమాపి జ్ఞానమయ జ్యోతిని, రక్షణ శిక్షణములను గలిగించినటి భగవద్గీత. రాజకీయము గాను, సాంఘికముగాను, ననేక సందేహములతోఁ గూడిన

తరుణమది. అందుచే కృష్ణభగవానుఁ డర్జునునకు గీతావళిని బోధించి నప్పటికిని, కేవల మర్జునునకే కాదు. అజ్ఞానాంధ కారములో మునిగియున్న ప్రజానీకమున కని సుస్పష్ట మగు చున్నది.

భారతము తరువాత రాజకీయార్థిక, సాంఘిక, సైనిక విషయములను దెల్పు ముఖ్యగ్రంథము కౌటిల్యు నర్థశాస్త్రము. ఈతఁడు మౌర్యచంద్రగుప్తుని సమకాలికుఁడు. ఈతని ముద్రారాక్షస నాటక మానాటి రాజనీతికి ముఖ్యనిదర్శనము.

ప్రాగ్బౌద్ధయుగమునకు సంబంధించిన జానపద సంఘ చరిత్రను దెల్పుటకు 'జాతకకథ'లు మిక్కిలి సహాయకారులుగా నున్నవి. ఆర్యులు ద్రావిడు లన్యోన్య సహకార సంబంధ ములు గడించుకొను కాలమున నీ జాతకకథ లుద్భవించినవి. ఇవి యానాటి క్షత్రియ, విప్రధర్మములఁ దెల్పుటలోఁ బ్రసి ద్ధము లయినవి. ఇందనేక రాజుల యొక్కయు, రాజ్యముల యొక్కయు వంశవృక్షములును, గాలనిర్ణయములును గలవు. మొదట ప్రజలే రాజు నెన్నుకొనెడివారు. తదనంతర మాతని వంశీయులే రాజ్యాధికారులు. స్త్రీలింపు కనర్హులు. కాని విశేష సైశిష్ట్యము, సర్వావసరసమయము లందును స్త్రీలు కూడ రాజ్యమును బాలించెదరు. చైనాలో వలె భారత దేశములోఁ బ్రజల కష్టసుఖములను బొందుటలె బాధ్యులు. నిరంకుశ ప్రభువులను, న్యాయ ధర్మములు, శక్తియుక్తులు లేని రాజులను తొలగించుటకు, నొక్కొక్కతరి వారికి మరణ

శిక్షవిధించుటకుఁ బ్రజలకుఁ బూర్తిహక్కులున్నట్లనేక నిదర్శనములు గలవు.

వర్తకసంఘములు, వృత్తి సంఘములు, మహాభారత కాలమునాడు కూడ నున్నట్లు నిదర్శనములు గలవు. విశాలమైన 'రోడ్లు' ప్రయాణికులకు విశ్రాంతి భవనములు **(Rest Houses)** అచ్చటచ్చట వైద్యశాలలు, దేశము నలు మూలల నున్నట్లాధారములు గలవు. వర్తక వాణిజ్యములు దేశములోనే కాక, విదేశములతోఁ గూడ జరిగెను. ఓడలు పడవలను గొప్ప నైపుణ్యముతో నిర్మించెడి వారు. విదేశముల నుండి వచ్చు నోడలపై సుంకమును విధించి నట్లు నున కాధారములుగలవు. అంతర్జాతీయ వ్యాపారమునకుఁ గావేరీనది యొడ్డున నున్న కావేరి పట్టణ మొగోజులలో ముఖ్యకేంద్ర స్థాన మైనట్లు ప్రాచీన తమిళ గ్రంథములు మనకు సాక్ష్యములు.

పట్టు, ఉన్ని, సన్నని దుస్తులు, కత్తులు, కవచములు, దుప్పట్లు, అత్తర్లు, మందు సామానులు, దంతపు సామానులు, బంగారము, వెండి, మున్నగునవి ముఖ్యముగా భారత దేశము నుండి యెగుమతి యగు సరకులు. భారతీయ యుద్ధసాధనము లకుఁ బూర్వకాలము నుండి విదేశములలో గొప్ప ప్రసిద్ధి యుండెను. అలెగ్జాండరు పర్షియాపై దండెత్తినపుడు, తక్షణమే వచ్చి వేలకొలది యాయుధములను గొని తీసికొనిపోయినట్లు 'ఫిరదౌసి' తన 'సహ్నమా' అను కావ్యములోఁ దెలిపెను. ఇనుము నుపయోగించు కొనుటలో ప్రాచీన భారతీయు లెంతో ముందంజ వేసినా రని చెప్పనచ్చును. నేటి విజ్ఞాన

శాస్త్రకారులను దిగ్భ్రమగొల్పు బ్రహ్మాండమైన యినుప స్తంభ మొకటి నేటికిని ఢిల్లీ దగ్గఱఁ గలదు. దీని నెక్కడ తయారు చేసిరో, ఎట్లు కఱగించి పోత పోసిరో ఊహింపుట కందని విషయము. క్రీ. శ. నాలుగయిదు శతాబ్దముల మధ్యకాలమునఁ దయారయిన మఱొక యినుప స్తంభము గలదు. ఇదియుఁ జూపరుల కచ్చెరువుఁ గొల్పును. దీనిపై గుప్తాక్షరము (Gupta script) లలో నొక శాసనము వ్రాయఁబడి యున్నది. భారతీయ సైనికులకు, వారిశిక్షణమునకు నొక ప్రత్యేకత గలదు.

అలెగ్జాండరు, ఆతని తరువాత వచ్చిన సెల్యూకసు, గొప్ప గొప్ప దండయాత్రలు చేసినపుడు, భారతీయ సైనికులు జూపిన క్రమశిక్షణ, శక్తిసామర్థ్యము లనిర్వచనీయములు. చంద్రగుప్తుని చేతిలో సెల్యూకసు పరాజయమొంది పాఱిపోవుటకు శిక్షణపొందిన గజసైన్యమె ముఖ్యకారణము. గజాశ్వములకు శిక్షణమునిచ్చు శాస్త్రములు భారతీయులెప్పుడో వ్రాసిపెట్టిరి

నేటి దేవనాగరలిపికి, ఇతరాధునిక లిపులకు, మూలమైన బ్రాహ్మీ లిపిలో గొన్ని శాసనము లచ్చటచ్చట దొరికినవి. అవి చక్కగాఁ జేయఁబడిన మట్టి కుండలపై వ్రాయఁబడెను. క్రీ పూ. ఆఱేడు శతాబ్ధములలో 'పాణిని' యను మహాకవి యస్తవ్యస్తముగా నున్న యీ భాషను సంస్కరించి, [illegible] వ్యాకరణ శాస్త్రమును గూడ రచియించెను. ఇది కేవలము వ్యాకరణమే కాదు. ఆనాటి సంస్కృతీ సాహిత్య

ములను చెప్పు మహాగ్రంథము. సోవియట్ ప్రొఫెసర్ Th Tscherbatsky గారీ గ్రంథమును గూర్చి యిట్లభి వ్యక్త పఱచెను. One of the greatest productions of the human mind మానవుని బుద్ధిబలము వలన సృష్టింపఁ బడిన ప్రసిద్ధవస్తువులలో నిది (పాణినీయము) నొకటి. పాణిని గ్రీకుల లిపిని కూడఁ దన గ్రంథములోఁ జేర్చెనఁట. ఇందు వలన అలెగ్జాండరు దండయాత్రకుఁ బూర్వమే భారత గ్రీకు దేశములకు సంబంధ సామ్యములు గల వని తెలియు చున్నది.

జ్యోతిషము, వైద్యశాస్త్రములకు భారతదేశము పుట్టి నిల్లు. చరకుఁడు వ్రాసిన ఔషధగ్రంథము, సుశ్రుతుఁడు వ్రాసిన శస్త్రవైద్య గ్రంథములు, నేటికి ననుసరింపఁ బడు చున్నవి. సుశ్రుతుఁ డనేక విధములైన శస్త్రచికిత్సలకుప యోగించు సాధనములఁ జేర్చెను. క్రీ. పూ. మూఁడు నాలుగు శతాబ్దములలో పశువైద్యశాల లున్నట్లు బౌద్ధ గ్రంథములు చాటుచున్నవి. బహుశః ఈ పశువైద్యశాలలు 'అహింసా' సిద్ధాంతమే ప్రధానముగాఁ గల జైన, బౌద్ధ మత ప్రభావములచే నేర్పడి యుండ వచ్చును.

బీజగణితము, అంకగణితము, రేఖాగణితములను, బిందువు, వ్యవకలనపుగుర్తులను ఏనాఁడో భారతీయులు కని పెట్టినారు. గ్రీకు, రోమను, పర్షియనులకు వేయిరెట్లు నెక్కువ సంఖ్యలు తెలుపు ఋగ్వేద కాలము నాటికే భారతీయు లసంఖ్యాకములైన సంఖ్యలను గుర్తించి యున్నారు. ఒకట్ల

స్థానమునుండి యెంచగా 'మహాభూరి' యను స్థానమువఱకు ముప్పదియైదు స్థానసంజ్ఞ లగుచున్నవి. ఇన్ని సంజ్ఞలు గల స్థానము లేదేశములోను లేవు. భారతీయ కాలమానమును పరిశీలించినచో నింతకంటె నాశ్చర్యమగును. 43, 20, 000 సంవత్సరము లొక మహాయుగము. ఇట్టి మహాయుగములు 71 గడచిన నొక మన్వంతరము. పదునాలుగు మన్వంతరములు గడచిన బ్రహ్మ కొక పగలట. ఆహా! ఎంత యద్భుతము.

ఆంగ్లేయులు, అరబ్బుల యొద్దను, అరబ్బులు భారతీయుల యొద్దను, రేఖా, బీజాంక గణితముల సంగ్రహించినట్లు చెప్పుదురు. వేదముల నాడే వైదికపీఠములను తయారు చేయుటకు నీ రేఖా బీజగణితము లత్యవసరముగా నుండినట్లు ప్రమాణములు గలవు. రేఖాగణితము యజ్ఞయాగాది సమయము లందత్యవసరము. అది క్రమముగా నేడు మిక్కిలి యభివృద్ధి చెందినది. [illegible]యొక్క భుజయోగమును భారతీయులు క్రీ. పూ. 2 వ శ. లోనె కనుగొనినారు. క్రీ. పూర్వమే [illegible] శాస్త్రములో ననేకగ్రంథములు వెలువడినవి. క్రీ. పూ. [illegible] వ శ. లో [illegible] యనువారును, 5 వ. శ. లో ఆపస్తంభుడు [illegible] మున్నగువారును రేఖాగణితమును చక్కగా వివరించిరి. ప్రసిద్ధ జ్యోతిశ్శాస్త్రజ్ఞుడగు 'ఆర్యభట్టు' క్రీ. శ. 474 లో బీజగణితమును, జ్యోతిష్యమును గలిపి తాన యిరువది పద్యముల చోట వ్రాసెను. ఉపలభ్యమగు బీజగణిత గ్రంథములలో నిదియే మొదటిది.

ఈయన తరువాతఁ బేర్కొనఁదగిన వారు మొదటి భాస్క-
రుఁడు (క్రీ. శ 522), బ్రహ్మగుప్తుఁడు (క్రీ. శ. 628), ద్వితీయ
భాస్కరుఁడు (క్రీ. శ. 1114), మున్నగువారు. ద్వితీయ భాస్క
రుఁడు జ్యోతిష్యము, బీజ, అంకగణితములను వేరువేరుగా
రచియించెను. అందులో వాని 'లీలావతి' గణితము నేటికి
నాచరణములో నున్నది. 'ఖాలిఫ్ అల్ మన్సూర్' పాలించు
కాలమున భారతీయ విద్వాంసు లనేకులు (753—74) బాగ్దా
దునకుఁ బోయిరి. బాగ్దాద్ పట్టణ మా కాలమున విద్యలకుఁ
గేంద్రస్థానము. భారతీయులు తమతో ననేక గణిత జ్యోతి
శ్శాస్త్రాదులను దీసికొని పోయిరి. గ్రీకులు, రోమనులు,
యూదులు, ఇతర పాశ్చాత్యులు కూడ నచ్చటికి వచ్చి
క్రొత్తవిద్యల నభ్యసించి పోయెడువారు. అట్టి సమయములో
భారతీయ గణిత శాస్త్రములు అరబ్బీభాషలోనికి కనువదింపఁ
బడినవి. వానిని జూచి మొదట అరబ్బులు, తరువాత పాశ్చా
త్యులు కూడ మన గణిత శాస్త్రమును నేర్చుకొనిరి.

ఇతిహాసయుగమున నొకవిధమైన విశ్వవిద్యాలయ
ములు (Forest Uuiversities) పట్టణములకు సమీపమున
ప్రశాంత వాతావరణములందు వర్ధిల్లినట్లనేక ప్రమాణములు
గలవు. అచ్చటకు దేశవిదేశ విద్యార్థులు వచ్చి శాస్త్రములు,
సైనిక శిక్షణము పొంది, విజ్ఞాన తేజముతో నరిగెడు వారు.
అట్టి వానిలో కాశీ విశ్వవిద్యాలయ మొకటి. దీనికి సమీప
మున నున్న Deer park లోనె బుద్ధభగవానుఁడు తన
తొలి సందేశము నిచ్చెను. నేటి పెషావరునకు దగ్గఱ 'తక్ష

శిల' యను పేరుతో నొక విశ్వవిద్యాలయ ముండెడిది. ఇచ్చట ముఖ్యముగా వైద్య, విజ్ఞానశాస్త్రములు (Sciences) చతుష్షష్టికళలను నేర్చుకొనుటకు దేశము నలుమూలల నుండి విద్యార్థులు, విద్వాంసులు వచ్చెడివారు. బుద్ధుని ఆస్థానమున నున్న 'తక్షశిల' యందు చదివిన వైద్యుని పిలిపించెడి వారట. పాణిని కూడ నిచ్చటనే విద్యనభ్యసించె నని చెప్పె దరు. బిహారులో 'విక్రమశిల' విశ్వవిద్యాలయము, కథియవార్ నకు సమీపమునగల 'వాలాభి' విశ్వవిద్యాలయము, నలందా విశ్వవిద్యాలయము, దక్షిణమున 'అమరావతి' విశ్వవిద్యా లయము, గుప్తరాజుల కాలమున 'ఉజ్జయిని' విశ్వవిద్యాలయ ములు పూర్వము గొప్ప ప్రసిద్ధిలో నున్నవి.

నాట్య, సంగీతములు భారతీయుల వినోద కార్య క్రమములలో ముఖ్యమైనవి. అలెగ్జాండరు కాలమునాటి గ్రీకు చరిత్రకారుడు, అరియన్ ఏమి వ్రాసెనో చూడుడు. No nation is fonder of singing and dancing than the Indian. సంగీత, నాట్యములపై భారతీయులకు గల యనురాగము, మరే జాతికిని లేదని స్పష్టముగా చెప్ప వచ్చును.

యజ్ఞయాగాదులలో జంతు, నరబలుల నిచ్చుట, ఆహారమునకై జంతువులను హింసించుట, ప్రజలు స్వార్థము నకై హింసాత్మక మగు చర్యలు గావించుట మితిమీరిపోయి, న్యాయ ధర్మ సత్యము లడుగంటి పోయెను. అట్టి తరుణమున జైన, బౌద్ధమతములు జనించెను. మహావీరుడు జైన మతమును, గౌతముడు బౌద్ధమతమును సృష్టించి మూఢ

విశ్వాసములతో ప్రవర్తించు ప్రజలకు ధర్మప్రబోధము గావించిరి, వీరిద్దఱు నించుమించుగా సమకాలికులు. ఇద్దఱును క్షత్రియ వంశజులే.

మౌర్యచంద్రగుప్తుని కాలమున పాశ్చాత్య దేశములతో సన్నిహిత సంబంధము గలదు. చంద్రగుప్తుని కుమారుఁడు బిందుసారుని కాలమున ఈజిప్టు సుల్తానును, పశ్చిమాసియాను పాలించు సెల్యూకసు కుమారుఁడగు ఆంటిఒచస్ (Antiochus) దగ్గఱ నుండియు పాటలీపుత్రమునకు రాయబారులు వచ్చెడివారు. చంద్రగుప్తుని మనుమఁడు అశోకుఁడు బౌద్ధమతమును స్వీకరించి, మతవ్యాప్తికై, మత ప్రచారకుల పాశ్చాత్య దేశములకుఁ బంపి, సన్నిహిత సంబంధముల నెఱపుటయే గాక, భారతీయ సంస్కృతీ సాహిత్యముల నా దేశములలోఁ బ్రతిష్ఠించెను. అశోకుఁడు క్రీ. పూ 232లో నిర్యాణమొందినను భారత దేశములోనే గాక, విదేశములయిన వోల్గానుండి జపాను వఱకు నెన్నో దేశములలో నాతని నామము నేటికిని జపించు వారెందఱో గలరు. 'చరిత్ర ప్రసిద్ధిఁ జెందిన రాజులెందఱో నున్నారు. వారిలో అశోకుఁడు దేదీప్యమానమైన యొక నక్షత్రము వంటివాఁడు' అని చరిత్రకారుఁడు హెచ్. జి. వెల్స్ వ్యక్తపఱచెను.

మౌర్యులు, కుషానులు, గుప్తరాజులు, శాతవాహనులు, ఇక్ష్వాకులు, చాళుక్యులు, రాష్ట్రకూటులు, మహమ్మదీయులు మున్నగు రాజులెందఱో పరిపాలించినను భారతీయ సంస్కృతి చెక్కుచెదరక నట్లే నిలిచియున్నది.

మొదట నుండియు పర్షియా భారత దేశములకు రాకపోకలు, సంబంధ సామ్యములు గలవు. ఋగ్వేదములో పర్షియా వారిని, 'పర్షావాలు' అని పేర్కొనిరి. మొగలు చక్రవర్తుల కాలములో పర్షియాభాషయే రాజభాషగా నుండెడిది. నేటి భాషలలో పర్షియా పదము లెన్నో లీనమై పోయినవి. అశోకుని కాలమున నిర్మింపబడిన భవనములు, మొగలు చక్రవర్తుల యంతఃపురములు, మసీదులు పర్షియా వారి కళా చాతుర్యమును బలపించు చుండును. ఇరాన్ నుండి ప్రసిద్ధ కళాకారులు వచ్చి, మొగలు చక్రవర్తుల యాస్థానమునఁ బని చేసెడివారు. ఆగ్ర, ఢిల్లీ మున్నగు ప్రదేశములలోఁ గల తాజమహల్, జుమ్మామసీదు మున్నగు ప్రసిద్ధ భవనము లన్నియు భారతీయ, ఇరాన్ దేశముల కళా సమ్మేళనముఁ జాటు చున్నవి. ఆంగ్లేయ పాలనములోఁ బాశ్చాత్య దేశములతో నెక్కువ సంబంధ మేర్పడినది.

గ్రీసు దేశపు స్త్రీలు మనదేశములో రాజాంతఃపురముల యందు దాసీలుగాఁ బనిచేసినట్లు ప్రాచీన నాటకములలోఁ గలదు. పూర్వము గ్రీసుదేశము నుండి ఓడలమీాద మంచి సారాయము దిగుమతి యగుచుండెడిది. పాటలీపుత్రపు రాజొకసారి 'ఆంటి ఓచస్' అనురాజునకు 'మధురమైన సారాయమును, మేడిపండ్లను, నొక కుతర్కవాదిని కొని పంపు'మని లేఖ వ్రాసి పంపినాఁడట. అంతట నాతఁడు తీయని సారాయమును, కమ్మని మేడిపండ్లను, బంపెదనుగాని కుతర్కవాదిని అమ్ముటకు గ్రీకు చట్ట మంగీకరింపదని చమ

తాత్కారముగా జవాబు పంపినాఁడట. భారతీయ తత్త్వ శాస్త్రజ్ఞులు గ్రీసుదేశము పోయి సోక్రటీసుతో వాదోపవాదములు జరిపెడివారట. ప్రసిద్ధ తత్త్వశాస్త్రజ్ఞుఁడగు 'ఎపోలోనియస్' 'తక్షశిల' విశ్వ విద్యాలయమును దర్శించినట్లు చెప్పెదురు.

ఇరాన్, గ్రీసుదేశముల కంటె చైనాతో భారత దేశమున కెక్కువ సంబంధము బౌద్ధమతము వలన నేర్పడినది. బౌద్ధమతము వ్యాప్తిలోనికి రాకముందే, చైనాతో వర్తకవాణిజ్యముల మూలమున నెక్కువ సంబంధము గలదు. క్రీ. శ. 67 లో 'కాశ్యపమతంగుఁ'డను నతఁడు 'మింగితి' అను చైనా చక్రవర్తి యాహ్వానముపై చైనాకుఁ బోయినట్లు కలదు. ఆతఁడు 'లో' నదికి సమీపమున గల 'లోయాంగ్'లో నివాస మేర్పఱచు కొనెను. తదనంతరము భారతీయ విద్వాంసు లనేకులు చైనాకుపోయి యచ్చటనే స్థిరపడిపోయిరి. క్రీ. శ. 6 శ. లో మూఁడువేలకు పైగా బౌద్ధసన్న్యాసులు, పదివేల భారతీయ కుటుంబములు పోయి, 'లోయాంగ్'లో నివాసము లేర్పఱచుకొని, యచ్చటనే యుండిపోయిరి. వీరు పోవుచు ననేక సంస్కృత గ్రంథములను గూడఁ దీసికొనిపోయి చైనా భాషలోని కనువదించిరి. 'కుమారజీవుఁ'డు క్రీ. శ. 401 లో చైనాకుఁ బోవుచు రకరకములగు 47 గ్రంథములను దీసికొని పోయెను. ఈతఁడు నాగార్జున పండితుని జీవితచరిత్రను చైనాభాషలోఁ జక్కగా వ్రాసినాఁడట. 'జైన గుప్తుఁడు' కూడ క్రీ. శ. 6 శ. లో చైనాకుఁ

బోయి, 37 సంస్కృతగ్రంథములను చైనాభాషలోని కను
వదించెను. ఈతని విజ్ఞానమునకు మెచ్చుకొని, అప్పటి చక్ర
వర్తి 'తాంగ్' వంశీయుడీతని శిష్యుడాయెను. చైనా నుండి
మన దేశమున కెందఱో యాత్రికులువచ్చి, వివిధప్రదేశములను,
ప్రజలను జూచి యప్పటి భారతీయ స్థితిగతులను వ్రాసిపెట్టిరి.
ఆవిధముగా వచ్చిన యాత్రికులలో 'పాహియాన్', 'సుంగ్
యాన్' 'హుయాన్ సాంగ్', ఇట్సింగ్ ముఖ్యులు. పాహి
యాన్ క్రీ. శ. 5 శ. లో భారతదేశమును సందర్శించెను.
ఈతడు కుమారజీవుని ముఖ్యశిష్యుడు. పాటలీపుత్ర విశ్వ
విద్యాలయమున నీతడు విద్య నభ్యసించి నట్లు చెప్పుదురు.
హర్షవర్ధనుడు (క్రీ. శ. 7 శ ము) పరిపాలించు కాలమున
హుయాన్ సాంగ్ వచ్చి, దేశమంతయుఁ దిరిగి యనేక విష
యములను గ్రహించెను. బహుసంవత్సరము లీతడు 'నలంద'
విశ్వవిద్యాలయమున గడపెను. అచ్చట పదివేలమంది విద్యా
ర్థులు చదువు చుండెడి వారట. ఇచ్చట హుయాన్ సాంగ్
న్యాయ పరీక్షలో కృతార్థుడై, మాష్టర్ ఆఫ్ లా (Master
of law) డిగ్రీనిబొంది తుదకా విశ్వవిద్యాలయమునందు నుప
ప్రధానాధ్యాపకుడు (Vice Principal) గాఁగూడపనిచేసెను.

హుయాన్ సాంగ్ తన గ్రంథములో నాటి రాజకీయ,
ఆర్థిక, సాంఘిక, కుల, మత పరిస్థితులను జక్కగా వర్ణించెను.
హర్షవర్ధనుడు, నాటి చైనా చక్రవర్తియుఁ బరస్పరము రాయ
బారులను బంపుకొనిరి, తమ ఆస్థానములందు వారిని గౌర
[illegible] సుల్తానగు 'మహమ్మద్ బిన్

తుగ్లక్ కూడ 'ఇబన్ బటూటా' అను అరబ్బీయుని చైనాకు రాయబారిగాఁ బంపెను. క్రీ. శ 14 శ. మధ్యలో బెంగాలు సుల్తాను కడకు, హూషియన్, సిన షి యన్. అను చైనా రాయబారులు వచ్చి గొప్పగౌరవమును బొందిరి. సుల్తాన్ ఘియాసుద్దీన్ కూడఁ బేరొందిన దూతలను చైనాకుఁ బంపి నట్లు నిదర్శనములు గలవు. ఈ సంబంధము నేటికి వర్ధిల్లి జరిగి పోవుచున్నది

ఇదేవిధముగా నాదికాలము నుండి సింహళము, బర్మా, మలయా, జావా, సుమత్రా, బోర్నియో, సయాం, కంబోడియా, జపాను, ఇండోచైనా దేశములకు, భారతదేశమునకు, వర్తక వాణిజ్యములు, జైన, బౌద్ధమతముల మూలమున, రాకపోకలు, సంబంధ సహకారము లేర్పడినవి. భారతీయు లనేకు లాదేశములకు వలసగాఁబోయి, స్థిరపడి, భారతీయ సంస్కృతీ సాహిత్యములను, నాచారవ్యవహారముల నచ్చటి సంస్కృతీ సాహిత్యములతో మేళవింపఁ జేసిరి.

చంపా, అంగ్‌కొరా, శ్రీవిజయ, మజపహిత్, మున్నగు ఆగ్నేయాసియా ప్రాంతములలో నేటికి సంస్కృతాధ్యయనము సాగుచున్నది. అచ్చటి రాజులకు, రాజ్యములకుఁ గూడ సంస్కృతనామములే పెట్టఁబడినవి. నేను మలేసియా, థైలాండు లలో, రాజోద్యోగుల కిచ్చిన బిరుదములు సంస్కృతనామము లే. జావా, బాలీ, ద్వీపవాసుల నాట్యము, మన భరత నాట్యమునకు సంబంధించినది. భారతీయులను జూచియే 'ఫిలిప్పైను' ద్వీపవాసులు వ్రాయుట నేర్చుకొనినారు. తరి

శీలించినచో 'కంబోడియా' భాషలో ననేక సంస్కృతపదములు గన్పట్టును. జావా ద్వీపముతో 'బోరో బుదూరు' అనుచోట బుద్ధుని సంపూర్ణగాథను రాతిపైఁ జెక్కినారు.

భారతీయ కళలు సామాన్యముగా నందఱ కందుబాటులో నుండునవి కావు. భారతీయతత్త్వ, మత, ఆధ్యాత్మిక భావములతో సమ్మిళితమై, క్రొత్తవారి కగోచరముగా నుండును. వారికిమత, తత్త్వభావములు దెలియనిచో భారతీయ కళా సౌందర్య మవగాహన మగుట దుర్లభము. సంగీతములో ప్రాచ్య పశ్చిమ దేశముల కనంతమైన భేదభావము గోచరించును. కళలోని సత్యమును గుర్తించి, కళాసౌందర్యము నానందించుట గ్రీకుల యుద్దేశము. కళలో నాంతరంగిక సత్యమును గుర్తించి, తన్మయత్వముచెందుట భారతీయుల మతము. లారెన్సు బినియన్, ఇ. బి. హావెల్, మున్నగు పాశ్చాత్యులెందఱో భారతీయ కళాసౌందర్యమును వేనోళ్లఁ గొనియాడినారు.

అజంతా చిత్రములను జూచినచో, నిజముగా జరుగుచున్న నొక నాటకమును జూచి, యానందానుభూతిని పొందుచున్నట్లగును. ఆ చిత్రములలో నందఱు నందమైన స్త్రీలె. వారిలోఁ గొందఱు నాట్యము, కొందఱు సంగీతము, కొందఱు నిలబడియు, కొందఱు కూర్చుండియు, నిట్లు వివిధ భంగిమలలో కన్నుల పండువుగాఁ గోలాహలముతో నుత్సవములు జరుపుచున్నట్లు గన్పట్టును. క్రీ. శ. ఏనిమిది శతాబ్దములోఁ జెక్కఁబడిన 'ఎల్లోరా' శిల్పము మఱెచ్చటను

గన్పట్టును. ఒక రాయిని తొలచి, యద్భుతమైన శిల్పమును
బ్రదర్శించినారు. ఈ గుహాలలో మధ్యనొక 'కైలాస మంది
రము గలదు. దానిని, నిజముగా మానవులే యూహించి
చేసినారా? లేక, దేవతలువచ్చి నిర్మించినారా? యను
భ్రమను గల్గించును.

ఇదే కాలమున 'ఎలిఫెంటా' గుహాలలోఁ జెక్కఁబడిన
'త్రిమూర్తి' విగ్రహము, 'శివనటరాజ' విగ్రహము.
మామల్లపురమునందలి విగ్రహశిల్పము, నేఁటను నవ్యశిల్పము
వలె నత్యాశ్చర్యము కల్గించుచున్నదని పాశ్చాత్యులెందఱో
మెచ్చుకొనియున్నారు.

భారతీయ నాటకములను, రంగస్థలమున నొక ప్రత్యే
కతఁ గన్పట్టును ఋగ్వేదములో నీ నాటకీయ సంభాష
ణము గోచరించును. నాటక ప్రారంభమునకిది బీజప్రాయ
మనవచ్చును. రామాయణ, భారతములలో నాటకములను,
రంగస్థలములను గూర్చి, యనేక నిదర్శనములు గలవు. గొప్ప
కలనృత్త, నృత్య, సంగీతములు నాటి నాట్యరంగమును
నున్నతికిఁ దెచ్చెను. పాణినికూడఁ గొన్ని నాటకీయ పద్ధతు
లను జెప్పియున్నాఁడు. భరతుని నాట్యశాస్త్రము
క్రీ. శ. 3వ శ. లో వెలువడిన దంటారు. అప్పటికి సంపూర్ణ
ముగా నాట్య, నాటక కళాభివృద్ధి చెందియుండుటచేతనే, నిట్టి
శాస్త్రము వెలువడినది. క్రీ పూ. 2వ. శతాబ్దములో
నిర్మించఁబడిన యొక నాటక భవనము ఛోటానాగపూరు
జిల్లాలోఁగల 'రాంఘర్' కొండల సమీపమున బయలు పడి

నది. దీని నిర్మాణమునకు నాట్యశాస్త్రములో వివరించిన పద్ధతికిని సరిపోయినది. క్రీ. పూ. 3వ శ॥ లో సంస్కృత నాటకములు కుప్పలు తెప్పలుగా వెలువడినవి. భాసుని పది పదమూఁడు నాటకము లీశతాబ్దమునాటివే. బుద్ధ చరిత్రమును వ్రాసిన అశ్వఘోషుఁడు క్రీ. శ. మొదటి శతాబ్దములోని వాఁడు. కాళిదాసుని శాకుంతలము పాశ్చాత్యులను మిక్కిలి యాకర్షించినది. 1789 లో సర్ విలియమ్స్ జోన్సు, శాకుంతలము నాంగ్లములోని కనువదించెను. తరువాత జర్మను, ఫ్రెంచి, ఇటలీ, డానిష్ భాషలలోని కనువదింపఁ బడినది. ఉజ్జయినిని పాలించిన విక్రమాదిత్యుని నాస్థాన నవరత్నములలో కాళిదాసొకఁడు. ప్రకృతి వర్ణనము, జీవితానురాగ మీతని కవిత్వములోని ప్రత్యేకత

'క్రీ. పూర్వమే కాళిదాసు ప్రకృతి నవగాహనము చేసికొని, చక్కగా మానవహృదయమును చిత్రించినాఁడు పాశ్చాత్యులు క్రీ. శ. 9. వ. శ. వఱకు సృష్టిరహస్యమును తెలిసికొనలేక పోయినా'రని అమెరికా దేశస్థుఁడు రైడర్ (Ryder) అను విద్వాంసుఁడు 'మేఘదూత' మునుజూచి, మిక్కిలి యబ్బురముతోఁ బల్కెను. మృచ్ఛకటికమును వ్రాసిన శూద్రకుఁడు కూడ క్రీ. శ ముందు వాఁడు. 1924 లో న్యూయార్కు పట్టణములో 'మృచ్ఛకటికము' నాంగ్లమున ప్రదర్శింపగా ప్రజలు ముగ్ధులై గొప్పగాఁ బొగడినారు. హర్షుని సమకాలికుఁడు భవభూతి. హర్షుఁడు సంస్కృతమున మూఁడు నాటకము

ళను రచించెను. ఆక్స్‌ఫర్డు యూనివర్సిటీలో సంస్కృత శాఖాధ్యక్షులయిన (Professor of Sanskrit) విల్సను ఏమి చెప్పెనో, చూడుడు "It is impossible to conceive language so beautifully musical, or so magnificently grand, as that of the Verses of Bhavabhuti and Kalidasa" భవభూతి, కాళిదాసుల పద్యములు ఎంతో సంగీతము వలె మృదువుగా నుండును. పాత్ర ప్రయోజనమునకై ప్రాకృత, పైశాచిక భాషలనుకూడ ఉపయోగించిరి. ఆది కాలమునుండి భారతీయులు గ్రీసులవలె విషాదాంత నాటకముల కెక్కువ ప్రాముఖ్యమీయలేదు.

సంస్కృత భాష 'లాటిన్' గ్రీకు భాషలకంటెం జాలయందము, భావపరిపుష్టి, గలది. ఈ భావమును సర్ విలియంజోన్సు 1784 లో వ్యక్త పరచెను.

మోనియర్ విలియమ్స్, అనునతడు 'హిందూయిజమ్' అను గ్రంథములో సంస్కృత భాషనుగూర్చి, యిట్లు వ్రాసి యున్నాడు. "భారతదేశములో సుమారేడు నూఱు ప్రాంతీయ భాషలున్నప్పటికిని అచ్చటి ఒకేఒక దైవభాష ఒకేఒక పవిత్రసారస్వతమున్నది ఉత్తము, నీచ, కుల, మత, ప్రాంతీయ భేదములులేక, భారతీయు లందఱును దానిని పవిత్రముగా నెంచి పూజించెదరు. ఆ భాషయే సంస్కృతము. ఆ సారస్వతమే సంస్కృత సారస్వతము. స్థూలముగా చెప్పవలయునన్న సంస్కృత భాష వేదములను (వేద-జ్ఞానమునకు) రక్షణ భవనము. హిందూ వేదాంతశాస్త్రము, తత్త్వ

శాస్త్రము, న్యాయశాస్త్రము, పురాణములకు, సంస్కృత భాష యొక శకటము వంటిది. సంస్కృతభాష యొక దర్పణము; అందు భారతీయులయొక్క భావములు, ఆచార వ్యవహారములు, మున్నగువారి సంస్కృతి యంతయు సుస్పష్టముగా గోచరించును. ఇంక నెక్కువగాఁ జెప్పవలయునన్న సంస్కృతభాష నొక గనితోఁ బోల్చవచ్చును. ఆ గని నుండి కావలసిన పదార్థములను (Materiols) దీసికొని దేశభాషల నభివృద్ధి పఱచుకొనవచ్చును. మతమునకు, శాస్త్రములకు సంబంధించిన ముఖ్య భావములను వెలిబుచ్చుటకుఁ గావలసినంత పదార్థజ్ఞాన (Ma'eriols) ముందున్నది"

ఈ సంస్కృత సాహిత్యముతో సర్వవిధములఁ బోటి చేయుచు క్రీస్తుకుఁ బూర్వమునుండియు దక్షిణభారతమున ద్రావిడభాషలు వర్ధిల్లినవి. ఉత్తరదేశపు దండయాత్రలతో దక్షిణద్రావిడులు శరణమత మగుచున్నను, దమసంస్కృతీ సాహిత్యముల విడనాడక శాఖోపశాఖలుగ వృద్ధిపఱచుకొనిరి. ఉత్తరదేశమునుండి కళాకారులు, ప్రజలు తండోపతండములుగవచ్చి దక్షిణమున స్థిరపడిపోయిరి. దాక్షిణాత్యుల సంస్కృతీ సాహిత్యములతోఁ గలిసిపోయిరి

సంస్కృతమునుండి నేటి హిందీ, వంగ, గుజరాతి, మహారాష్ట్రభాష లుత్పన్నమైనట్లు, మూల ద్రావిడభాష నుండి, నేటి తమిళము, మళయాళము, తెలుగు, కన్నడము, తుళు, కొడగు మున్నగులిపి సంస్కరణముగల భాషలుత్పన్నమైనవి. ఇవి గాక లిపిలేని తుద, కోట, గోండు, ఖోండు,

ఒర్హాయను రాజమహాలు అను భాషలను ద్రావిడులు మాట్లాడుదురు.

ఇందు తమిళ సారస్వతము చాల ప్రాచీనమైనది. ఉపలభ్యమైన గ్రంథములలో 'తొల్కాప్పియము' చాల పురాతనమైనది. ఇది లక్షణగ్రంథము. ప్రాచీనకాలమున మధురయందు, దక్షిణభారతమున పండిత సంఘములు పలుమారులు జరుగుచుండెడివి. పూర్వము తమిళదేశమున మూడు సంఘములు జరిగెడివి. 'అందు మొదటి సంఘములో 549 సభ్యులు గలరనియు, శివుడు, మురుగను, నటేశుండు మొదలగువారుండిరనియు, సంఘమ్మది 4440 సం॥ లుండి సముద్రముచేఁ గుడిచివేయఁబడిన మధురాపట్టణమున నుండెననియు, నాటిగ్రంథములు పరిపాడల్, ముదునారై, ముదుకురుకు, కళరియావిరై, అనునవియును, అందు 89 రాజులుపాలించిరనియు ఇరయనార్ వ్రాసిన అహప్పొరుళ్ అను గ్రంథమునకు నక్కీరుని వ్యాఖ్యానమున నొక గాథకలదు. అప్పటి లక్షణ గ్రంథము అగత్తియ మను గ్రంథము. దీనిని అగస్త్యుఁడు అరవభాషకు వ్యాకరణముగా వ్రాసెను.'

రెండవ సంఘములో 59 గురు సభ్యులుండిరనియు, 3700 కావ్యములు విమర్శింపఁబడినవని చెప్పుదురు. ఈ సంఘము 'కపాటపురము' న సమావేశమైనది. ఈ పురముకూడ సముద్రముచే ముంచివేయఁబడినది. మూఁడవ సంఘము 1850 సం॥ లుండినదట. దీని కధ్యక్షుఁడు నక్కీరుఁడు. దీనిలో 49 మంది సభ్యులుండిరి. క్రీ. పూ. 10 వ. శతాబ్దమున

[illegible]కవిత్వ[illegible] పి. టి. శ్రీనివాస అయ్యంగారు [illegible]. పత్తుపాట్టు, సంఘ[illegible] కాంచి, ఇళంగోవడిగళ్ అను [illegible]న రాజు వ్రాసిన శిలప్పదిగారము, [illegible] గ్రంథము [illegible] ప్రాచీన రాజకీయ, సాంఘిక, మత పరిస్థితులు, అద్దము వలె ప్రతిబింబించినట్లు స్పష్టముగా వర్ణింపబడినవి. తరువాత బౌద్ధ, జైన, వైదిక గ్రంథములు, శైవవాఙ్మయము, కంబ రామాయణము మొదలగునవి సంస్కృత సారస్వత ప్రభావ[illegible] బయలు చేసినవి.

కన్నడ భాషలో ప్రాచీనతమమయినది నృపతుం[illegible] కవిరాజమార్గ[illegible] లక్షణ గ్రంథము. కర్ణాట వాఙ్మ[illegible] జైనులు, [illegible], మత ప్రచారమునకై గ్రంథ[illegible] వ్రాసి [illegible] ఆది పంపడు, పొన్నడు, [illegible] సంస్కృత సారస్వత ప్రభావమును [illegible] వాఙ్మయమునకు [illegible] చేసిరి. వీరు సంస్కృత [illegible]. బృహద్గ్రంథజాలముతో విలసి[illegible] ద్రావిడభాషలలో [illegible] సంపాదించినది మళయా[illegible]. [illegible], అను రెండు [illegible] ప్రాచీనములైనవి. వీనిలో నాటి జీవన [illegible] సూచింపబడినది.

[illegible] తెన్నా; [illegible] నాడ్ [illegible] ప్రా. [illegible] వ్యాప్తినది. నేను సంస్కృత

వాఙ్మయ సాహచర్యముతో క్షీరసాగరము వోలె గంభీరమై విస్తృతిఁ జెందినది. మన కుపలభ్యమైన ప్రాచీన గ్రంథములలో నన్నయ భారతము మొదటిది. అంతకు ముందుకూడ ననేక గ్రంథము లున్నవి. కాని ఉపలభ్యములు కావు. శైవ వాఙ్మయములో నాంధ్రుల రాజకీయ, సాంఘిక, మత, తత్త్వ పరిస్థితులు జక్కఁగా వర్ణింపఁబడినవి. తెనుగు జాతీయతను నిలబెట్టిన వాఁడు తిక్కన మహాకవి. ఈతఁడు కవిబ్రహ్మ. ఇంచు మించుగా మహాభారతము నంత నీతఁడు తెనిగించెను. ఎఱ్ఱాప్రగడ భారతారణ్యపర్వశేషమును దెనిగించెను. ఈముఖ్వురను కవిత్రయ మందురు. తెలుఁగు సారస్వత వృక్షమును జక్కఁగాఁ బోషించిన వారిలో కృష్ణదేవరాయలు, తన యష్టదిగ్గజములును ముఖ్యులు. తంజావూరు, మధురలను బాలించిన నాయకరాజులు కూడఁ గొంతవఱకు నీ వృక్షమును బెంచిరి. తరువాత కొన్నిరోజు లెవరును దలచుకొనలేదు. ఇంతలో చిన్నయసూరి, కందుకూరి, చిలకమర్తి, మున్నగు సంస్కర్త లెందఱో బయలు దేరి పోటీలతోఁ బెంచిరి. అంతఁ దెలుఁగు సారస్వత వృక్షము శాఖోపశాఖలుగ వర్ధిల్లి, నేఁటి తెలుఁగు వారికొక ప్రత్యేకత నిలబెట్టు చున్నది. తెలుఁగు వారి వేషభాషలు, ఆచార వ్యవహారము లెంతయినో నాదర్శప్రాయము లైనవి. కేతన తెలుఁగు వారి భూషణములను జక్కఁగా వర్ణించెను.

'మట్టియ లుజ్వల మణి నూపురంబులు
మొలనూళ్లు, వస్త్రముల్ ముత్తియములు

కన్నవడంబులు గట్టి నూళ్ళను సుద్ద
సరితీగె మినుకులు సందిదండ
అంగుళీయములును, హారకంకణములు
చేకట్లుపాలెలు చెన్నుసోసప
టాకులు సరిపెణ లాలత్రికము పూత
కాటుల తిలకంబు కమ్మపువ్వు
లాదిగా గల మేలిద్రవ్యముల నొప్ప
పసదనముచేసి యుచిత రూపంబుదాల్చి
బాలచంద్రిక బోటినై పజ్జకరిగి
దారువర్మని లోగిలి దరియఁజొచ్చి'

ఈ పద్యములో స్త్రీలమై పూతలు, ఆభరణములు కొంత వఱకు బోధపడగలవు. కొన్ని యిప్పటికిని వాడుకలోనున్నవి.

లిపిలేని భాషను మాట్లాడు, దొమ్మర, లంబాడి, ఎఱుకల, కోయ మున్నగు ద్రావిడులు తెలుఁగు దేశము నందంతటను గలరు. దక్షిణ భారత భాషలన్నియు మొదట నొకే భాషనుండి జన్మించి, అక్క-చెల్లెండ్రవలె పొసగి, నేడు సంస్కృత వాఙ్మయ సంబంధ సాహచర్యముల వలన, రూపు రేఖలు మారి పోల్చుకోలేనంత మార్పు ఈ భాషలలో గోచరించు చున్నది. ఆంగ్లేయ పాలనా ప్రభావము చేతను, నాంగ్ల భాషా పరిభావముచేతను, భారతీయ భాషలన్నింటిలోను నూతన శాఖోపశాఖలు వర్ధిల్లి నూతనత్వము గోచరించు చున్నది.

మహోన్నతమైన భారతీయ సంస్కృతీ సాహిత్యములు జాతీయ జీవితాభివృద్ధి, విదేశ [illegible] వలనను, పర దేశ పరిపాలకులచే నిర్లక్ష్యముగా [illegible] సౌందర్యము నావంతయు [illegible] ప్రొఫెసరు మేక్డోనెల్ తన సంస్కృత వాఙ్మయ చరిత్రలో [illegible] మునే శ్లాఘించెను.


188[illegible] వ. సం॥ లో [illegible] కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయములో నుపన్యసించుచు [illegible] 'సకలసంపదలతోను, ప్రకృతి సౌందర్యములతోను వర్ధిల్లుచు స్వర్గసీమను [illegible] ప్రపంచములో భారతదేశ మొక్కటియే [illegible] గొప్పగా మెచ్చుకొనెను.

'బుద్ధి [illegible] చుటలో [illegible] లేని వారికి సంతృప్తి [illegible] భారతదేశమే - [illegible] ఆధ్యాత్మిక జీవిత [illegible] చేకూర్చునది [illegible] సాహిత్యమే' [illegible]

'మానవుడు తాను [illegible] మూలను [illegible] నుండియు [illegible] రోమెయిన్ రోలండ్ యతివిశిష్టముగాఁ [illegible]

సత్యమేనని యొప్పుకొనక తప్పదు. అట్టి యున్నతోన్నత మైన సంస్కృతీ సాహిత్యములు, కళలు, వర్తక వాణిజ్య ములు, శాస్త్రములు, మున్నగు వానితోఁ గొప్ప ప్రసిద్ధి ప్రశస్త్యము గాంచిన భారతమాత ఆంగ్లేయుల పాలనవలన [illegible] మొందినది. భారతమాతను శ్వేతముఖుల శృంఖలముల నుండి కాపాడుటకై లక్ష్మీబాయి, తంతియాతోపి, నందా సాహెబ్ మున్నగు వారు స్వాతంత్ర్య పోరాటమును సాగించి వీరమరణము నొందిరి. తుదకు మహాత్మగాంధి అహింసావ్రత మునతో జాతిరథమును నడపి, శ్వేతముఖులఁ బార ద్రోలి, స్వాతంత్ర్యమును సాధించి 'భారతమాత' కు స్వేచ్ఛ నొసగి, దివికేగెను. నేఁడు పండిత జవాహర్‌లాల్ నెహ్రూ ప్రజాప్రభుత్వమును స్థాపించి, ప్రపంచ శాంతి, మానవసౌభ్రా తృత్వము, శ్రేయస్సులకొఱకు నవిరామముగాఁ గృషిసల్పు చున్నారు.

(Discovery of India by Nehru—ఆధారముతో)



నాగార్జున ప్రెస్, నిడుబ్రోలు.